అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 05-05-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 125 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

టార్గెట్ యోగి

మోడీ-షా వ్యూహాలు

- కేంద్రంలో ఉంటూ రాష్ట్రంలో పెత్తనం
- రాష్ట్రంలోని కీలక పదవుల నియామకాల్లో 'ద్వయం' మార్క్
- యోగి వ్యతిరేకులకూ మంత్రి పదవులు
- నిస్సహాయుడిగా యూపీ సీఎం
- మోడీ-షాపై యోగి మద్దతుదారుల ఆగ్రహం



న్యూఢిల్లీ : దేశంలో ఎన్నికల పరంగా చూస్తే అన్ని రాష్ట్రాలకు యూపీ భిన్నం. ఇక్కడ అధిక ఎంపీ స్థానాలు ఉండటంతో రాష్ట్రంలో జరిగే ఎన్నికలను మినీ సార్వత్రిక ఎన్నికలుగా భావిస్తారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలు ప్రత్యక్షంగా కానీ, మిత్రపక్షాల సాయంతో పరోక్షంగా కానీ ఈ రాష్ట్రంపై గురి పెడతాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అయితే.. దీనిని ...7లో

కామాంధులతో రాసలీలలు... రాక్షసక్రీడలు

కమలదళం...

జేడీఎస్‌తో కొనసాగుతున్న స్నేహబంధం

- బ్రిజ్ భూషణ్‌పై నేటి వరకూ చర్యలే లేవు
- మణిపూర్ దారుణాలపై ఇప్పటికీ మౌనమే
- దోషులకు క్షమాభిక్ష

న్యూఢిల్లీ : బీజేపీ నినాదం 'బేటీ బచావ్ బేటీ పఢావ్' ఇప్పుడు మరోసారి ప్రశ్నార్థకమైంది. కర్నాటకలోని హసన్ లోక్‌సభ స్థానం నుండి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనుమడు, జేడీఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం, ఆయన తన డిప్లొమాటిక్ పాస్‌పోర్టు సాయంతో దేశం విడిచి పారిపోవడం తెలిసిందే. రేవణ్ణ విదేశాలకు పారిపోవడానికి అవకాశం ఇచ్చారంటూ బీజేపీ, అధికార కాంగ్రెస్ పార్టీ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కర్నాటకలో రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 7న జరుగనుంది. రాష్ట్రంలోని మొత్తం 28 లోక్‌సభ స్థానాల్లో ఇప్పటికే 14 స్థానాలకు పోలింగ్ ముగిసింది. ప్రజ్వల్ రేవణ్ణను జేడీఎస్ బహిష్కరించినప్పటికీ ఆ పార్టీతో సంబంధాలను బీజేపీ తెంచుకోలేదు. అంతేకాదు...రేవణ్ణపై వచ్చిన ఆరోపణల విషయంలో కూడా నేటి వరకూ స్పందించలేదు. రేవణ్ణ రాసలీలల విషయం తెలిసి కూడా ఆయనకే ఓటేయాలంటూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలో ప్రజలను కోరారు.

మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కాషాయ పార్టీ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిజ్ భూషణ్‌కు బదులు ఆయన కుమారుడిని అభ్యర్థిగా ప్రకటించింది.

ఆ నినాదం డొల్లే

మోడీ ప్రభుత్వ పాలనలో 2014-2022 మధ్యకాలంలో మహిళలపై నేరాల సంఖ్య 31 శాతానికి పెరిగిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తెలిపింది. 2014లో 3,37,922గా ఉన్న ఈ నేరాల సంఖ్య 2022 నాటికి 4,45,256కు పెరిగింది. లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నప్పటికీ రేవణ్ణ, బ్రిజ్ భూషణ్, కతువా లైంగికదాడుల కేసు మొదలుకొని హత్రాస్, ఉన్నావ్, మణిపూర్ వరకూ బీజేపీ మద్దతు, రక్షణతో రాజకీయ నాయకులు ఏ విధంగా రెచ్చిపోయి మహిళలపై అఘాయిత్యాలకు తెగబడ్డారో 'ది వైర్' పోర్టల్ పరిశీలించింది. వీటిని గమనిస్తే బేటీ బచావ్, బేటీ పఢావ్ నినాదం డొల్లతనం బయటపడుతుంది.

రేవణ్ణ రాసలీలల బాగోతం

ముందుగా ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతాన్ని తీసుకుంది. ఆయన కర్నాటకలో బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న జేడీఎస్‌కు చెందిన నాయకుడు. రేవణ్ణ రాసలీలలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీటిలో చాలా వాటిని స్వయంగా రేవణ్ణే చిత్రీకరించారు. విదేశాలకు పలాయనం చిత్తగించిన రేవణ్ణపై ప్రత్యేక దర్యాప్తు బృందం లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది. తనపై ఆరోపణలు వచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన విదేశాలకు చెక్కేశారు. ఆయన ప్రస్తుతం జర్మనీలోని మ్యూనిచ్‌లో ఉన్నారని తెలుస్తోంది. మైసూరులో జరిగిన ఓ ర్యాలీలో రేవణ్ణ, దేవెగౌడలతో మోడీ ఎన్నికల వేదికను పంచుకున్నారు కూడా. మహిళలపై వేధింపులకు పాల్పడే వారితో బీజేపీ కలిసి నడవబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు రోజుల క్రితమే చెప్పుకొచ్చారు. రేవణ్ణపై వచ్చిన ఆరోపణలు బీజేపీ కేంద్ర నాయకత్వానికి ముందే తెలుసునని అంటున్నారు.బ్రిజ్ భూషణ్ ...7లో



మోడీ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే 2015 జనవరిలో హర్యానాలో 'బేటీ బచావ్ బేటీ పఢావ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడు సంవత్సరాల తర్వాత...2022 ఆగస్టులో 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రకోట నుండి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'నారీ శక్తి' ప్రస్తావన చేశారు. మహిళలను అవమానించి, కించపరిచే ప్రతి సంస్కృతి, ప్రవర్తన అంతం కావాలని పిలుపునిచ్చారు. కానీ బీజేపీ నేతల మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన కుదరదు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, న్యూ ఎలక్షన్ వాచ్ సంస్థల నివేదిక ప్రకారం మహిళలపై నేరాలకు సంబంధించి 134 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలపై కేసులు నడుస్తున్నాయి. వీరిలో అత్యధికంగా 44 మంది బీజేపీకి చెందిన వారే.

నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్పకు అరుదైన గౌరవం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పకు అరుదైన గౌరవం దక్కింది. ఆయనకు రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్, సర్జన్స్ ఆఫ్ గ్లాస్గో ఎఫ్‌ఆర్‌సీఎస్‌గా గుర్తింపు లభించింది. డాక్టర్ నగరి బీరప్ప దేశంలో సీనియర్ సర్జన్‌గా పలు విభాగాల్లో సేవలు అందిస్తున్నందుకు గాను రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ అండ్ సర్జన్స్ ఆఫ్ గ్లాస్గో ఎఫ్‌ఆర్‌సీఎస్‌తో గౌరవించింది. ఆ కళాశాల 486 ఏళ్ల చరిత్రలో ప్రభుత్వ రంగ ఆస్పత్రికి చెందిన సర్జన్‌కి ఈ గౌరవం ఇవ్వడం ఇదే తొలిసారి కావడం విశేషం. నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప వైద్య వృత్తిలో అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసి విజయం సాధించారు. దానితో పాటు నిమ్స్ ఆస్పత్రిలో పేద రోగులకు నాణ్యమైన సేవలు, వేగంగా అందించేలా చొరవ తీసుకున్నారు. ఓ సర్జన్‌గా వేల శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. ఆయన అందిస్తున్న ఈ సేవల్ని గుర్తించిన రాయల్ కళాశాల ఎఫ్‌ఆర్‌సీఎస్ గౌరవాన్ని ప్రకటించింది. ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్ నెలల్లో గ్లాస్గోలో నిర్వహించే సదస్సులో ఆయనకి ఈ ఎఫ్‌ఆర్‌సీఎస్‌ని ప్రధానం చేస్తారు. ప్రొఫెసర్ నగరి బీరప్ప రెండేండ్ల క్రితం రాయల్ కాలేజ్ ఆఫ్ ఇంగ్లాండ్ నుంచి ఎఫ్‌ఆర్‌సీఎస్ అందుకున్నారు. మూడేండ్ల క్రితం అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఎఫ్ఏసీఎస్ ప్రధానం చేసింది.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 05-05-2024

సంపుటి : 10 సంచిక : 125 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

బీజేపీ నేతల కోసమే తప్పుడు నివేదిక

రోహిత్ వేముల కేసుపై సమగ్ర విచారణ జరపాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎనిమిదేండ్ల క్రితం కొంతమంది బీజేపీ నేతలు, హెచ్‌సీయూ వైస్ చాన్సలర్ అప్పారావు వేధింపులు, మానసిక హింస, వివక్షకు గురై హెచ్‌సీయూలో దళిత విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యకు పాల్పడ్డారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆయన ...15లో

నేడు రాష్ట్రానికి రాహుల్‌గాంధీ రాక



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో సభలో మాట్లాడుతారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9న సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ నిర్వహించే భారీ బహిరంగ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతారు.

బహిర్భూమికి వెళ్లిన దళిత బాలిక సజీవ దహనం



లక్నో: బహిర్భూమికి వెళ్లిన దళిత బాలికకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో ఆ బాలిక సజీవ దహనమైంది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బలరామ్‌పూర్ జిల్లాలో చోటుచేసుకుంది. హరయా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన దళిత బాలిక (13) శుక్రవారం సాయంత్రం మల విసర్జన కోసం సమీపంలోని పొలాల వద్దకు వెళ్లింది. గంటసేపైనా బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బాలిక కోసం వెతకగా పొలాల్లో సజీవ దహనం కావడాన్ని చూసినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ...15లో

పర్యటనలతో మోడీ బిజీబిజీ



- 2023లో రాష్ట్రాలకు 162... విదేశాలకు 14 ట్రిప్పులు
- మణిపూర్ వైపు మాత్రం కన్నెత్తి చూడని ప్రధాని 7లో..

బీజేపీకి ఓటు రిజర్వేషన్లకు పోటు

- రాజ్యాంగ పరిరక్షణకు ఇండియా కూటమికి ఓటేయాలి
- కేసీఆర్ 'కారు'కు ఓటేయించుకొని బీజేపీకి తాకట్టుపెట్టారు



- 8లోగా రైతుభరోసా పూర్తి.. 9లోగా ఆసరా పింఛన్లు
- నన్ను అరెస్టు చేయడం ద్వారా రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

కొత్తగూడెం, వనపర్తి, సికింద్రాబాద్, ముషీరాబాద్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి

బీజేపీకి ఓటేస్తే.. రిజర్వేషన్లు కోల్పోవాల్సిందే.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్ ఓ ఇంటర్వ్యూలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగం మార్చుతామన్నది నిజం కాదా? ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రణాళికలు వేస్తోంది. రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణకు కాంగ్రెస్‌కు ఓటేయాలి. ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలి.

- సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం, మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధులు

'కారు'కు ఓటేయించుకొని ఢిల్లీలో 'కమలా'నికి తాకట్టుపెట్టిన చరిత్ర కల్వకుంట్ల చంద్రశేఖర రావుదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెం, వనపర్తి జిల్లా కొత్తకోట, సికింద్రాబాద్, ముషీరాబాద్‌లో నిర్వహించిన జనజాతర సభలు, కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం ప్రసంగించారు. ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో సీఎం ప్రసంగిస్తూ.. నమ్మించి మోసం చేసుట్ల కేసీఆర్‌ను మించినోడే లేడన్నారు. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వరరావును మంత్రిని చేస్తానన్న కేసీఆర్ మాటల వెనుక బీజేపీకి మద్దతు ఇచ్చే యోచన దాగుందన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ బిల్లు, త్రిబుల్ తలాక్ చట్టం, సీఏఏ, కామన్ సివిల్ కోడ్ తెచ్చినప్పుడు.. ప్రతి సందర్భంలో నూ బీఆర్ఎస్, బీజేపీకి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణకు ...15లో

దేశానికి బీజేపీ ప్రమాదం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

దేశానికి బీజేపీ రూపంలో ప్రమాదం ముంచుకొచ్చిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు చెప్పారు. బుల్డోజర్ సంస్కృతిని తీసుకొచ్చి ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడవేశారన్నారు. మన రాష్ట్రంలోనూ అటువంటి ఫాసిస్టు పాలన తీసుకురావాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. విభజన చట్టంలో లేని ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో చేర్చుతామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టడాన్ని తప్పుబడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. భద్రాచలానికి తీరని అన్యాయం చేసిన బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ ఎంపీ ...15లో

ఐదు నెలల్లోనే తెలంగాణ ఆగమైంది

సీఎం ఒట్లు నమ్మేటట్టు లేదు..



- అరచేతిలో వైకుంఠంలా ఆరు గ్యారంటీలు
- ఆగర్భ శ్రీమంతుడికి, భూగర్భ కార్మికుడికి మధ్యే పోటీ
- మంచిర్యాల జిల్లాగా ఉండాలంటే కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి
- రోడ్‌షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-మంచిర్యాల

"సీఎం రేవంత్‌రెడ్డి ఒట్లు నమ్మేటట్టు లేదు.. ఐదు నెలల కాలంలోనే రాష్ట్రం ఆగమైంది.. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠంలా ఆరు గ్యారంటీలు చూపించి మోసం చేశారు.. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వందల కోట్ల సామ్రాజ్యం ఉన్న వ్యక్తులు ఒక వైపు, సింగరేణి కార్మికుడు ఒక్కడు ఒక వైపు ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. శనివారం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంచిర్యాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కోట్లకు అధిపతి అయిన గడ్డం వంశీ, సింగరేణి కార్మికుడైన కొప్పుల ఈశ్వర్ పోటీ పడుతున్నారని, ఎవరు గెలిస్తే ...15లో

సీట్ల సంగతి సరే.. ముందు ఓట్లు ముఖ్యం...

- అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన శాతాన్ని కాపాడుకోవాలి
- 'లోక్‌సభ'కు బీఆర్ఎస్ ప్రణాళిక ఇదే
- అప్పుడే ప్రజల్లో పార్టీకి ఆదరణంటూ అంచనా
- ఓటు బ్యాంకు కాపాడుకోవటంపై గులాబీ బాస్ దిశా నిర్దేశం 5లో..



సీపీఐ(ఎం) నాయకుడు మురళీకృష్ణ మృతి

నివాళులర్పించిన తమ్మినేని వీరభద్రం

నిర్బంధాలు ఎదురైనా ఎర్రజెండా వీడని కుటుంబం

వారికి అండగా ఉంటామని భరోసా 15లో..

ప్రజా సమస్యలపై అవగాహనేది?

డబ్బు, మద్యంతో ఎన్నికల్లో గెలవాలని అభ్యర్థుల కుయుక్తులు

- తనను గెలిపిస్తే పేద ప్రజల గొంతుకనవుతా : భువనగిరి నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్
- ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో ఘన స్వాగతం



నవతెలంగాణ -కట్టంగూర్

ప్రజాసమస్యలపై కనీస అవగాహన లేని.. పట్టుమని పది నిమిషాలు కూడా స్థానిక సమస్యలపై మాట్లాడలేని వారు ఎన్నికల బరిలో ఉన్నారు.. వారు డబ్బు, మద్యం.. ఇతర మాయమాటలతో గెలవాలని కుయుక్తులు పన్నుతున్నారని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బహిరంగంగా చర్చించేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఈదులూరు, మునుకుంట్ల, కలిమెర, కట్టంగూరులో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ లో పేద ప్రజల తరఫున పోరాడేందుకే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. 35 ఏండ్లుగా పేదల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ లాఠీ దెబ్బలు తింటూ జైలు జీవితాన్ని అనుభవించానని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ఢిల్లీలో ఉంటారని, ...15లో



నిన్న సూరత్.. నేడు గాంధీనగర్?

అమిత్ షా పోటీ చేసే నియోజకవర్గంలో ఏకగ్రీవానికి యత్నాలు

- పోటీ నుంచి తప్పుకోవాలని ఒత్తిడి చేశారన్న ముగ్గురు లోక్‌సభ అభ్యర్థులు
- కేంద్ర హోం మంత్రి అనుచరులపై ఆరోపణలు వివరాలు 5లో
- నెట్టింట వీడియో చక్కర్లు

వడదెబ్బకు నలుగురు మృతి

ఎలక్షన్ ట్రైనింగ్‌లో ఉపాధ్యాయుడు..

చొప్పదండిలో ఎంఈఓ..



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్/చొప్పదండి/చెన్నారావుపేట

తీవ్రమైన ఎండ.. వడగాడ్పులకు జనం విలవిల్లాడుతున్నారు.. ఎండసెగ తగిలి ప్రాణాలు కోల్పోతున్నారు. శనివారం వడదెబ్బతో రాష్ట్రవ్యాప్తంగా నలుగురు మృతి చెందారు. వీరిలో ఒకరు ఎన్నికల శిక్షణలో ఉన్న ఉపాధ్యాయుడు కాగా, మరొకరు చెక్‌పోస్టు వద్ద విధుల్లో పాల్గొన్న ఎంఈఓ ఉన్నారు. ఇందుకు సంబంధించి ...15లో

ఆ నాలుగూ రేవంత్‌కు ప్రతిష్టాత్మకం!

మల్కాజిగిరి సిట్టింగ్ | మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ సొంత జిల్లా స్థానాలు | భువనగిరిలో స్నేహితుడి పోటీ

- అన్నీ సర్వేలు కాంగ్రెస్ వైపే
- ఎలాగైనా ఓడించాలని బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు
- ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రతిష్టాత్మకమో, వ్యక్తిగతంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అంతే ప్రతిష్టాత్మకమని ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆ నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం రేవంత్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని భావిస్తున్నట్టుగా తెలుస్తున్నది. వాటితో ఆయనకున్న అనుబంధమే ఇందుకు కారణం కావొచ్చు. కాగా ప్రత్యర్థులు సైతం ఈ నాలుగింటిపై ప్రత్యేక నజర్ పెట్టడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం రేవంత్ సిట్టింగ్ స్థానం కావడంతో అక్కడి నుంచి బీసీ సామాజిక తరగతికి చెందిన ఈటల రాజేందర్‌ను బీజేపీ బరిలోకి దించింది. ఆ పార్టీ మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండబోవంటూ రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీకి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. జాతీయ రాజకీయాల్లో సైతం పెను దుమారం లేపాయి. ఆ పార్టీ అగ్రనేతలే రేవంత్ వ్యాఖ్యలపై స్పందించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని కమలనాథులు సీరియస్‌గా తీసుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎట్లాగైనా మల్కాజిగిరిలో ఆయన్ను ఓడించడమే లక్ష్యంగా ఆ పార్టీ పని చేస్తున్నది. అందుకు ఎంచుకున్న సులువైన మార్గంగా వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా మైండ్‌గేమ్ ఆడుతున్నది. ఈటల గెలుస్తుండు.. గెలుస్తుండు.. అంటూ ప్రచారమే తప్ప ఏ విధంగా గెలుస్తుండో మాత్రం చెప్పడం లేదు. సోషల్ మీడియా ద్వారా హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈటల నీవే గెలుస్తున్నావం టూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు... బీజేపీకి బీఆర్ఎస్ లోపాయికారిగా మద్దతు ఇస్తుందా? అనే చర్చకు దారి తీశాయి. తుదకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారంటూ మాజీ సీఎం కేసీఆర్ కూడా ఓ మాట పడేశారు. దీనిపై రేవంత్ కూడా సీరియస్‌గానే స్పందించిన విషయం తెలిసిందే. మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను ఓడించడం ద్వారా రేవంత్ ప్రతిష్ఠను మసకబార్చాలని ఆ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి ...7లో

సొంత జిల్లాలో ఓడించాలని..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట, కొండారెడ్డిపల్లిలో పుట్టిన రేవంత్... రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. భవనం వెంకట్రామిరెడ్డి తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాకు తన ద్వారా మరోసారి సీఎం చాన్స్ వచ్చిందని రేవంత్ పదే పదే చెబుతున్నారు. ఆ జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండూ ఆయనకు సొంత నియోజకవర్గాలు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొండారెడ్డిపల్లి జన్మనిస్తే కొడంగల్ తనకు రాజకీయ జన్మనిచ్చిందని రేవంత్ పలు దఫాలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడం ద్వారా ఆయన్ను దెబ్బతీసేందుకు కారు, కమలం వ్యూహాలు పన్నుతున్నాయి. ఇక్కడ ఓడించి సొంత ఊర్లోనే గెలిపించుకోలేదంటూ రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నాయి.

నిప్పుల కొలిమి

వరుసగా నాలుగో రోజు భానుడి ప్రతాపం

- 10 జిల్లాల్లో 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక 6లో..





వేధింపులు

ఇప్పుడెక్కడ చూసినా 'వేధింపుల' పర్వమే కనపడుతోంది. రాజకీయంగా వేధింపులు, వెంటాడటాలు నిత్యం మనం చూస్తూనే ఉన్నాము. ఇక సామాజికంగా జరుగుతున్న వేధింపులు తరాలుగా కొన సాగుతూనే ఉన్నాయి. మత విద్వేషాలతో మైనారిటీల మీద వేధింపులు, బలహీనుల మీద వేధింపులు సర్వసాధారణమై పోతున్న తీరు మనందరికీ తెలుసు.

వీటన్నింటికి మించి లైంగికవేధింపుల సంఘటనలు సమాజంలో మరింత పెరుగుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. అందులోనూ పరిపాలన చేస్తున్న నాయకులు, అధికారులు ఈ లైంగిక వేధిం పులకు పాల్పడటం పెరిగిపోతున్నది. అంతేకాదు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని రక్షించే శక్తిగా కూడా పాలకులు వ్యవహరించడం విస్మయానికి గురిచేస్తున్నది. ఈ రకమైన వేధింపులు ఈ పదేండ్ల కాలంలో మరింత పెరిగాయి. మహిళలపట్ల వివక్షతాపూరిత ఆలోచనల పెరుగుదల, ఆధిపత్య భావ జాలం పెరిగిన కారణంగా వేధింపుల పర్వమూ విస్తృతమవుతున్నది.

నిన్నగాక మొన్న బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్‌పై, రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్ట్ ఉద్యోగిని, తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపించింది. రెజ్యూమే తీసుకుని రమ్మని తన గదికి పిలిచి వేధించారని తీవ్రంగానే ఆవిడ ఆరోపించారు. ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్నవారు ఎలా మసలుకోవాలో, మహిళలపట్ల ఎంత మర్యాదగా ఉండాలో తెలుసుకుని ప్రవర్తించాలి. గవర్నర్ ఆ ఆరోపణలను ఖండించినప్పటికీ విచారణ చేసి నిజానిజాలు తేల్చాల్సిన అవసరం మాత్రం ఉంది. ఇంతకుముందు కూడా, ఎన్.డి. తివారి గవర్నర్‌గా ఉన్నపుడు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడ్డారు. ఇప్పుడీ ఉదంతం ఆ రాష్ట్రంలోనూ, బయటా పెద్ద చర్చనీయాంశంగా తయారైంది. ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య ఆ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు వారం ముందు, కర్నాటకలో జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అనేకమంది మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.

ఈ ఆరోపణలను ఎదుర్కోలేక ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు పారిపోయారు. ఇపుడు ప్రజ్వల్ లైంగికదాడికి గురయిన బాధితురాలు నేడు కిడ్నాప్‌నకు గురైంది. జేడీఎస్ పార్టీకే చెందిన మహిళపైనే గత రెండేండ్లుగా ఈ వేధింపులకు గురిచేస్తున్నాడని, తనకు తన భర్తకు ప్రాణముప్పు ఉందనే, ఇన్నినాళ్లు చెప్పలేదనీ మహిళ తెలియజేసింది. ఇపుడు జేడీఎస్ పార్టీ ఎన్డీయే కూటమిలో ఉండి బీజేపీకి మద్దతు నిస్తోంది. ప్రభుత్వం దీనిపై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినా బీజేపీ ఇంతవరకు వేధింపు చర్యలను ఖండించలేదు. ఒక్క వేధింపు కాదు, ప్రజ్వల్ రేవణ్ణ వద్ద మూడు వేలకు పైగా మహిళల అభ్యంతరకర వీడియోలున్నాయని తెలుస్తున్నా కేంద్ర పెద్దలు మిత్రపక్షంగా ఉన్న పార్టీ నాయకులపై పెదవి విప్పటం లేదు.

ఇక అత్యంత విచారకరమైన అంశమేమంటే లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ అసోసియేషన్ నాయకుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ కుమారుడికి ఉత్తరప్రదేశ్ లోకసభ స్థానాన్ని ఇచ్చి బీజేపీ మహిళలను అవమానిస్తోంది. బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్‌లు సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేష్ ఫోగాట్ మొదలైన అనేక మంది రెజ్లర్లు వీధుల్లోకి వచ్చి బ్రిజ్‌భూషణ్ ఆకృత్యాలపై చర్య తీసుకోవాలని ఆందోళన చేస్తే, చివరికి ఆయన కొడుక్కి పార్లమెంటు సీటులో పోటీ చేయటానికి టికెట్ ఇచ్చి వారు ఎటువైపు వున్నారో తెలియజేశారు. ఇవి మాత్రమే కాదు, 2020లో హత్రాస్‌లో ఒక దళిత అమ్మాయిపై అత్యాచారం, హత్యకేసులోనూ, అత్యాచారం చేసిన వారి పక్షమే ప్రభుత్వం నిలబడింది. ఆ సంఘటన వివరాలు తెలుసుకుందామని వెళ్లిన జర్నలిస్టు సిద్ధికీ కప్పన్‌ను అరెస్టు చేసి అన్యాయంగా జైల్లో పెట్టింది. అత్యాచారాలు, వేధింపులు చేసిన వారి పక్షం వహించడం ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీ నాయకులకు సర్వసాధారణమైన విషయంగా ఉన్నది.

ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇంకా చాలా సంఘటనలను పేర్కొనవచ్చు. కేవలం వేధింపుల పక్షమే కాదు, మహిళలను చిన్నచూపు చూడటంతో పాటు, బలహీనులుగా భావించే లక్షణం సంఘ్ పరివార్ వారసులకు ఉంది. మనుధర్మాన్ని తూచ తప్పక పాటించేవారు, మనుధర్మ శాస్త్రాన్ని మన రాజ్యాంగమని భావించేవాళ్ల ఇలాగాక ఇంకెలా ఉంటారు! అందుకనే వేధింపులకు, వివక్షతలకు, వ్యతిరేకంగా నిలబడి పోరాడాలని, ఆ శక్తులను ఓడించేందుకు కృషిచేయాలని ప్రజలను చైతన్య పరుద్దాం!

సంపాదకీయం

తస్మాత్ జాగ్రత్త

ఎవరి వీపు వారికి కనిపించదన్నట్టు.... ఎవరి తప్పులు వారికి కనిపించవు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అలాగే ఉంది. పదేండ్లు చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా.. అ పూట గండం గడిచేందుకు మళ్లీ మళ్లీ తప్పులు చేస్తోంది గులాబీ పార్టీ. తాము అధికారంలో ఉన్నప్పుడు లేని భయాలను ఐదు నెలల రేవంత్ సర్కార్ పాలనలో సృష్టించి పబ్బం గడుపుకునేందుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. తెలంగాణ ప్రజల్లో మరోసారి భావోద్వేగాలను రెచ్చగొట్టి లోకసభ ఎన్నికల్లో పరువు నిలుపుకునేందుకు పాకులాడుతున్నది. "హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులంటున్నారు. రేవంత్‌రెడ్డికి ఆంధ్రా మూలాలున్నాయి. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని సన్నాయి నొక్కులు నొక్కుతూ అసహనాన్ని వెళ్లగక్కుతున్నది గులాబీ దళం. తెలుగు ప్రజలారా తస్మాత్ జాగ్రత్త.

- కె.నరహరి


నా గతెంతకుందో?

ఓరెల్లన్నా అంటే వొయ్యత్తన్నవారా? ఎప్పుడు దీసుకవోతరటరా? కొడుకులు, కోడండ్లు,అల్లుండ్లు, బిడ్డలందరచ్చింద్రారా? పెద్ద బలుగంరా అంది. అయినా ఉన్నన్ని రోజులేరా, మంచి చెడ్డా. పోయినంక ఎవరచ్చి సూత్తా ర్రా.. అయినా పోషిగాడు శిన్నోడారా? ఎన్నడన్నా బుక్కెడు బువ్వ వెట్టిండారా ఎవనికన్నా? మందికి వెట్ట పాయె, ఆడు దినకపాయె. కొడుకులు, బిడ్డలని కడుపుగట్టుకొని బతికిండు గదరా? ఈనికన్నా ముందు ఆ ముసల్ది పోవుడు నయమైంది. లేకుంటే ఎంత గోసపడునో? అర్వ కట్టం జేసింది. బంగార మసోంటి సావచ్చింది. ఈ గాడిదే శెప్పుతిన్నడారా? మూన్నెళ్లైతాంది మంచాన వడి. ఇద్దరు గాడుదులున్నా, ఎవ్వరు.. వట్టించుకోలే. సుట్టపు సూపు లెక్క అచ్చిపోయింద్రు. ఈని మొండితనంగాక పోతేందిరా? రాయే బాపంటే, వీడు వాళ్ల దగ్గరికి వోకపాయె. వాళ్లకు ఇక్కడుండి అర్సుకునుడు వీలుగాక పాయె. ఎంగోసరా ఆంది, యాదికత్తె దుక్కమత్తది. అయినా ఆని గురించి శెపుతాన్న గాని, నా గతెంతకుందో? కొడుకులు మనోళ్లైతే కోడండ్లు మనోళ్లైతరారా? అటు మాట్లాడితే ఇటు జూత్తరు. ఇటు మాట్లాడితే అటు జూత్తరు. ఇద్దరట్నే పాడయింద్రు. మా ముసల్దాని కన్నా ముందు నేనే వోవాల్రా. దాని మాటన్నా ఇంత గైశేత్తరుగని, నన్నైతే గంజిలీగను దీశేశినట్టు దీశేత్తరు. ఎల్లన్నా ఇగవోయె. ఈన తోని ఎంతసేపు మాట్లాడినా ఒడ్వది తెగది. ఓ పెద్దమనిషి అరుగు మీద గూసోని అచ్చిపోయెటోల్లతోని ముచ్చట వెట్టుడేనా? అంబటాల్లైంది. ఇంత మింగుతువుదా. అని మా ముసల్ది కోప్పడేసరికి బుక్కడంత తిందామని ఇంట్లకు వోయిన.

- ఊరగొండ మల్లేశం

చరిత్రలో చరిత్రతో కారల్ మార్క్స్

పాలకపార్టీల మధ్య ఎన్ని తేడాలున్నా సరే మార్క్స్ సిద్ధాంతాలను నికరంగా, నిరంతరంగా అనుసరించే కమ్యూనిస్టులు మాత్రం పెరగకూడదనేదే వారి ఆలోచన. మరి ఆ పాలక పార్టీలతోనే కమ్యూనిస్టులు ఎందుకు కలసి పనిచేస్తారు, ఎన్నికలకు వెళతారని అడ్డు సవాళ్లు వేస్తుంటారు. అదీ మార్క్స్ చెప్పిందే. వ్యవస్థలు, పాలకవర్గాలు, పాలకపార్టీలూ వాటి దోపిడీ వ్యూహాలు అన్నీ ఆయన చెప్పాడు.అయితే వీరబ్రహ్మం కాలజ్ఞానం లాగా కాదు. మార్క్స్‌ది కేవలం తర్కం కాదు, గతి తర్కం. కాలాన్ని పరిణామాలను భిన్న శక్తులను అధ్యయనం చేసి శ్రమజీవులకు మొత్తం సమాజానికి ఏది మరీ ప్రమాదమో దాన్ని అడ్డుకోవడం, ఏది కాస్త ఉపయోగమో దాన్ని ముందుకు తీసుకుపోవడం కర్తవ్యంగా పెట్టుకుని అడుగేయాలన్నాడు.





తెలకపల్లి రవి

ఈ రోజు మార్క్స్ జయంతి. మామూలుగా జయంతులు, వర్ధంతులు మన మధ్యలేని వారికి సంబంధించినవే. మనిషి అంటే తను చేసిన పని, నడిచిన నడిపిన మార్గం అనుకుంటే మార్క్స్‌కు, మార్క్స్ విషయంలో ఈ పదాలు పూర్తిగా వర్తించవు. ఎందుకంటే మార్క్స్ మార్గం నడుస్తున్న చరిత్ర. ఎక్కడిదాకానో ఎందుకు , ఈ మే నెల మొదటిరోజున ప్రపంచ వ్యాపితంగా కార్మికులు కష్టజీవులు ఎర్రజెండాలతో నడిచినప్పుడు ఆయన వారితో వున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య కూడా మే1నే పుట్టాడు.అంటే ఆయన తర్వాత దాదాపు వందేళ్లకు పుట్టిన సుందరయ్య ఆదర్శం, ఆచరణ కూడా ఇప్పటికీ తెలుగువారిని ఉత్తేజపరుస్తూనే ఉన్నాయి.సబ్‌కా నామ్ వియత్నాం అని ఒక తరాన్ని ఊపేసిన హోచిమన్, పుట్టింది మే19నే. ఇప్పటికీ సోషలిస్టు పథంలో పయనిస్తూ గ్లోబల్ యుగంలోనూ సిద్ధాంత నిబద్ధతను చాటుతున్నది వియత్నాం. రష్యాలో మేడే గురించే తొలి కరపత్రం రాసిన లెనిన్, మార్క్స్ మార్గంలో ప్రపంచ చరిత్రనే మలుపుతిప్పిన మహావిప్లవ సారథి అయ్యారు. చైనాలోనూ మే4 ఉద్యమం చాలా ప్రసిద్ధికెక్కింది. మార్క్స్ బోధనల చరిత్ర అయిపోయిందనుకునే వారికీ, అదేపనిగా చెప్పేవారికి చరిత్ర తెలియదని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. ఈ దేశాలే లేకపోతే ఇప్పుడు ప్రపంచం ఇలా వుండదు. గ్లోబల్ మీడియా, గోడీ మీడియాలు కావాలని తొక్కిపడుతున్నా ఆ ప్రభావాలు ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. మొన్న ఒక తెలుగు చానల్‌తో సహా నెట్‌వర్క్‌కు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన ఇంటర్వ్యూను చూడండి.. బెంగాల్‌ను మూడు దశాబ్దాలు అవిచ్ఛిన్నంగా పాలించిన కమ్యూనిస్టుల గురించి ఇప్పటికీ పలవరించడం కనిపిస్తుంది. ఆ ప్రభుత్వం పోయినా ఇంకా పూర్తి మార్పు రావాలని ముచ్చటపడ్డారు. కమ్యూనిస్టుల గురించి లేదా ఆ భావాలు ఏదో విధంగా ప్రస్తావించకుండా బీజేపీ నేతల ఇంటర్వ్యూలు వుండవు. నిజానికి వారు అతితెలివితో కాంగ్రెస్‌కే ఈ భావాలు ఆపాదించి మాట్లాడుతుంటారు. ఇప్పుడు సంపదల పున:పంపిణీ గురించిన చర్చ తీసుకుంటే అది సామ్యవాద ప్రేరణతో వచ్చిన మాటని వారికి తెలుసు. కాని దానిపై మరో కోణంలో దాడి చేస్తారు.

కదిలేది, కదిలించేదీ!

ఏపీ ముఖ్యమంత్రి జగన్ తన పాలన పేదలకూ పెద్దలకూ యుద్ధం అంటున్నపుడు ఇది కమ్యూనిస్టు భావం అని తెలుసు. తెలంగాణను ఇదివరకు పాలించిన కేసీఆర్,ఇప్పుడు సీఎంగా వున్న రేవంత్ రెడ్డి కూడా ఏదో రూపంలో కమ్యూనిస్టు భావాలను తాము గౌరవిస్తామనే సంకేతం ఇస్తుంటారనేది నిజం కాదా?మళ్లీ ఇదే కాంగ్రెస్ కమ్యూనిస్టులు పాలిస్తున్న కేరళలో వారిని ఓడించడమే ముఖ్యమనుకుంటుంది గాని బీజేపీ మతరాజకీయాలను ఎదుర్కొంటున్నారు గదా అని సానుకూలంగా వ్యవహరించదు. ఎందుకంటే పాలకపార్టీల మధ్య ఎన్ని తేడాలున్నా సరే మార్క్స్ సిద్ధాంతాలను నికరంగా, నిరంతరంగా అనుసరించే కమ్యూనిస్టులు మాత్రం పెరగకూడదనేదే వారి ఆలోచన. మరి ఆ పాలక పార్టీలతోనే కమ్యూనిస్టులు ఎందుకు కలసి పనిచేస్తారు, ఎన్నికలకు వెళతారని అడ్డు సవాళ్లు వేస్తుంటారు. అదీ మార్క్స్ చెప్పిందే. వ్యవస్థలు, పాలకవర్గాలు, పాలకపార్టీలూ వాటి దోపిడీ వ్యూహాలు అన్నీ ఆయన చెప్పాడు.అయితే వీరబ్రహ్మం కాలజ్ఞానం లాగా కాదు. మార్క్స్‌ది కేవలం తర్కం కాదు, గతి తర్కం. కాలాన్ని పరిణామాలను భిన్న శక్తులను అధ్యయనం చేసి శ్రమజీవులకు మొత్తం సమాజానికి ఏది మరీ ప్రమాదమో దాన్ని అడ్డుకోవడం,ఏది కాస్త ఉపయోగమో దాన్ని ముందుకు తీసుకుపోవడం కర్తవ్యంగా పెట్టుకుని అడుగేయాలన్నాడు. మార్క్స్ కాలానికి ప్రజాస్వామ్య సమాజాలు కూడా పూర్తి రూపం తీసుకోలేదు.సార్వత్రిక ఓటు హక్కు కూడా చాలాదేశాల్లో లేదు. తర్వాత కాలంలో ఎంగెల్సు ఈ విషయంలో మరింత స్పష్టత ఇచ్చాడు. ఇన్నేళ్లలోనూ చరిత్ర చాలా పురోగమిం చింది, ఎదురుదెబ్బలూ చూసింది. పురోగమన ప్రస్థానం లోనూ ప్రతికూల పరిస్థితిలోనూ మార్క్స్ బోధనలే మార్గదర్శకమయ్యాయి, దారి పొడుగునా గుండెనెత్తురులు తర్పణ చేస్తూ మహాప్రస్థానం సాగుతూనే వుంది. ఇప్పటికీ ప్రపంచంలో అత్యధికంగా అనుసరించ బడుతున్న అధ్యయనం చేయబడుతున్న మహోపాధ్యాయుడు మార్క్స్ మాత్రమే. కారణం ఆయన బోధనల గతిశీలతే. సమగ్రత,సమరశీలత, సందర్భశుద్ధి, సమరశీల కార్యాచరణ, సమిష్టి సంకల్పం, సమూహ కార్యాచరణ ఇవన్నీ కలిశాయి గనకే మార్క్స్ మానవాళి చరిత్రపై అనితరసాధ్యమైన ప్రభావం ప్రసరించారు. మార్క్సిజం వర్తమానమూ భవిష్యత్తు తప్ప కేవలం గతం కాదు. మారే కాలానికి తగినట్టు అన్వయశీలత ఆయనలోనే వుంది. దాన్ని శుద్ధతర్కం కింద మార్చిన వారే కొటేషన్స్‌కు పరిమితమై చిలకపలకులు వల్లించేవారిని లేదా దుస్సాహసాలు చేసేవారిని పక్కనపెడితే విశాల ప్రజారాశులు వేల వేల సంఘాలు, సంస్థలూ విశ్వ వ్యాపితంగా విముక్తి పథంలో పయనిస్తూనే వున్నాయి.చైనా వుండకపోతే ఆసియా ఖండంగాని, రష్యా(పుతిన్ కాలంలోనైనా) లేకపోతే యూరప్ గాని, క్యూబా ఉనికితో సహా వామపక్ష ప్రేరిత ప్రభుత్వాలు లేకపోతే అమెరికా ఖండంగాని ఇలా వుండేవా? సోవియట్ విచ్ఛిన్నం తర్వాత అనేక దురదృష్టకర మైన స్థానిక యుద్ధాలు చేసిన ప్రపంచం మొత్తంగా మరెంత దారుణమైన పరిస్థితులు ఉండేవో ఊహించలేము.

సమగ్ర సిద్ధాంతం,స్పష్టమైన ఆచరణ

కనక మార్క్స్ చరిత్ర కాదు, చరిత్రలోనూ చరిత్రతోనూ ఉంటాడు. చరిత్ర నిర్మాణానికి దారి చూపిస్తాడు. మార్క్స్ అంటే ఆయనను అనుసరించే అధ్యయనం చేసేవారంతా.ఆ ప్రయత్నం చేసేవారంతా. మార్క్స్ బోధనల సమగ్రత సారాంశం వంటబట్టించు కోనివారు, అర్థమై వ్యతిరేకించే వారు, ఏవో పైపై మాటలతో వారిపై దాడి చేస్తుంటారు. ఇంకొందరు వ్యతిరేక శక్తుల ప్రేరణత సవాళ్ల విసురుతుంటారు. నిజానిజాలు, నిర్దిష్ట పరిస్థితులు వారికేమీ అవసరముండదు. ఎందుకంటే వారు ఆయన ఆశయాల బాటలో నడిచే ఉద్యమాలలో ఉండరు. ఆచరణలో పాల్గొనరు. కనుక వాస్తవ సమస్యలు తెలియవు. సమిష్టిచర్చలు, సహచరుల అభిప్రాయాలు, అనుభవాలు వినే అవకాశం, అవసరం కూడా వుండవు. తమకు తోచింది నచ్చింది నచ్చుంది అంతే. ఆ మార్గంలో నిలబడటానికి కొనసాగడానికి సిద్ధం కాలేరు. చాలామంది ఆ భావాలు తెలిసినా బయట ఒత్తిళ్ల వల్ల లేదా స్వీయ కాంక్షల వల్ల పదవులో, అవకాశాలో తెచ్చుకోవాలనుకుంటారు.

తెలుగురాష్ట్రాలే తీసుకుంటే వివిధ రంగాలలో అలాటి వారు అనేకులు. రాజకీయాలు, వ్యాపారాలు, సినిమా, మీడియా ఒకటేమిటి ప్రతిచోటా ఇలాంటి వారు అందరికీ పరిచయమే. తమ కుటుంబ పెద్దల మార్గంలో ఉద్యమాన్ని గౌరవించే సహకరించే వారూ అనేకులుంటారు. ఏమైనా ఇలాంటి వారిలో అభిమానంతో పాటు అవగాహనా పరిమితులూ వుంటాయి. పరిస్థితుల లోనూ వాటి కారణంగా, వారిలోనూ వచ్చిన మార్పులూ వుంటాయి. సిద్ధాంతపరంగా తాము ఇటే అనుకుంటున్నా ఆలోచనలు గాడి తప్పే ప్రమాదాలుంటాయి. అంతే గాక పాలక వర్గాలు, ప్రభుత్వాలు ఎప్పుడూ కమ్యూనిస్టులపై దాడికోసం బృందాలను తయారు చేస్తుంటాయి.ఇలాంటి వారు కూడా సానుకూలంగా వుంటూనే నిజాయితీగానే అనేక సందేహాలు పెంచుకోవడం కద్దు. వారి మాటలు వినేవారిలోనూ సందేహాలు రావచ్చు.ఈ సందర్భంలో రెండు ఉదాహరణలు చూద్దాం.

ఏపీ, తెలంగాణ ఎన్నికలు

ఏపీలో మూడు పొందికలు రంగంలో వున్నాయి, జగన్ పాలనదారుణంగా వుంది గనక బీజేపీతో కలసి గెలవడమే మార్గమనేది టీడీపీని, చంద్రబాబును అభిమానించేవారి వాదన.అంతకుముందు ఎన్నికల్లో వామపక్షాలతో కలసి పోటీచేసిన జనసేనాని పవన్ కళ్యాణ్ ముందే బీజేపీతో వున్నారు.జాతీయంగా మోడీ పాలనలో నిరంకుశత్వాన్ని బీజేపీ, ఆరెస్సెస్ మతతత్వాన్ని కార్పొరేట్ అనుకూల మతతత్వాన్ని నిలవరించడం కోసం లౌకికపార్టీలు ఐక్యంగా పోరాడాలనే వైఖరి వామపక్షాలది గనక కాంగ్రెస్‌తో 'ఇండియా' వేదికగా ఏర్పడ్డాయి. ఎంత బలం, ఎన్నిసీట్లు అనేది ఎలా వున్నా ఏపీకి కూడా ప్రత్యేకంగా అన్యాయం చేసిన బీజేపీతో కలసిన టీడీపీ, వైసీపీలను రెంటినీ వ్యతిరేకిస్తున్నాయి. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మాత్రమే గనక భువనగిరిలో మాత్రం సీపీఐ(ఎం) పోటీ చేస్తూ మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నది. జగన్ పాలనను ఓడించడం ఏకైక అవసరం కాగా బీజేపీ సమస్య తీసుకురావడమే మిటని కొందరు అదేపనిగా వాదిస్తుంటారు. అసలు జగనే దీనజనోద్ధారకుడు కాగా కమ్యూనిస్టులు విమర్శించడమే మిటని వైసీపీవారు అంటుంటారు. అదానీ బొగ్గును తీసుకొచ్చి సింగరేణిని బుగ్గి చేసిన కాంగ్రెస్‌ను కమ్యూనిస్టులు ఎలా బలపరుస్తారని కేసీఆర్ నిన్ననే సవాలు విసిరారు. రెండు చోట్లా బీజేపీ తన పబ్బం గడుపుకునే ఎత్తుగడలతో మతరాజకీయాలు నడుపుతూనే వుంటుంది.వైసీపీ, టీడీపీ కూడా ఆర్థిక విధానాలలో ఒకటే తరహాగా వుండటం, బీజేపీతో ప్రత్యక్ష, పరోక్ష పొత్తులు కలిగివున్నాయి. అలాగే బీఆర్ఎస్ కూడా ఉప ఎన్నికలో వారి మద్దతుతో బయటపడి తర్వాత దూరం చేసుకుంది. బీజేపీతో దాని సంబంధాలపై సందేహాలు కూడా కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల రీత్యా ఇంతకన్నా భిన్నమైన విధానం కమ్యూనిస్టులు అనుసరించే అవకాశమే లేదు. ఈ రాష్ట్రాలు దేశంలో భాగం కానట్టు, ఇకిక్కడికే పరిమితమై ఆలోచించడం ఎలాసాధ్యం? బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఏర్పడి 32 ఏండ్లు పాలించింది. తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ వేర్వేరు సమయాల్లో చేతులు కలిపి దాన్ని దెబ్బతీశాయి.ఇప్పుడు బీజేపీ స్థానాలు పెరుగుతుండగా లోపాయికారి అవగాహన కొనసాగుతున్నట్లు సందేహాలు న్నాయి. మమత పాలనలో అమానుషాలనేకం. అయినా వామపక్ష సంఘటన బీజేపీని, టీఎంసీని వ్యతిరేకించి పోరాడుతున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినప్పటికీ భువనగిరిలో పోటీ విరమించుకోవడానికి నిరాకరించింది. ఇంత కచ్చితమైన విధానమే మార్క్స్ సిద్ధాంత నిర్దేశమే.

> అదానీ బొగ్గును తీసుకొచ్చి సింగరేణిని బుగ్గి చేసిన కాంగ్రెస్‌ను కమ్యూనిస్టులు ఎలా బలపరుస్తారని కేసీఆర్ నిన్ననే సవాలు విసిరారు. రెండు చోట్లా బీజేపీ తన పబ్బం గడుపుకునే ఎత్తుగడలతో మతరాజకీయాలు నడుపుతూనే వుంటుంది.వైసీపీ, టీడీపీ కూడా ఆర్థిక విధానాలలో ఒకటే తరహాగా వుండటం, బీజేపీతో ప్రత్యక్ష, పరోక్ష పొత్తులు కలిగివున్నాయి. అలాగే బీఆర్ఎస్ కూడా ఉప ఎన్నికలో వారి మద్దతుతో బయటపడి తర్వాత దూరం చేసుకుంది. బీజేపీతో దాని సంబంధాలపై సందేహాలు కూడా కొనసాగుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల రీత్యా ఇంతకన్నా భిన్నమైన విధానం కమ్యూనిస్టులు అనుసరించే అవకాశమే లేదు. ఈ రాష్ట్రాలు దేశంలో భాగం కానట్టు, ఇకిక్కడికే పరిమితమై ఆలోచించడం ఎలా సాధ్యం?

శ్రామిక ప్రస్థానం ఆగిందా?

సాంకేతికంగా గొప్ప పురోగమనం వచ్చింది గనక వర్గపోరాటం కార్మిక శక్తి వంటి మాటల పదును తగ్గిందనే వాదన చేస్తుంటారు చాలామంది. శ్రామికుల శ్రమతో అదనపు విలువ ఆర్జించే పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి పరికరాలు సాధనాల ఆధునీకరణ చేస్తూనే ఉంటుందనేది మార్క్స్ ప్రాథమిక సూత్రం. శ్రామికుల పాత్రను తగ్గించి లాభాలు పెంచుకోవడం దీని ఏకైక లక్ష్యం. ఇప్పుడు రోబోలు, కృత్రిమ మేధ (ఎఐ)లు ప్రవేశించాయి. ఈ క్రమం పరాకాష్టకు చేరింది. కానీ పోరాటాలు పోయాయా? కార్మికుల శక్తికి కంప్యూటర్లు ప్రత్యామ్నాయం కావు. కంప్యూటర్ల నిపుణులు కూడా ఎఐ వచ్చాక వేల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతూ వీధిన పడుతున్నారు. డ్రైవర్లు లేనికార్లు, నిర్మాణ కార్యకలాపాలలోనూ భారీ పరికరాలు ఏ విధంగా పనులు పోగొట్టాయో ఈ ఎఐ కూడా అందుకే దారితీస్తున్నది, (దీనికి రాజకీయం కూడా మేళవించి ఇజ్రాయిల్ దురాక్రమణపై నిరసన తెలిపిన వారిని కూడా గూగుల్ పిచ్చయ్ తీసేస్తున్నారు) ఇప్పుడు ఈ వర్గాలలో అలజడికీ ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్ష భవనంలో ట్రంప్ కాలూనిన తర్వాత బయటిదేశాలు అటుంచి ఆ దేశస్తులే ఉక్కిరిబిక్కిరవుతున్నారు.నిజానికి వీటన్నిటినీ అర్థంచేసుకోవడానికి అవసరమైన అవగాహన బీజ రూపంలో మార్క్స్‌లోనే మనకు దొరుకుతుంది. ఆ ప్రభావం వైజ్ఞానిక కళా సాహిత్య, సాంస్కృతిక రంగాలపై చూపిన ప్రభావం మరో పెద్ద అంశం, అవి లేకుండా ఆధునిక జీవితమే లేదు.అందుకే మార్క్స్ చరిత్రను నడిపే ప్రేరణగా ఉంటూనే ఉంటాడు. మహాప్రస్థానం సాగుతూనే ఉంటుంది. ■

మార్క్స్ స్ఫూర్తితో మరింత ముందుకు..!




కె.ఆనందాచారి
9948787660

"అతడు తనకోసమే శ్రమించినట్లయితే బహుశా గొప్ప పండితుడుగా, గొప్ప జ్ఞానిగా, మంచి కవిగా ప్రసిద్ధి చెందవచ్చు. అతనెప్పటికీ పరిపూర్ణుడు, సిసలైన గొప్ప వ్యక్తిగా ఉండజాలడు" అని విస్పష్టంగా తన పదిహేడవ యేటనే చెప్పిన మార్క్స్, ఆచరణలో మానవాళి కోసం జీవితాంతం శ్రమించిన, ఆలోచిం చిన మహనీయుడు. ఇది పూలబాటకాదని తెలుసతనికి, రాళ్లతో నిండినదనీ తెలుసు. "జీవితంలో అన్నింటికీ మించి మానవాళికోసం శ్రమించగల స్థానం మనం ఎంచుకున్నట్లయితే, ఏ బరువులూ మనల్ని కుంగదీయ లేవు" అని చెప్పగలిగిన యువ మార్క్స్‌ను చూసినపుడు, అతని భవిష్య దృష్టి మనకర్థమవుతుంది.

సాధించినదానిపట్ల నిరంతర అసంతృప్తి, పరిపక్వత కోసం ఎడతెగని శోధన అతని విశిష్ట లక్షణాలు. కళాసాహిత్యాలపై లోతైన విశ్లేషణ ఇప్పటికీ మనకు దారిచూపుతూనే ఉంటుంది. నూతన భావాల ఆవిర్భావానికి తరగని ధార అయిన సృజనాత్మకత ఉత్తేజానికి ప్రేరణగా ఉండే సామర్థ్యాలను వ్యక్తిలో వృద్ధి చేసేది కళే అని చాటి చెప్పాడు. మార్క్స్ పూర్తిగా కళామయ వాతావరణంలో బాల్యం నుండీ పెరిగాడు. మార్క్స్ చివరి వరకూ అధ్యయనాన్ని ఆపలేదు. జీవిత చరమాంకంలో కూడా కొత్త భాషలు నేర్చుకోవడానికి పూనుకున్నాడు. అపారమైన అధ్యయనం, అపారమైన రచన ఆయన సొంతం. ప్రపంచ మానవాళి విముక్తి కోసం పనిచేసిన మార్క్స్ దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. అత్యంత ధనిక కుటుంబం నుండీ వచ్చిన జెన్నీ, మార్క్స్‌తోపాటుగా కష్టాలు, బాధల్ని పంచుకుంది. ఆఖరికి దారిద్ర్యంలో, తిండిలేక ఆకలితో అలమటించారు. అనారోగ్యాలతో పిల్లలూ మరణించారు. ఇంతటి ఇక్కట్లలోనూ తన పనిని వొదిలిపెట్టక, మరింత పట్టుదలతో చేశాడు మార్క్స్. ఆయన జయంతి సందర్భంగా, ఒక తత్వవేత్త, సామాజిక విప్లవ సిద్ధాంతకర్త ఎలా రూపుదిద్దుకున్నాడో అధ్యయనం చేయాలి. అలాంటి జీవితాలు, నిరాశా నిస్పృహలు, ఓటములు, బలహీనతలు, తిరోగమన ఆలోచనలు ఎదురైనపుడు వాటిని ఎదుర్కొనే ఉత్సాహాన్ని అందిస్తాయి, చైతన్యాన్ని నింపుతాయి. మరీ ముఖ్యంగా మన దేశం నేడెదుర్కొంటున్న మతతత్వమూ, దోపిడీ కలిపి ఫాసిస్టు తరహా పాలన సాగుతూ, మానవ హక్కులు, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యము నిరాకరించబడుతున్న సందర్భంలో మార్క్స్‌ను అధ్యయనం చేయటం, మార్క్సిజాన్ని అవగాహన చేసుకోవటం ద్వారా వీటిపై పోరాటం చేయటానికి ఆయుధాలను సమకూర్చుకోవటం ఒక్కటే మనముందున్న కర్తవ్యం.

మార్క్స్ జయంతి వేళ, సాంస్కృతికరంగం, భావజాల రంగాల గురించి కొద్దిగా ప్రస్తావించుకుందాము. నేటి మన దేశ పాలకులు ప్రజలపై దోపిడీని తీవ్రతరం చేస్తూనే, సాంస్కృతిక విషయాలను ముందుకు తెచ్చి ప్రజలను మభ్యపెట్టే చర్యలకు పూనుకుంటున్నారు. భారతదేశంలాంటి సంప్రదాయ, విశ్వాసాలపై ఆధారపడిన సమాజంలో సంస్కృతికి సంబంధిం చిన అంశాల ఆధిపత్య భ్రమలను కల్పించి, అందుకు కావల్సిన శత్రువులనూ సృష్టించి, ఒక యుద్ధ వాతావరణాన్ని నిర్మిస్తున్నారు. ఒకవైపు కుల వ్యవస్థలో వున్న పీడనకు, మరోవైపు శ్రమ దోపిడీలో అణచివేతను ఎదుర్కొంటూ బలహీన పడుతున్న ప్రజలకు, ప్రపంచీ కరణ ఫలితంగా అనేకమైన మానసిక ఒత్తిళ్లకు గురవుతున్న మధ్యతరగతి జీవులకు, తామూ ఒక ఆధిపత్యం వహించ గలిగే మానసిక ప్రాబల్యాన్ని అందించే మెజారిటీ, మైనారిటీ పేర మత విభజనకు అధికారగణం ఉపయోగిస్తున్నది. ప్రపంచీకరణ ప్రభావాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడం, నిరసన పెల్లుబికిరావడంతో, జాతి, మత వైషమ్యాలను పెంచుతూ దాని చుట్టూ ప్రజలను తిప్పే మితవాద తిరోగమన భావజాలాన్ని ముందుకు తెచ్చాయి పాలకవర్గాలు.



ఇలాంటి పరిస్థితిలో ప్రగతిశీల భావాలు వెనుకపట్టుపట్టి, విశ్వాసాలవైపు, విభజన ఆలోచనలవైపు జనం చూస్తున్న సమయంలో ఉద్యమకారులు, నిర్దిష్ట వాస్తవ పరిస్థితులను, సాంస్కృతిక విషయాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. మార్క్స్ చూపిన దారిలోనే ఆ చైతన్యాన్ని పొందగలుగుతాము. మార్క్సిజం గుడ్డి విశ్వాసాలకు వ్యతిరేకమైనది. పెట్టుబడిదారీ ప్రపంచంలో మనిషి స్వార్థం ఇరుసుగా పనిచేస్తున్నది అమానవీయ హేతువాదం. 'పొరుగువాని బాధలు చూసి ముఖం తిప్పుకునేవాడు ఎద్దుతో సమానం' అనే ప్రవచనాన్ని పెట్టుబడిదారీ హేతువాదం అంగీకరించదు. మనిషికి ఉండాల్సిన సామాజిక బాధ్యతలను తిరస్కరించి 'ఏదీ ఉచితంగా రాదు' అనే సూక్తిని బోధిస్తుంది. పైగా ప్రతి ఒక్కరూ తమ బాగు కోసం తాము కష్టపడితే అందరూ బాగుపడతారు అని తర్కిస్తుంది. నీ కష్టం మీదనే నీ విజయం, నీ అపజయానికి కారణం నీ బలహీనత అనే చెబుతుంది. ఏ విషయాన్నయినా వ్యక్తి కేంద్రంగానే చర్చిస్తుంది. సమాజం మొత్తంగా ఎప్పుడూ చర్చించదు. ఎందుకంటే సామాజిక విషయంగా ఏది చర్చించినా, సామాజిక వెనుకబాటు, దారిద్ర్యం, అసమానతలకు సమాజమే బాధ్యత వహించాల్సి వస్తుంది కనుక. కాబట్టి పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యక్తి స్వార్థపు విలువనే మానవ విలువగా చూస్తుంది. ఈ రకమైన భావాల నే ప్రతి అంశంలోనూ ప్రతిపా దిస్తుంది. ప్రచారమూ చేస్తుంది. ప్రజల మనసులను ఆకట్టుకున్న భావాలు భౌతికశక్తిగా మారతాయన్న మార్క్స్ మాటలు నిజమేనని

> ఒకవైపు అత్యంత శాస్త్ర సాంకేతిక వస్తు వినియోగం, మరోవైపు సవాళ్లు, సమస్యలపట్ల అచేతన దీనావస్థ రెండూ విచిత్ర సహజీవనం నేటి వ్యవస్థ విషాదం. ఈ రెండింటి గందరగోళంలో భ్రమాత్మక అంశాలతో నిండిన మతాన్ని తెచ్చి, వైరుధ్య భావాలను వెదజల్లుతున్న తరుణంలో, భావజాల రంగంలో వర్గ చైతన్యంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. అందుకు వ్యూహాలను రచించుకోవాలి. మార్క్స్ మనకు ఎన్నో పరికరాలు ఇచ్చాడు. వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే ముందుకు పోతాము.

చరిత్ర రుజువుచేసింది. భావాలు చైతన్యంగా మారి విప్లవాత్మక మార్పుకు ఎలా దారితీస్తాయో, అవే భావజాలాలు ఫాసిజం రూపంలో మానవ మారణహోమం సాగించడానికి తోడ్పడింది. 'పెట్టుబడిదారీ వ్యవస్థ అది వున్న రూపంలో అధికారంలో కొనసాగలేనపుడు, దాని స్థానంలో ప్రజాస్వామ్య శక్తులు అధికారంలోకి రాగలిగేంత బలంగా లేనపుడు ఫాసిజం తలెత్తుతుందని గ్రాంసీ, యితర మార్క్సిస్టు మేధావులు చెప్పారు. అయితే హిట్లరు అన్ని కోట్ల మంది జర్మను ప్రజల్లో జాతి ద్వేషాన్ని ఎలా రెచ్చగొట్టగలిగాడు? యూదులను అత్యంత దారుణంగా చంపుతున్నా పట్టించుకోని కఠినాత్ములుగా ఎలా మార్చలిగాడు? జాత్యహంకారాన్ని ఎలా ప్రేరేపించగలిగాడు? అనే ప్రశ్నలకు బూర్జువాహేతువాదం, సామాజిక మానసిక శాస్త్రాలు సమాధానం చెప్పలేవు. ఈ ఫాసిస్టు ఉదంతం ప్రజల మనసులను ఆవహించిన భావజాలపు బలాన్ని సుస్పష్టంగానే చూపింది. పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలు వీటి పెరుగుదలకు కారణమనే ఒక సాధారణ సమాధానం పూర్తి సమాధానంగా ఉండదు. ఈ వైఫల్యాలు వర్గ చైతన్యం, వర్గ స్పృహ, వర్గ సంస్కృతులను ఎందుకు పెంచడంలేదు అనేది ప్రశ్నించుకుంటే, పెట్టుబడిదారీ వ్యవస్థలోని వ్యక్తివాదం, అందుకు సంబంధించిన భావ జాలం ప్రజల మనస్సుల్లోకి బాగా ఇంకిపోయిందని చెప్పాల్సి వస్తుంది. అప్పుడు సంస్కృతి, భావజాలాల ప్రాధాన్యతను గుర్తించి, వాటిని గురించి చర్చించాలి. దానికి నిర్దిష్ట అధ్యయనం అవసరమవుతుంది. మన దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలను చూస్తూనే ఉన్నాం. దీని సమర్థకుల్లో ఎక్కువగా విద్యావంతులే ఉన్నారు. కాబట్టి భావాలు, ఆశయాలు వ్యక్తులపై ఎంత బలంగా పనిచేస్తాయో చూడవచ్చు. ఆ భావాల నిర్మాణం ఏ రకమైనవి అయినప్పటికీ, సత్యాలపై వాస్తవాలపై ఆధారపడినవా లేదా అనేది వేరే విషయం. సాంస్కృతిక పరమైన మనిషిపై భావాల ప్రభావం చాలా తీవ్రంగా పనిచేస్తుంది. మనదేశంలో స్వాతంత్ర్య పోరాట కాలంలోనూ, కమ్యూనిస్టు ఉద్యమంలోనూ లక్షలాది మంది ప్రజలు, తమ కుటుంబాలను, ఆస్తిపాస్తులను,సుఖసంతోషాలను, జీవితాలను సైతం త్యాగంచేసి పనిచేశారు. వీటిని కేవలం ఆర్థిక విశ్లేషణలతో అర్థం చేసుకోలేము. ఆర్థిక విశ్లేషణ స్థూలంగా సమాజ గమన సూత్రాలను అర్థం చేసుకోవటానికి అత్యంత ఆవశ్యకమైనదే. అంతిమంగా సంస్కృతిని ఆర్థికాంశమే నిర్ణయిస్తుందనేది నిజమే అయినా, భావాలకు, సంస్కృతికి ఉండే సాపేక్ష స్వతంత్ర పాత్రను గ్రహించకపోతే విఫలమవుతాము. ఉపరితల అంశాలుగా ఉన్నవి కూడా పునాదిపై ప్రభావాన్ని కలిగిస్తాయనే విషయాన్ని మనం అవగాహన చేసుకోవాలి. ఏ జీవన పరిస్థితులు పాలకవర్గ భావజాల సారాంశాన్ని నిర్ణయిస్తాయో, అవే పరిస్థితులు ఆ భావజాలాన్ని తిరస్కరించడానికి అవసరమైన పరికరాలనూ సమకూరుస్తాయి. అయితే ఇదంత సులభం కాదు. ప్రయత్న పూర్వకంగా సాధించాల్సింది.

వర్గ సంఘర్షణలో భాగంగా రైతులు, కార్మికులు, యాజమాన్యాల, ప్రభుత్వాల ఆధిపత్యంపై అణచివేతపై ఎంత తీవ్రంగా పోరాడినప్పటికీ, ఇదే శ్రామికవర్గాలు కుటుంబాల్లో స్త్రీలపై, పిల్లలపై అణచివేత, ఆధిపత్యం ప్రదర్శించడం మనం చూస్తాము. అంతేకాదు ఉద్యమాలలో పనిచేసేవారు, ఇతర అంశాలలో భిన్నంగా వ్యవహరించడము అక్కడక్కడ కనపడుతుంది. ఇకపోతే సంప్రదాయాలు, ఆచారాలు, పరంపరగా వస్తున్న కుటుంబ వ్యవహారాలు అనేక విషయాలపట్ల వెలువరించే భావాలు గమనిస్తే, ఎంత లోతుగా నిండిపోయి ఉన్నాయో తెలుస్తుంది. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి? అంటే మన పోరాట చైతన్యము వర్గ చైతన్యంగా మారితేనే మిగతా అన్ని సంబంధాలలో మార్పు వస్తుంది. శ్రామికుల మధ్య నిజమైన సామాజిక, సాంస్కృతిక సంబంధాలు కార్మికవర్గ విప్లవానికి ముందస్తు షరతు అంటాడు మార్క్స్. అదే వర్గ స్పృహ. వర్గంగా ఉండటంవేరు, వర్గ స్పృహ కలిగి ఉండటం వేరు. ఈ వర్గ చైతన్యాన్ని పెంపొం దించటానికి సాంస్కృతిక రంగంలో, భావజాల రంగంలో తీవ్రంగా కృషి చేసినపుడు మాత్రమే వీటన్నింటిని అధిగమించగలుగుతాము.

మార్క్సిజం ప్రకారం సంస్కృతి అనేది సామాజికంగా వ్యవస్థీకృతమైన మానవ అస్తిత్వ పరిస్థితుల ఉత్పత్తితో ముడిపడిన భౌతిక శక్తి. సంస్కృతి, మనిషి సమాజ సభ్యునిగా సముపార్జించుకున్న జ్ఞానం, నమ్మకం, కళ, నైతిక విలువలు, చట్టం, సంప్రదాయం తదితర సామర్థ్యాలు, అలవాట్లు అని మోర్గాన్ వివరిస్తారు. దీనిని ఏంగెల్స్ స్వీకరించి సాంస్కృతిక అంశాల విశ్లేషణతో నిర్దిష్ట సూత్రాలను కనుగొన్నారు. మానవ జీవితానికి సంబంధించిన ఎంత స్వల్ప విషయమైనా సాంస్కృతిక సిద్ధాంతానికి పరాయిది కాదు. సంస్కృతి మానవ నిర్మిత ద్వితీయ ప్రకృతి. వర్తమానంలో వినిమయ సంస్కృతిని ఒకవైపు పెంచి పోషిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ, మరోవైపు విశ్వాసాలపై ఆధారపడిన మూఢ త్వాన్ని విస్తరింపజేస్తున్నది. ఒకవైపు అత్యంత శాస్త్ర సాంకేతిక వస్తు వినియోగం, మరోవైపు సవాళ్లు, సమస్యలపట్ల అచేతన దీనావస్థ రెండూ విచిత్ర సహజీవనం నేటి వ్యవస్థ విషాదం. ఈ రెండింటి గందరగోళంలో భ్రమాత్మక అంశాలతో నిండిన మతాన్ని తెచ్చి, వైరుధ్య భావాలను వెదజల్లుతున్న తరుణంలో, భావజాల రంగంలో వర్గ చైతన్యంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. అందుకు వ్యూహాలను రచించుకోవాలి. మార్క్స్ మనకు ఎన్నో పరికరాలు ఇచ్చాడు. వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే ముందుకు పోతాము.

(నేడు కారల్ మార్క్స్ 206వ జయంతి)

సీట్ల సంగతి సరే.. ముందు ఓట్లు ముఖ్యం...

- అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన శాతాన్ని కాపాడుకోవాలి
- 'లోక్‌సభ'కు బీఆర్ఎస్ ప్రణాళిక ఇదే
- అప్పుడే ప్రజల్లో పార్టీకి ఆదరణంటూ అంచనా
- ఓటు బ్యాంకు కాపాడుకోవటంపై గులాబీ బాస్ దిశా నిర్దేశం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనంతగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. ఇప్పుడు సీట్ల కంటే ఓట్ల శాతమే ముఖ్యమంటోందా..? దాన్ని కాపాడుకోవటంపైన్నే దృష్టి సారించిందా..? అంటే అవుననే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. గత డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక్కో శాసనసభా నియోజకవర్గం వారీగా వచ్చిన ఓట్లను ఇప్పుడు కూడా సాధిస్తే అదే పదివేలని ఆ పార్టీ భావిస్తోంది. అయితే ఆ ఓట్ల శాతాన్ని కాపాడుకోవటం ఇప్పుడు బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్‌గా మారింది. అందుకోసం అధినేత కేసీఆర్‌తోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు.

గత లోక్‌సభ (2019) ఎన్నికల సమయంలో అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్... రాష్ట్రంలోని 17 స్థానాల్లో తొమ్మిది స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. ఆ ఎన్నికల్లో బీజేపీ నాలుగు, కాంగ్రెస్ మూడు స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు ప్రతిపక్ష స్థానంలో ఉన్న కారు పార్టీకి ఈ ఎన్నికలు కత్తిమీద సాములాగా తయారయ్యాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలుపొంది, 39.40 శాతం ఓట్లను సాధించింది. ఆ పార్టీకి అన్ని అసెంబ్లీ స్థానాల్లో కలిపి 92,35,833 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ మొత్తం 39 స్థానాల్లో విజయం సాధించి 37.35 శాతం ((87,53,956 ఓట్లు) ఓట్లతో సరిపెట్టుకుంది. అంటే ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా 1.85 శాతంగా ఉందన్నమాట.

ఇక 2019 లోక్‌సభ ఎన్నికల తీరును పరిశీలిస్తే... ఆ ఎలక్షన్లలో మొత్తం 9 ఎంపీ సీట్లను గెలుచుకున్న కారు పార్టీ, 41.71 శాతం (76,96,848) ఓట్లను సాధించింది. మూడు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ 29.79 శాతం (54,96,686) ఓట్లను సాధించింది. ఇక నాలుగు సీట్లలో గెలిచిన బీజేపీ 19.65 శాతం ఓట్ల(36,26,173)తో మూడో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే, మొన్నటి అసెంబ్లీ ఎలక్షన్లలో ఓట్ల శాతం తగ్గిందనీ, నాలుగు శాతం మేర తగ్గిన ఆ శాతమే తన ఓటమికి కారణమైందని బీఆర్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్‌లోకి వలసలు, ఫలితంగా క్షేత్రస్థాయిలో అనుకూల పరిస్థితులు తదితర కారణాల రీత్యా సీట్లతోపాటు ఓటు బ్యాంకును నిలుపుకోవటంపై దృష్టి సారించాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. అందుకనుగుణంగా ప్రతీ లోక్‌సభ నియోజకవర్గంలోనూ కార్యాచరణ చేపట్టి, అమలు చేయాలంటూ ఆయన నేతలు, అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. అయితే అధికారంలో ఉన్నప్పుడే 9 సీట్లకే పరిమితమైన గులాబీ పార్టీ... ఇప్పుడు అధికారం కోల్పోయిన వేళ, మునుపటి ప్రభ తగ్గిన ప్రస్తుత తరుణంలో ఎన్ని సీట్లు సాధిస్తుంది..? ఎంత శాతం మేర ఓటు బ్యాంకును కాపాడుకుంటుంది...? అనేది వేచి చూడాలి.

నిన్న సూరత్... నేడు గాంధీనగర్?



అహ్మదాబాద్ : గుజరాత్‌లోని సూరత్ స్థానాన్ని ఏకగ్రీవంగా కైవసం చేసుకున్న బీజేపీ.. మరో కీలక స్థానం గాంధీనగర్‌లోనూ అదే ప్రయత్నానికి దిగిందని తెలుస్తున్నది. కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. అయితే, తమను ఈ స్థానంలో పోటీ నుంచి తప్పుకో వాలంటూ ఒత్తిళ్లు వచ్చాయని ముగ్గురు అభ్యర్థులు ఆరోపించారు. సూరత్ స్థానం ఏకగ్రీవం అయిన గతనెల 21నే.. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. దీంతో ఈ ఆరోపణలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. కాగా, ఈ విషయంపై ఒక అభ్యర్థి మాట్లాడాడు. తనను 'హైజాక్' చేసిన 'అమిత్ షా వ్యక్తులు' గుజరాత్‌లోని గాంధీనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాలని బలవంతం చేశారని జితేంద్ర చౌహాన్ (39) ఫిర్యాదు చేశారు.

1989 నుంచి బీజేపీ గాంధీనగర్ లోక్‌సభ సీటును గెలుచుకుంటూ వస్తున్నది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో గుజరాత్‌లోని 26 స్థానాలను క్లీన్ స్వీప్ చేయాలని ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. అమిత్ షా ఈసారి కూడా రాష్ట్ర రాజధాని అయిన గాంధీనగర్ నుంచి పోటీ చేస్తున్నారు. మూడో విడత లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మే 7న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగనున్నది.

కాగా, చౌహాన్‌తో సహా గాంధీనగర్‌లోని ముగ్గురు అభ్యర్థులు తాము రేసు నుంచి తప్పుకోవాల్సిన ఒత్తిడిని ఎదుర్కొన్నామని ఒక వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ చెప్పారు. ముగ్గురూ స్థానిక బీజేపీ రాజకీయ నాయకులు, పార్టీతో సంబంధం ఉన్నవారు బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. వీరిలో ఇద్దరు తమ నామినేషన్‌ను ఉపసంహరించుకునేలా గుజరాత్ పోలీసులు సైతం ఒత్తిడి చేశారన్నారు.

కాగా, గాంధీనగర్ నుంచి ఇప్పటికే 16 మంది అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించు కున్నారు. వీరిలో చౌహాన్‌తో సహా పన్నెండు మంది స్వతంత్రులు. నలుగురు చిన్న రాజకీయ పార్టీలకు చెందినవారున్నారు. " నాకు డబ్బును ఎర చూపారు. ఎంత కావాలంటే అంత కోరుకోమని చెప్పారు. నాకు డబ్బు అక్కర్లేదు. కానీ నేను నా అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవటానికి కారణాలున్నాయి. నాకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. వాళ్ల బాగోగులు చూసుకోవాలి. నాకేదైనా జరిగితే వాళ్ళు ఎలా బతుకుతారు?" అని చౌహాన్ వాపోయాడు.

చౌహాన్ తన వీడియోను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయటానికి ఒక రోజు ముందు ఏప్రిల్ 20 ఉదయం అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా పరిసర ప్రాంతంలో ఉన్న సుమిత్రా మౌర్య ఇంటికి డజను మందికి పైగా మగవారు ప్రవేశించారని ఆమె ఇంటి చుట్టుపక్కలవారు చెప్పారు. సుమిత్రా మౌర్య(43) గాంధీనగర్‌లోని ప్రజాతంత్ర ఆధార్ పార్టీ అభ్యర్థి.

ఆమె ఇంటిలోకి ప్రవేశించినవారికి ఇద్దరు పిల్లలు మాత్రమే కనిపించారు. వారు మౌర్య కుమార్తెలు. "ఉదయం 11 గంటల సమయంలో నా నామినేషన్ కోసం నేను గాంధీనగర్‌లో ఉన్నాను" అని ఆమె నాకు చెప్పారని చౌహాన్ వివరించాడు. ఈ వ్యక్తులు సమీపంలో నివసించే తన అత్తగారిని కూడా కలిశారని మౌర్య చెప్పారు. "నేను రాత్రి 7 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాను. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజేష్ మౌర్య, మేము కొన్ని రోజులు పట్టణం విడిచిపెట్టి వెళ్లాలని కొందరు చెప్పారు" అని ఆమె వివరించారు. ఏప్రిల్ 22న ప్రజాతంత్ర ఆధార్ పార్టీకి చెందిన రాజేష్ మౌర్య గుజరాత్‌లోని ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాశారు.

ఏప్రిల్ 20, 21 తేదీల్లో జరిగిన సంఘటనల క్రమాన్ని పేర్కొన్నాడు.

'నన్ను చంపుతారు'

తనను చంపుతారని చౌహాన్ భయం వ్యక్తం చేశారు. "నేను నా దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను: ఈ దేశాన్ని రక్షించండి. అది ప్రమాదంలో ఉన్నది" అని జితేంద్ర చౌహాన్ కోరారు. కాగా, మరుసటి రోజే చౌహాన్ తన నామినేషన్ ఉపసంహరించుకోవటం గమనార్హం. "నాపై ఒత్తిడి ఉన్నందున నేను ఉపసంహరించుకున్నాను. ఇది అహ్మదాబాద్‌లోని బాపునగర్ బీజేపీ ఎమ్మెల్యే దినేష్ సింగ్ కుష్వా నుంచి వచ్చింది" అని చెప్పారు.

నా కొడుకు దళితుడు కాదని ఎలా తేలుస్తారు ?

- పోలీసులు తప్పుడు ఆరోపణలు చేశారు
- ప్రతి క్లాస్‌లోనూ మొదటి ర్యాంకు సాధించాడు
- ఒత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నాడనడం దుర్మార్గం
- రోహిత్ వేముల మృతికి కారకులను శిక్షించాలి
- అప్పటి వీసీ, బీజేపీ నాయకులకు శిక్ష పడేవరకు పోరాటం

:హెచ్‌సీయూ వద్ద విలేకరుల సమావేశంలో రోహిత్ తల్లి రాధిక



నవతెలంగాణ-మియాపూర్

రోహిత్ వేముల మృతికి కారణమైన ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షించాలి.. నా కొడుకు దళితుడు కాడని పోలీసులు ఎలా తేలుస్తారు..? ఫస్టు క్లాసు విద్యార్థి అయిన రోహిత్.. చదువుల ఒత్తిడి వల్ల ఆత్మహత్య చేసున్నాడని నివేదిక ఇస్తారా..? అంటూ తల్లి రాధిక ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోహిత్ వేముల జేఆర్ఎఫ్‌లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాడని, పీహెచ్‌డీలో జనరల్ సీట్ సాధించాడని తెలిపారు. రోహిత్ ఆత్మహత్యపై శుక్రవారం కోర్టుకు పోలీసులు సమర్పించిన తుది నివేదికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహిత్ వేముల మరణంపై బీజేపీకి అనుకూలంగా తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపించారు. 'నేను దళితురాలినని, నా కొడుకు ముమ్మాటికీ దళితుడే' ఆమె స్పష్టం చేశారు. తన కొడుకు చదువులో ఎప్పుడూ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ అని, అతను చదువుల ఒత్తిడితో మరణించాడని పోలీసులు నివేదిక ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. తన ఇద్దరు బిడ్డలూ చదువుల్లో జెమ్స్ అని చెప్పారు. బీజేపీ నాయకులకు వత్తాసు పలుకుతూ అప్పటి పోలీసులు రిపోర్ట్ తయారు చేశారని, 60 పేజీల నివేదికలో రోహిత్ దళితుడు కాదని నిరూపించేందుకే 30 పేజీలను కేటాయించారని విమర్శించారు. రోహిత్ మరణానికి కారణమైన నాటి వీసీ అప్పారావుకు, బీజేపీ నాయకులకు శిక్ష పడే వరకూ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రోహిత్ వేముల మరణంపై మరోసారి దర్యాప్తు చేయాలని కోరామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. తిరిగి దర్యాప్తు జరపనున్నట్టు హామీ ఇచ్చారని వెల్లడించారు. రోహిత్ వేముల మరణంపై, కులంపై పోలీసులు ఇచ్చిన నివేదిక ముమ్మాటికీ తప్పుడు నివేదిక అని హెచ్‌సీయూ విద్యార్థి సంఘాల ప్రతినిధులు అన్నారు. రోహిత్‌ది సంస్థాగత హత్యని, నాటి వీసీ అప్పారావు, ఎమ్మెల్సీ రామచంద్రరావు, బండారు దత్తాత్రేయ, స్మృతి ఇరానీ, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌లే రోహిత్ వేముల మరణానికి కారణమని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కూడా రోహిత్ వేముల నిజమైన దళితుడని ధృవీకరించార ని గుర్తు చేశారు. స్వతంత్ర దర్యాప్తును తాము స్వాగతిస్తున్నామన్నారు.

రోహిత్ వేముల కేసు పునర్విచారణను స్వాగతిస్తున్నాం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం (హెచ్‌సీయూ) విద్యార్థి రోహిత్ వేములపై బీజేపీ నాయకులు, నాటి వీసీ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన కులం గురించి అబద్ధం చెప్పాడంటూ అందుకే భయపడి చనిపోయాడంటూ 60 పేజీల నివేదికను పోలీసులు కోర్టుకు సమర్పించారని పేర్కొన్నారు. రోహిత్ వేముల కులం గురించి కాకుండా బండారు దత్తాత్రేయ, రామచంద్రరావు, నాటి వీసీ అప్పారావు, ఏబీవీపీ నాయకుల వేధింపులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలీసుల విచారణ నివేదిక బీజేపీ స్క్రిప్టులాగా ఉందని విమర్శించారు. ఆ కేసును పునర్విచారణ చేయడాన్ని, హైకోర్టులో పోలీసులు రిట్ పిటిషన్ దాఖలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఆయన ఆత్మహత్యకు కారణమేంటీ?, ఆ సందర్భంలో ఆయన రాసిన లేఖలో వివక్ష గురించి విచారణ జరపాలని కోరారు. రోహిత్ కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో రోహిత్‌లాగా ఆత్మహత్యలు చేసుకోకుండా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా రోహిత్ చట్టాన్ని తేవాలని కోరారు.

నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి : ఏఐఎస్ఎఫ్

హెచ్‌సీయూలో కులవివక్షకు గురై సంస్థాగత హత్య చేయబడ్డ రోహిత్ వేముల కేసును పునర్విచారించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన హత్యపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని కోరారు. ఆయన ఎస్సీ కాదంటూ పోలీసులు హైకోర్టుకు నివేదిక సమర్పించి కేసును మూసేయడాన్ని ఖండించారు. పోలీసుల తీరుతో విద్యార్థిలోకం నిరాశకు లోనైందని తెలిపారు. ఆయన హత్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలనీ, రోహిత్ వేముల చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు.

రోహిత్‌ది వ్యవస్థీకృత హత్య : పీడీఎస్‌యూ

రోహిత్ వేములది ముమ్మాటికీ వ్యవస్థీకృత హత్య అని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం విమర్శించారు. ఆ కేసును రీఓపెన్ చేయడంతోపాటు నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నాటి వీసీ అప్పారావు, ఏబీవీపీ నాయకులు సుశీల్, బీజేపీ నేతలు బండారు దత్తాత్రేయ, స్మృతీఇరానీ, రామచంద్రరావుల ప్రత్యక్ష, పరోక్ష వేధింపుల కారణంగా ఆత్మహత్యచేసుకున్నాడని విమర్శించారు. పోలీసులు బాధ్యతారహితంతో తప్పుడు నివేదిక ఇవ్వడం సిగ్గుచేటని తెలిపారు. ఇది ఎన్డీయే ప్రభుత్వ కనుసన్నల్లో రూపొందించారని పేర్కొన్నారు.

రోహిత్ వేముల కేసును పారదర్శకంగా దర్యాప్తు జరపాలి : పీడీఎస్ఎఫ్

రోహిత్ వేముల కేసును పారదర్శకంగా దర్యాప్తు జరపాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మారికంటి హరీశ్ డిమాండ్ చేశారు. నిందితులను రక్షించే విధంగా పోలీసులు నివేదికను రూపొందించారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కొంతమందిని రక్షించే విధంగా ఏకపక్షంగా ఉన్న పోలీసుల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కేసును పునర్విచారించాలని కోరారు.

ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నారు..?

- ఏ ఒక్క వర్గానికైనా న్యాయం చేశారా...?
  బీజేపీ నేతలకు మాజీ మంత్రి హరీశ్ సూటి ప్రశ్న
- చెరో ఎనిమిది సీట్లలో హస్తం, కమలం పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శ
- అయినా రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందని హెచ్చరిక
- హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మార్చేందుకు సమైక్యవాదులు కుట్రలు పన్నుతున్నారంటూ ఆరోపణ
- సీఎం రేవంత్‌కు ఆంధ్రా మూలాలున్నాయంటూ విమర్శలు
- 'మీట్ ది ప్రెస్'లో బీఆర్ఎస్ సీనియర్ నేత ఆగ్రహం
- కేసీఆర్ కచ్చితంగా అసెంబ్లీకి వస్తారని వెల్లడి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు... ఇలా ఏ ఒక్క వర్గానికైనా న్యాయం చేశారా..? అంటూ కమలం పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతారంటూ వారిని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఎనిమిది సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బీజేపీ, మరో ఎనిమిది సీట్లలో బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ పరస్పరం సహకరించుకుంటున్నాయని తెలిపారు. అయినా తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందనీ, బీఆర్ఎస్ అత్యధిక లోక్‌సభ స్థానాలను గెలుచుకోబోతోందని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హరీశ్‌రావుతో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్‌డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌ను మరోసారి ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలంటూ సమైక్యవాదులు కోరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌కు ఆంధ్రా మూలాలున్నాయి కాబట్టి... ఈ విషయంలో ఏం జరుగుతుందోనన్న సందేహాన్ని ఆయన వ్యక్తం చేశారు. అందువల్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ఈ విషయంలోనైనా, మరే అంశంలోనైనా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పేర్కొన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయటంలో రేవంత్ సర్కార్ దారుణంగా విఫలమైందని హరీశ్ ఈ సందర్భంగా విమర్శించారు. గతంలో ఆయా గ్యారెంటీల పేరిట ప్రామీస్‌ల మీద ప్రామీస్‌లు చేసిన రేవంత్... ఇప్పుడు గాడ్ ప్రామీస్‌లు (దేవుళ్ల మీద ఒట్లు) అంటూ మరో కొత్త నాటకానికి తెరతీశారని ఎద్దేవా చేశారు. సీఎంకు ఢిల్లీకి మూటలు పంపటంలో ఉన్న శ్రద్ధ హామీలను అమలు చేయటంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది ప్రజా పాలన అంటూ రేవంత్ చెబుతున్నా.. వాస్తవానికి ఇప్పుడు రాష్ట్రంలో పగ, ప్రతీకారాల పాలనే కొనసాగుతోందని వాపోయారు. తమ పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు వేధిస్తున్నారనీ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన ద్వారా ఇప్పటి వరకూ 3.50 లక్షల దరఖాస్తులు అందాయనీ, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారో చెప్పాలని కోరారు. దానిపై ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రం దివాళా తీసిందంటూ స్వయంగా ముఖ్యమంత్రే చెప్పటం శోచనీయమని విమర్శించారు. ఆయన మాటల వల్ల రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్నదనీ, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను పెట్టేందుకు ఆలోచిస్తున్నారని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం తమ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తే, వాటి సంఖ్యను కుదిస్తామంటూ చెప్పటం ఎంతవరకు కరెక్టని ప్రశ్నించారు. వయసులో పెద్దవారైన మాజీ సీఎం కేసీఆర్‌నుద్దేశించి రేవంత్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆయన వాడుతున్న భాష తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. మరోవైపు పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకమంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొనగా.. అందుకు విరుద్ధంగా సీఎం రేవంత్ ఎడాపెడా నేతలను ఆ పార్టీలో చేర్చుకుంటున్నారని హరీశ్ గుర్తు చేశారు. తమ పార్టీలో రేవంత్ చేరబోతున్నారంటూ బీజేపీ ఎంపీ అర్వింద్, ఆ పార్టీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి పలుమార్లు చెప్పారనీ, అయినా వారి వ్యాఖ్యలను సీఎం ఖండించటం లేదని అన్నారు. ఇందులో అంతర్యమేంటని ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ క్యాబినెట్‌లో ఒక్క మైనారిటీ లేరనీ, ఆ రకంగా ఆ పార్టీ వారికి ద్రోహం చేసిందని విమర్శించారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశముందని హరీశ్ అభిప్రాయపడ్డారు. అప్పుడు తమ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కవిత అరెస్టుకు ముందు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యా యంటూ కాంగ్రెస్ ఆరోపించిందని అన్నారు. మరిప్పుడు ఆమె అరెస్టు అయ్యింది కదా..? అని ప్రశ్నించారు. తమ పదేండ్ల పాలనలో చెప్పిన వాటితోపాటు చెప్పని అనేక అంశాలను అమలు చేసి చూపించామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ త్వరలోనే అసెంబ్లీకి వస్తారనీ, ప్రధాన ప్రతిపక్ష నేత పాత్రను సమర్థవంతంగా పోషించటం ద్వారా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు, సలహాలనిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ, లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీకి, కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

తీర్పునకు లోబడే గ్రూప్-1 పోస్టులుండాలి -హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్టీ రిజర్వేషన్లను ఆరు నుంచి పది శాతానికి పెంచిన జీవోతోపాటు గ్రూపు వన్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా జరపబోయే నియామకాలు తామిచ్చే తీర్పునకు లోబడే ఉండాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నుంచి పది శాతానికి ఎస్టీ రిజర్వేషన్లను పెంపుదల చేస్తూ 2022లో జారీ చేసిన జీవో 22కు అనుగుణంగా గత నెల గ్రూప్-1 పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పి.శ్యాంసుందర్‌రెడ్డితోపాటు మరొకరు హైకోర్టును ఆశ్రయించారు.



దీనిపై ఇటీవల న్యాయమూర్తులు జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ నామవరపు రాజేశ్వరరావుతో కూడిన డివిజన్ బెంచ్ విచారించి, ప్రభుత్వ జీవోపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత ఫిబ్రవరిలో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ నియామకంపై దాఖలైన కేసులో ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన, న్యాయ, గిరిజన సంక్షేమ శాఖల ముఖ్యకార్యదర్శులతోపాటు టీఎస్‌పీఎస్సీకి నోటీసులు జారీ చేసింది.



టీఎస్ సెట్ నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 14 నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల లెక్చరర్ల ఉద్యోగాల అర్హత పరీక్ష టీఎస్ సెట్ 2024కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. శనివారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రంలోని టీఎస్ సెట్ కార్యాలయంలో నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ. రవిందర్‌యాదవ్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయ వీసీ ప్రొ.ఎస్.మల్లేశ్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్, సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 28, 29, 30, 31వ తేదీల్లో 29 సబ్జెక్ట్‌లలో సెట్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఈనెల 14వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించనున్నట్టు వెల్లడించారు. తెలంగాణ ఉమ్మడి 10 జిల్లా కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు సెంటర్స్‌ను ఎత్తేశారు.గతంలో మాదిరిగానే పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ట్రాన్స్‌జెండర్స్‌కు రూ.1000, బీసీలకు రూ.1500, ఓసీలకు రూ.2000గా నిర్ణయించారు. ఆసక్తి గల వారు జులై 2వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అపరాధ రుసుముతో జులై 26వ తేదీ వరకు సమయం ఉంటుంది. ఆగస్టు 20 తేదీ నుంచి వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. 2023లో నిర్వహించిన టీఎస్ సెట్‌కు 33,866 మంది దరఖాస్తులు చేసుకోగా, 2,278 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

ఊరుగొండలో అమానుష సంఘటన

- పొత్తిళ్ల శిశువును ప్రాణంతోనే మట్టిలో పూడ్చివేత
- లారీ డ్రైవర్ చొరవతో ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ-దామెర

హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుకొండలో అమానుష సంఘటన వెలుగుజూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 163 జాతీయ రహదారి పక్కన అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన కొద్దిపాటి మట్టిలో గుర్తుతెలియని వ్యక్తులు పూడ్చిపెట్టారు. అటుగా వెళ్లిన లారీ డ్రైవర్ గమనించి స్థానికులకు చెప్పగా.. వారు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కొంక అశోక్, హోంగార్డు కుమారస్వామి ఘటన స్థలానికి వెళ్లారు. అప్పటికే లారీ డ్రైవర్ శిశువుని మట్టిలో నుంచి తీసి ఒక వస్త్రంలో పడుకోబెట్టాడు. ఎస్ఐ శిశువును తన వాహనంలోనే దగ్గరలో ఉన్న ఎస్ఎస్ఆర్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు శిశువు ఆరోగ్యం గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి శిశువును కాపాడిన లారీ డ్రైవర్‌ను, ఎస్ఐని, హోంగార్డును సీఐ అభినందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కాంగ్రెస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్రంలో అధికారం చేపడితేనే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేచీ పెడుతున్నదని ఆరోపించారు. అప్పుడు 420 హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఒక్క హామీ అమలు చేయలేక పోతున్నదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టో తో అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. లోకసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

నార్మలైజేషన్ లేకుండా టెట్ నిర్వహించాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 20 నుంచి ఆన్‌లైన్ విధానంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. నార్మలైజేషన్ లేకుండా టెట్ రాతపరీక్షలను నిర్వహించాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టెట్ మార్కుల విధానంలో గతంలో ఉన్నట్టుగా ఒకే విధానాన్ని అనుసరించాలనీ, ఆన్‌లైన్ విధానం పేరుతో నార్మలైజేషన్ చేస్తే మార్కుల విధానంలో భారీ వ్యత్యాసాలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. చాలా రాష్ట్రాల్లో

ఈ విధానం వల్ల అభ్యర్థులు నష్టపోయారని తెలిపారు. కావున ఆన్‌లైన్ విధానంలో టెట్ నిర్వహించి ఫలితాలను పారదర్శకంగా ప్రకటించాలని కోరారు. స్థానిక జిల్లాల వారీగా అందరికీ ఒకేసారి పరీక్షలను నిర్వహించాలని సూచించారు.

ఆదిలాబాద్‌పై హస్తం గురి..!

- బరిలో ఆదివాసీ హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణ
- పార్టీ అగ్రనేతల ప్రత్యేక దృష్టి
- లోక్‌సభ పరిధిలో రెండు సార్లు సీఎం పర్యటన
- కాంగ్రెస్ అభ్యర్థికే వామపక్షాల మద్దతు : నేడు నిర్మల్‌కు రాహుల్‌గాంధీ
- భారీ జన సమీకరణకు నేతల ప్లాన్

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా హస్తం పార్టీ పావులు కదుపుతోంది. విజయమే లక్ష్యంగా పార్టీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఉపాధ్యాయురాలు, ఆదివాసీ గిరిజనుల హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణను బరిలో దింపగా.. లోక్‌సభ పరిధిలో విస్తృతం ప్రచారం చేపడుతూ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్న ఆ పార్టీ నేతలు మరింత పటిష్ట కార్యాచరణ రూపొందించారు.

ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌లో బహిరంగ సభల్లో పాల్గొని శ్రేణుల్లో ఉత్సాహం నింపగా.. సీఎం వచ్చిన మూడ్రోజులకే ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్మల్‌కు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోపక్క ఈ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించడం అదనపు బలం చేకూరనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఏండ్లుగా దూరమైన ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఈసారి చేజిక్కించుకోవాలని ఆరాటపడుతోంది. చివరిసారిగా 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అనంతరం జరిగిన వరుస ఎన్నికల్లో పరాజయం పాలైంది. ఈసారి ఉపాధ్యాయురాలు, ఆదివాసీ గిరిజనుల హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణకు టికెట్ కేటాయించింది. టికెట్ కోసం పలువురు పోటీపడినా..ఉద్యమకారిణిగా ప్రజల్లో మంచి అభిప్రాయం ఉన్న సుగుణ వైపే పార్టీ అధిష్టానం మొగ్గు చూపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

కాంగ్రెస్ అభ్యర్థికే వామపక్షాల మద్దతు..!

ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న వామపక్ష పార్టీలు స్థానికంగానూ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీపీఐ(ఎం), సీపీఐ రెండ్రోల కిందట ఆదిలాబాద్‌లో పార్లమెంట్ స్థాయి సమావేశాలు నిర్వహించి అభ్యర్థి ఆత్రం సుగుణ సమక్షంలోనే సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అభ్యర్థి తరఫున వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని నిర్ణయించాయి. వామపక్షాల మద్దతు అభ్యర్థికి మరింత అదనపు బలం చేకూరుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా ఆదివాసీ గిరిజన సంఘం సైతం ఆత్రం సుగుణకు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఆదివాసీల హక్కుల కోసం, చట్టాల పరిరక్షణ కోసం ఆమె పోరాటాలు నిర్వహించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ సంఘం నేతలు చెబుతున్నారు.

అగ్రనేతల పర్యటనతో ప్రాధాన్యం..!

రాష్ట్రంలో బీజేపీ సాధించిన ఎనిమిది అసెంబ్లీ సీట్లలో నాలుగు ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలోనే ఉండటంతో కాంగ్రెస్ ఈ సీటుపై ప్రత్యేక దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ పరిధిలో రెండు సార్లు పర్యటించడం.. ఇన్‌చార్జి మంత్రి సీతక్క స్థానికంగానే ఉంటూ వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారీ బహిరంగ సభలో పాల్గొనడం ద్వారా విజయంపై మరింత పట్టుసాధించేందుకు ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ జన సమీకరణ చేపట్టాలని నేతలు నిర్ణయించారు. మరోపక్క ఆయా నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ కీలక నేతలు ఇంద్రకరణ్‌రెడ్డి, కోనేరు కోనప్ప, విఠల్‌రెడ్డి, వేణుగోపాలచారి, పురాణం సతీష్, ఎంపీ వెంకటేష్ నేతతో పాటు పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హస్తం గూటికి చేరడం పార్టీకి అదనపు బలం చేకూరనుందనే ప్రచారం జరుగు తోంది. లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్‌కు ఒకే ఎమ్మెల్యే ఉన్నా.. నియోజకవర్గాల్లో కీలక నేతల చేరికతోపాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉండటంతో గెలుపుపై నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రిజర్వేషన్ల పట్ల బీజేపీది మొసలి కన్నీరు

- బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఓట్లడిగే హక్కు లేదు : కిషన్‌రెడ్డి, బండికి మంత్రి పొన్నం బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రిజర్వేషన్ల పట్ల బీజేపీ మొసలి కన్నీరు కారుస్తోందంటూ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈ మేరకు శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వుండే బీజేపీకి బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఓట్లడిగే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 1986లో రాజీవ్ గాంధీ, వీపీ సింగ్ ఆధ్వర్యంలో మురళీధర్ రావు కమిషన్ ఈబీసీ రిజర్వేషన్ల అమలుకి సంబంధించిన విషయంలో వాటిని రద్దు చేసేందుకు కుట్ర చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మండల కమిషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంటే బీజేపీ దేశ వ్యాప్తంగా కమండల యాత్ర చేపట్టి మండల కమిషన్ అమలును వ్యతిరేకించింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్ రహిత భారతదేశాన్ని చేస్తామని అనేక సందర్భాల్లో చెప్పిన మాట వాస్తవం కాదా...? అని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కుల గణన సర్వే జరపాలనీ, ఎవరికెంతో - వారికంత అనే నినాదమిస్తే.. దానికి భిన్నంగా



ప్రభుత్వం తరుపున కుల గణన సర్వేకి సుప్రీం కోర్టులో అఫిడవిట్ ఇచ్చిన మాట వాస్తవం కాదా...? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు పెంచిన బీహార్ ప్రభుత్వాన్ని 60 రోజుల్లోనే కూల దోసింది బీజేపీ ప్రభుత్వం కాదా..? అని గుర్తు చేశారు. బీహార్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీలకు 50 నుంచి 65 శాతానికి రిజర్వేషన్లు పెంచిందని గుర్తు చేశారు.

దీన్ని తట్టుకోలేక జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్ ,వామపక్షాల ప్రభుత్వాన్ని కూల్చి అస్థిరపర్చలేదా? అని ప్రశ్నించారు. తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమానత్వం కోరుకునే వాళ్ళంతా నక్సలైట్లు అంటున్నారు కదా?.. అంటే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు సమానత్వం కోరుకుంటే నక్సలైట్లు అవుతారా...? ఇది రాజ్యాంగంపై దాడి కాదా ? అని ప్రశ్నించారు. సివిల్ సర్వీస్‌లకు సంబంధించి ఐదేండ్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాజ్యసభలో డాక్టర్ జాన్ బ్రిటాస్ అడిగిన ప్రశ్నకు ప్రధాన మంత్రి సమాధానంగా ఐదేండ్లలో సివిల్ సర్వీస్‌లలో ఓబీసీలకు 27 శాతం వాటా దక్కాల్సి ఉండగా, 15.92 శాతం, ఎస్సీలకు 15 శాతానికి 7.65 శాతం, ఎస్టీలకు 7.5శాతానికి 3.8శాతం మాత్రమే వాటా దక్కిందని పేర్కొన్నారు. మొత్తం 4,365కు గాను 1,195 మంది మాత్రమే బడుగు బలహీన వర్గాల బిడ్డలు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లలో ఉన్నారని తెలిపారు. ఈ అన్యాయానికి బాధ్యత బీజేపీది కాదా? అని ప్రశ్నించారు. 30 ఏండ్ల తర్వాత బీజేపీ పూర్తి మెజార్టీతో అధికారంలోకి వచ్చినప్పటికీ తిరిగి మళ్ళీ ఇస్ బార్ చార్ సౌ అని 400 స్థానాలు అడుగుతున్నారంటే 2/3 మెజారిటీ ద్వారా రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసి నియంతృత్వంగా కొనసాగించడానికి ఎలాంటి హిడెన్ ఎజెండా లేదని చెప్పగలరా ? అని ప్రశ్నించారు.

దేశ సంపదంతా ఎల్ఐసీ , బీఎస్ఎన్ఎల్ , విమానాశ్రయాలు, పోర్టులు , జాతీయ రహదారులు, అదానీ , అంబానీలకు అప్పగించి, గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ. 150 లక్షల కోట్ల అప్పు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది బీజేపీ కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ఊపర్ జై శ్రీరాం - అందర్ రిజర్వేషన్‌కు రాం రాం అంటున్నారని మర్శించారు.

పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రం పరిస్థితి

- జిల్లాలను తొలగిస్తే ప్రజా ఉద్యమం
- బతుకమ్మ చీరలతో నేతన్నలకు బతుకునిచ్చింది కేసీఆర్
- బకాయిలు చెల్లించి, ఉపాధి కల్పించాలి
- 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించండి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్/ కుత్బుల్లాపూర్

రాష్ట్రం పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందనిపిస్తోందని, ప్రభుత్వం జిల్లాలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. 33 జిల్లాలను యథావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. శనివారం సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో పర్యటించి బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అలాగే, బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్‌లోని షాపూర్‌నగర్‌లో రోడ్డుషోలో కేటీఆర్ ప్రసంగించారు. ప్రజలు పోరాటాలతో సాధించుకున్న జిల్లాల్లో సిరిసిల్ల ఒకటన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలను తొలగించేందుకు ప్రయత్నిస్తుందని, ఏ జిల్లాలను తొలగిస్తారు తేటతెల్లం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో నాలుగు మంచి మాటలు, స్వాంతన చేకూర్చే మాటలు చెబుతారని, ప్రజలు, ఇక్కడి ఎమ్మెల్యేగా తాను ఆశించానని కానీ సీఎం చిల్లర మాటలు తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరలతో నేతన్నలకు ఉపాధి కల్పించిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. బకాయిలు చెల్లించక, ఉపాధి లేక నేతన్నలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. మే 13న ప్రజలు వీటిపై తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, లీగల్‌సెల్ నాయకుడు ఆవునూరి రమాకాంత్‌రావు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ రోడ్డు షో..

లోక్‌సభ ఎన్నికలలో 10 నుంచి 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆరు నెలల నుంచి ఏడాదిలోగా తెలంగాణ రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని కుత్బుల్లాపూర్‌లోని షాపూర్‌నగర్ రోడ్డుషోలో కేటీఆర్ పునరుద్ఘాటించారు. బడే భాయ్ మోడీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అదే మాదిరి 2023లో చోటా భాయ్ రేవంత్‌రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్‌కు జోడెద్దుల్లా మంచిగా కలిసి పనిచేస్తున్నారని అభినందించారు. మూడో శక్తి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కుత్బుల్లాపూర్‌లో ఏ సమస్య లేకుండా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన ఇల్లందు

- జీఎం జాన్ ఆనంద్ వివరాలు వెల్లడి

నవతెలంగాణ-ఇల్లందు

ఏప్రిల్ నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించినట్టు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. 3.05 లక్షల టన్నులకుగాను 3.29 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 102 శాతం ఉత్పత్తి సాధించామన్నారు. అలాగే 1.05 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 2.00 లక్షల టన్నులు మొత్తం 3.47 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేశామన్నారు. ఏప్రిల్ నెలలో 28 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులకు, సూపర్‌వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వడగండ్ల వాన, గాలి బీభత్సం

- తడిసిన మొక్కజొన్న, వరి : రైతులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-ఇల్లందు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని కొమరారం, పోలారం పంచాయతీల్లో శనివారం అకస్మాత్తుగా వడగండ్ల వాన కురిసింది. ఆరబోసిన వరి, మొక్కజొన్న పంటలు వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వడగండ్ల వాన, గాలుల బీభత్సంతో బొంబాయి తండా, పులి తండాలలో బానోతు బద్రు, లాల్ సింగ్, బోడపట్ల సొందుల రేకుల కప్పులు లేచిపోయాయి. పోలారం గ్రామ పంచాయతీ శీతల తండా గ్రామంలో గాలి వానకు అజ్మీరా హరి రేకుల ఇల్లు కూలింది. పులియా తండాలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వారం పది రోజులుగా మొక్కజొన్న గింజలు, వరి ధాన్యాన్ని రోడ్లపై, కల్లాల్లో రైతులు ఆరబోసుకున్నారు. సుమారు 1000 క్వింటాళ్ల మొక్కజొన్న, ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. మామిడికాయలు నేలరాలాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి : ఎంపీటీసీ బిచ్చ

వర్షానికి తడిసిన మొక్కజొన్న, వరి పంట రైతులను ఆదుకోవాలని కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, పోలారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సరోజిని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు తక్షణం నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి పరిహారం ఇప్పించాలని కోరారు. ఇండ్లు ధ్వంసమైన బాధితులకు తగు నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్‌ను కోరారు.

నిప్పుల కొలిమి

- వరుసగా నాలుగో రోజు భానుడి ప్రతాపం
- 10 జిల్లాల్లో 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలుణ
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం నిప్పుల కొలిమిగా మారింది. గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లోని 20 మండలాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 7 గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత ఎక్కువవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతతో ఏర్పడిన అల్పపీడనంతో ఈనెల 6,7 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత
జగిత్యాల	అల్లిపూర్	46.8
కరీంనగర్	వీణవంక	46.8
నల్లగొండ	తెల్దేవారపల్లె	46.7
నారాయణపేట	ఉట్కూర్	46.4
నిజామాబాద్	జకోరాలో	46.4
మంచిర్యాల	నాస్‌పూర్	46.3
పెద్దపల్లి	తక్కళ్లపల్లి	46.1
కామారెడ్డి	ఏలుపుగొండ	45.9
జోగులాంబ	వడ్డపల్లిలో	45.9
సూర్యాపేట	మామిళ్లగూడెం	45.8
మహబూబ్‌నగర్	వడ్డేమాన్	45.8

టెట్‌పై విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం

- ఉపాధ్యాయ సంఘాల ఖండన
- ఎన్‌సీటీఈ వివరణను వెల్లడించని అధికారిపై చర్యలు తీసుకోవాలి
- యూఎస్‌పీసీ, జాక్టో డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) తీవ్రంగా ఖండించాయి. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ గతనెల ఎనిమిదో తేదీన ఎన్‌సీటీఈ పంపిన వివరణ లేఖను వెల్లడించలేదని విమర్శించాయి. ఉపాధ్యాయులందరూ టెట్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు యూఎస్‌పీసీ నాయకులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, యు పోచయ్య, జాక్టో నాయకులు జి సదానందం గౌడ్, ఎం పర్వత్‌రెడ్డి, ఎం రాధాకృష్ణ, కె కృష్ణుడు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్‌సీటీఈ నిబంధనలను పాటించాలని గత సెప్టెంబర్ 29న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులను నిలిపేశారని వారు తెలిపారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్‌సీటీఈ నుంచి వివరణ తీసుకోవాలంటూ ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించాయని గుర్తు చేశారు. దాని వల్ల ఫిబ్రవరి 14న ఎన్‌సీటీఈకి విద్యాశాఖ కమిషనర్ వివరణ కోరుతూ లేఖ రాశారని పేర్కొన్నారు. అది కూడా సమగ్రంగా రాయలేదని తెలిపారు. సందేహాలున్న అన్ని అంశాలనూ అందులో పేర్కొనలేదని పేర్కొన్నారు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ఇన్ సర్వీసు టీచర్లు టెట్‌కు దరఖాస్తు చేయాలా? లేదా?, చేస్తే ఏ కేటగిరీ టీచర్లు ఏ పేపర్‌కు దరఖాస్తు చేయాలనే మీమాంసతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురయ్యారని తెలిపారు. టెట్‌కు దరఖాస్తు గడువు గతనెల 10వ తేదీ కావడంతో ఈలోగా వివరణ ఉత్తర్వులు రాకపోవటం వల్ల గడువును పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయని పేర్కొన్నారు. దీంతో ఆ గడువును గతనెల 20వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. వివరణ రాలేదని భావించి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు టెట్‌కు దరఖాస్తు చేశారని వివరించారు.ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదనీ, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే పదోన్నతులకు టెట్ అవసరమంటూ గతనెల ఎనిమిదో తేదీన ఎన్‌సీటీఈ స్పష్టం చేసిందని వారు తెలిపారు. అదేరోజు ఎన్‌సీటీఈ అండర్ సెక్రటరీ రవీంద్ర సింగ్ కమిషనర్ శ్రీదేవసేన పేరుతో లేఖను మెయిల్ ద్వారా పంపారని ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శి స్పష్టం చేశారని వివరించారు.అయితే ఉపాధ్యాయ సంఘాలు పదే పదే అడిగినప్పటికీ కమిషనర్ వివరణ రాలేదన్నారని పేర్కొన్నారు. కనీసం వివరణ కోసం రాసిన లేఖనూ ఇవ్వలేదని తెలిపారు. ఢిల్లీ వెళ్నామని చెప్పినప్పటికీ లేఖ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ, జాక్టో ప్రతినిధులు శుక్రవారం ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శితో సమావేశమైన సమయంలో కమిషనర్ రాసిన లేఖ విషయం ప్రస్తావించగా గతనెల ఎనిమిదో తేదీనే వివరణ ఇచ్చామంటూ కాపీని అందజేయడంతో విస్తుపోవడం తమ వంతైందని తెలిపారు.

వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతోపాటు అందరినీ టెట్‌కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయులు వృధా చేయించారని పాఠశాల విద్యా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్‌సీటీఈ నుంచి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

లక్ష్మీబాయి మృతి పట్ల సీఎం రేవంత్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మీ బాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. వారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సీఎంతో పాటు మంత్రులు, పొన్నం ప్రభాకర్ సీతక్క సంతాపాన్నీ, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అసహనం మాటున...

- హిందువుల్లో విష బీజాలు నాటేందుకు ప్రయత్నం
- ద్వేషపూరిత వీడియోలతో ప్రచారం ● 'ఓట్ జిహాద్'కు వక్రభాష్యం

ముస్లింలే లక్ష్యంగా మోడీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో విజయావకాశాలు సన్నగిల్లుతుండడంతో కమలదళంలో అసహనం పెరుగుతోంది. మతాల మధ్య చిచ్చు పెట్టి ఎలాగైనా ఓట్లు దండుకోవాలన్న ఆలోచన వారిలో మొదలైంది. ముస్లిం మైనారిటీలపై విషం చిమ్ముతూ మెజారిటీ వర్గీయుల ఓట్లను తనకు అనుకూలంగా సంఘటిత పరిచేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీని కూడా ఈ ఉచ్చులోకి లాగి దానిపై అసత్య ఆరోపణలు చేసేందుకు కమలనాథులు వెనుకాడడం లేదు.

ఈ వారం ప్రారంభంలో ప్రధాని మోడీ తన స్వరాష్ట్రమైన గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశాన్ని హస్తగతం చేసుకునేందుకు ముస్లింలతో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. 'ఓట్ జిహాద్ చేయాలని ముస్లింలను ప్రతిపక్ష ఇండియా కూటమి కోరుతోంది. ఇప్పటి వరకూ మనం లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ గురించే విన్నాము. ఇది కొత్త పదం' అంటూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే ప్రయత్నం చేశారు. జిహాద్ అంటే అర్థమేమిటో, దానిని ఎవరిపై ప్రయోగిస్తారో ప్రజలకు తెలుసునని చెప్పారు.

ముస్లింలలో భయాందోళనలు

దేశంలో మరో రెండు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల మూడో దశ పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ప్రధాని మోడీ తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇటీవలి కాలం వరకూ బీజేపీకి మద్దతు తెలిపిన ముస్లింలు కూడా ఇప్పుడు



వెనకడుగు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మోడీ వ్యాఖ్యలు దేశంలోని ముస్లింలపై భౌతిక దాడులను ప్రేరేపిస్తాయని ముస్లింలు భయాందోళనలు చెందుతున్నారు.

విష బీజాలు నాటేందుకే...

ప్రధాని మాటలు దేశంలోని 20 కోట్ల మంది ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నాయని విమర్శకులు, ప్రతిపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని వ్యాఖ్యలు భారత్‌ను ఇబ్బంది పెడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం కూడా మోడీ ముస్లింలను ఉద్దేశించి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణించారు. వారు అధిక సంతతిని కలిగి ఉంటారని ఎద్దేవా చేశారు. ముస్లింలు ఎక్కువ మంది సంతానాన్ని కంటారని, హిందూ జనాభాను అధిగమించడమే వారి అంతిమ లక్ష్యమని చెప్పడం ద్వారా మెజారిటీ వర్గమైన హిందువుల్లో విష బీజాలు నాటడమే ప్రధాని ఉద్దేశంగా కన్పిస్తోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

దుమారం రేపిన వీడియో

మోడీ వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నుండే కాకుండా పౌర సమాజం నుండి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మోడీ విద్వేషపూరిత ప్రసంగంపై చర్యలు తీసుకోవాలని సుమారు 20 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. తన వ్యాఖ్యలపై దుమారం రేగుతున్న ప్పటికీ మోడీ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. హిందూ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్, ముస్లింలు కలిసి కుట్ర పన్నాయని ఆరోపించారు. మరోవైపు గత నెల 30న బీజేపీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యానిమేటెడ్ ప్రచార వీడియోను ప్రదర్శించింది. భారతదేశంపై దాడి చేసి సంపదను దోచుకోవడానికి ముస్లింలు వచ్చారని, ఆ సమయంలో మోడీ వచ్చి దేశాన్ని కాపాడారని ఆ వీడియోలో చూపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే హిందూ సంపదను, ఆస్తులను ముస్లింలకు పంచుతుందని మోడీ చేసిన వ్యాఖ్యను కూడా ఈ వీడియోలో చూపారు. దీనిపై దేశంలో రాజకీయ దుమారం రేగింది. వీడియోపై ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దానిని ఆ తర్వాత తొలగించారు. అయితే మోడీపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని మోడీ కించపరిచారని, ప్రధాని నోటి నుండి అలాంటి మాటలు రాకూడదని రాజ్యసభలో ప్రతిపక్ష నేత ప్రమోద్ తివారీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఎన్నికల కమిషన్ నిద్ర పోతోందని ఆయన చెప్పారు. మోడీ అభ్యర్థిత్వంపై అనర్హత వేటు వేయాలని, ప్రచారం నిర్వహించకుండా ఆయనను నిషేధించాలని డిమాండ్ చేశారు.

మోడీ విద్వేష వ్యాఖ్యల కారణంగా ముస్లింలు హింసకు గురయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు అభిప్రాయపడ్డారు. దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు మద్దతు ఇస్తున్న కారణంగా హిందూత్వ శక్తులు పెట్రేగిపోయే అవకాశం ఉన్నదని, తాము ఏమి చేసినా రక్షణ ఉంటుందని వారు భావిస్తారని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం డైరెక్టర్ ఇర్ఫాన్ ఇంజనీర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ప్రసంగాలను పరిశీలించాల్సిన ఎన్నికల సంఘం చేష్టలుడిగి చూస్తోందని ఆయన చెప్పారు.

'ఓట్ జిహాద్'పై రగడ

సమాజ్‌వాదీ పార్టీ స్థానిక నేత మరియా ఆలం ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఓట్ల జిహాద్ చేపట్టాలని, అదొక్కటే జిహాద్ అని, దాని ద్వారానే మోడీని అధికారం నుండి దింపేయగలమని ముస్లింలకు పిలుపునిచ్చారు. ఆలం తన ప్రసంగంలో జిహాద్ అనే పదాన్ని ఉపయోగించడంపై మోడీ మండిపడ్డారు. దీంతో ఆలం వివరణ ఇచ్చారు. జిహాద్ అంటే అరబ్ భాషలో ఆందోళన అని అర్థమని ఆమె చెప్పారు. అయినా మోడీ వాగ్బాణాలు సంధిస్తూనే ఉన్నారు. ఓట్ జిహాద్ పిలుపు దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన తెలిపారు.

పర్యటనలతో మోడీ బిజీబిజీ

- 2023లో రాష్ట్రాలకు 162... విదేశాలకు 14 ట్రిప్పులు
- మణిపూర్ వైపు మాత్రం కన్నెత్తి చూడని ప్రధాని

న్యూఢిల్లీ: సున్నితమైన సరిహద్దు రాష్ట్రం మణిపూర్‌లో హింస ప్రారంభమై సంవత్సరం గడిచింది. జాతి ఘర్షణలతో, మహిళలపై లైంగికదాడులు, దాష్టీకాలతో అట్టుడికిపోయిన ఆ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ కనీసం ఒక్కసారి కూడా పర్యటించలేదు. కానీ గత సంవత్సరం వివిధ రాష్ట్రాలను అధికార, అనధికార పర్యటనలతో 162 సార్లు చుట్టివచ్చారు. మణిపూర్ తగలబడుతున్న సమయంలోనే 14 విదేశీ పర్యటనలకూ వెళ్లి వచ్చారు. మణిపూర్ హింసలో 230 మంది ప్రాణాలు కోల్పోయినా, 60 వేల మంది నిరాశ్రయులైనా ఆయన మనసు మాత్రం కరగలేదు.

మణిపూర్ ప్రస్తుతం బీజేపీ పాలనలో ఉంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పదవిలో కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఎన్నో దారుణాలు జరుగుతున్నప్పటికీ ఆయనపై కానీ, ఇతర మంత్రులపై కానీ ఎలాంటి చర్యలు లేవు. మణిపూర్‌లో ప్రధాని కాలు పెట్టకపోవడాన్ని ప్రతిపక్షాలు ఎప్పటి నుంచో ప్రశ్నిస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత సంవత్సరం ఆ రాష్ట్రంలో పర్యటించారు. ఆయన తన భారత్ జోడో యాత్రను ఈ ఏడాది మణిపూర్ నుండే ప్రారంభించారు.

2023 మే నుండి ఈ సంవత్సరం ఏప్రిల్ వరకూ ప్రధాని మోడీ అత్యధికంగా 24 సార్లు రాజస్థాన్‌లో పర్యటించారు. మధ్యప్రదేశ్‌కు 22 సార్లు వెళ్లారు. ఈ రెండు రాష్ట్రాల శాసనసభలకు గత సంవత్సరం నవంబరులో ఎన్నికలు జరిగాయి. ఆ రాష్ట్రాల్లో బీజేపీ తరఫున ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మణిపూర్‌లో హింస మొదలైనప్పుడు మోడీ కర్నాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. గత సంవత్సర కాలంలోనే ఆయన ఎనిమిది సార్లు కర్నాటకలో పర్యటించారు. స్వరాష్ట్రమైన గుజరాత్‌కు 10 సార్లు, ఉత్తరప్రదేశ్‌కు 17 సార్లు వెళ్లారు.

ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఈశాన్య ప్రాంతంలోని అసోం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించిన మోడీ మణిపూర్ వైపు మాత్రం కన్నెత్తి చూడలేదు. అసోంకు మూడు సార్లు, త్రిపుర, అరుణాచల్‌కు ఒక్కోసారి వెళ్లారు. గత నవంబరు ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగ్గా మిజోరం మినహా మిగిలిన రాష్ట్రాలన్నింటికీ మోడీ వెళ్లారు. మణిపూర్‌కు మిజోరం పొరుగునే ఉంది. మణిపూర్ హింస కారణంగా నిరాశ్రయులైన కుకీ-జో తెగకు చెందిన అనేక మంది మిజోరంలోనే తలదాచుకుంటున్నారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలను అటుంచితే 2023 మే నుండి మోడీ 14 అంతర్జాతీయ పర్యటనలు జరిపారు. హిందూ దేవాలయాన్ని ప్రారంభించేందుకు యూఏఈలో జరిపిన పర్యటన కూడా వీటిలో ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

టార్గెట్ యోగి

సవాలుగా తీసుకున్నది. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చే అవకాశం కోసం బీజేపీ ఎదురు చూస్తున్న ఈ తరుణంలో యూపీ రాష్ట్రం బీజేపీకి కీలకంగా మారింది.

రాష్ట్రంలో అత్యధికంగా 80 పార్లమెంటరీ స్థానాలు ఉన్నందున యూపీ చాలా కీలకమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 1996 నుంచి యూపీ ఎప్పుడూ బీజేపీ ఆధిపత్య జాతీయ పాత్రను పోషించడంలో కీలకంగా ఉన్నదని గుర్తు చేస్తున్నారు. 2014లో 72 సీట్లతో, 2019లో 62 స్థానాలతో మోడీ వరుసగా రెండు సార్లు అధికారాన్ని చేపట్టటంలో ప్రధాన భూమిక పోషించిందని చెప్తున్నారు. అయితే, ఈ రాష్ట్ర సీఎం యోగికి, ప్రధాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ల మధ్య పొసగటం లేదనీ, కేంద్రంలో ఉన్న మోడీ-షా ద్వయం యోగిని అన్ని విషయాల్లో నియంత్రిస్తున్నదని బీజేపీలోనే తీవ్ర చర్చ నడుస్తున్నది. ఇందుకు కొన్ని ఘటనలను, చర్యలను వారు ఉదహరిస్తున్నారు.

'యోగి వర్సెస్ మోడీ-షా'

యూపీకి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత.. ఆయన ముఖ్యమంత్రిగా పదవీకాలం కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని వ్యూహాత్మక ఎదురుదెబ్బలను ఎదుర్కొన్నదని విశ్లేషకులు అంటున్నారు. ఆదిత్యనాథ్‌ను ఇరుకున పెట్టేందుకు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను నియమించారని చెప్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి అధికారుల నియామకాలు వంటి చిన్న రోజువారీ నిర్ణయాలను కూడా మోడీ నేరుగా నియంత్రించారని వివరిస్తున్నారు. యూపీలో మోడీ విధేయులు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారనేది లక్నో వర్గాల్లో చర్చనీయాంశమైంది. చివరకు రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ నియామకంలో తనకు ఇష్టమైన వ్యక్తిని తీసుకురావటానికి యోగి గట్టిగా శ్రమించాల్సి వచ్చింది కూడా. అధికారి పదవీకాలం ముగిసిన తర్వాత.. యోగి ఇష్టపడే బ్యూరోక్రాట్‌లలో ఎవరూ మళ్లీ ఎలివేట్ కాలేదు. యూపీకి నలుగురు తాత్కాలిక డీజీపీలు



ఉన్నారు. వారిలో ఎవరికీ అధికారికంగా శాశ్వత చార్జ్ ఇవ్వడంగానీ, సమర్థవంతంగా పని చేయటానికి గానీ అనుమతించబడలేదు. యూపీ ముఖ్యమంత్రిని అదుపులో ఉంచుతున్న 'కేంద్రం' అగ్నికి ఆజ్యం పోస్తూ ప్రస్తుత డీజీపీ కూడా ఉన్నారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తున్నది.

అదే తరహాలో ప్రధాన కార్యదర్శి పదవిపైనా ప్రభావం చూపుతున్నది. యూపీ రాష్ట్ర బ్యూరోక్రసీ సరైన స్థితిలో లేకపోవటమే దీనికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. యోగి మద్దతుదారులలో చాలా మంది దీనిని యోగి, తమపై వ్యక్తిగత అవమానంగా భావిస్తున్నారు. యోగి ప్రత్యర్థి శివ ప్రతాప్ శుక్లాను యూపీ రాష్ట్ర మంత్రివర్గంలో నియమించటం కూడా ఆయనకు మరింత ఇబ్బంది కలిగించేందుకు మోడీ-షా చేస్తున్న ప్రయత్నాలుగా అనుకుంటున్నారు. ఇంతలో, యోగికి దగ్గరి వ్యక్తి అయిన సూర్య ప్రతాప్ షాహి వంటి వారిని మంత్రివర్గం నుంచి, బీజేపీలో పదవుల నుంచి తొలగించారు.

యోగిని అడ్డుకోవటం కోసమే..

ఇదంతా జరిగింది యోగిని అడ్డుకోవటం కోసమేనని ఆయన మద్దతుదారులు నమ్ముతున్నారు. 2022లో ముఖ్యమంత్రిగా రెండోసారి రాష్ట్ర ఎన్నికల్లో గెలిచిన తర్వాత, యోగి తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు. అయినప్పటికీ, యోగికి వ్యతిరేకంగా.. సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ(ఎస్బీఎస్పీ) చీఫ్ ఓం ప్రకాశ్ రాజ్‌భర్, మాజీ ఘోసీ ఎమ్మెల్యే దారా సింగ్ చౌహాన్‌లను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. చౌహాన్ ఎస్పీ నుంచి ఫిరాయించిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో ఓడిపోయారు. అయితే, ఎన్నికల్లో ఓడిపోవటమనేది ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య తన ప్రభావాన్ని కోల్పోకుండా నిరోధించలేదనీ, ఎందుకంటే ఇందుకు మోడీ, షా నుండి మద్దతు ఉన్నదని యోగి మద్దతుదారులు నమ్ముతున్నారు.

'యూపీలో గుజరాత్ కంపెనీలకు కాంట్రాక్టులు'

రాష్ట్రాల మధ్య సహకార యుద్ధాల నడుమ.. అమూల్ (గుజరాత్ నుంచి) కర్నాటక, తమిళనాడులోకి పంపబడటం గురించి చాలా ఎక్కువ ప్రచారం జరిగింది. ఆ సమయంలో ఇది యూపీ రాష్ట్ర పాలక సహకార సంస్థలలో గణనీయమైన కోపాన్ని సృష్టించింది. అయితే అది జాతీయ స్థాయిలో వార్తల్లోకి రాలేదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. గుజరాత్‌కు చెందిన కంపెనీల గణనీయమైన లాబీ యూపీ ప్రభుత్వ కాంట్రాక్టులను పొందుతున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. దీనిపై బీజేపీ సవాలు చేయలేదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. లక్నో విమానాశ్రయం నుంచి చమురు సరఫరా, రహదారుల వరకు, అన్ని కాంట్రాక్టులు రాష్ట్రానికి వెలుపల ఉన్న ముద్రను కలిగి ఉన్నట్టు కనిపిస్తుందని చెప్తున్నారు.

మోడీపై ప్రజల్లో అసంతృప్తి

యోగి నెట్‌వర్క్ సంఘ్‌కు భిన్నంగా, ఆయన నియంత్రణలో ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. అయితే, ఆయన ప్రభుత్వంపై కూడా ప్రతిపక్షాలు అనేక ఆరోపణలను చేస్తున్నాయని గుర్తు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో యోగికి మోడీ నుంచి నిరంతర ఒత్తిడి ఉన్నదని అంటున్నారు. కీలకమైన యూపీతో సహా పలు రాష్ట్రాల్లో మోడీకి మూడోసారి అధికారం దక్కే అవకాశంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మొదటి దశ 2019లో 62.76 శాతం ఓటింగ్ శాతం నుంచి 2024లో పశ్చిమ యూపీలో 54.85 శాతానికి పడిపోయిందని స్థానిక విశ్లేషకులు చెప్తున్నారు.

'అమిత్ షా ప్రయోజనాల కోసం యోగి బలి'

కేవలం యోగి మద్దతుదారులే కాకుండా.. ఆరెస్సెస్ క్యాడర్‌లోని ఒక వర్గం కూడా మోడీ-షా నియంత్రణ ఒత్తిడిని అనుభవిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. మోడీ-షా ద్వయం, ప్రతిపక్ష నాయకులను అక్కున చేర్చుకోవటం, అద్వానీ, జోషి మొదలైన బీజేపీ పాత తరం నాయకులను తొలగించటం ద్వారా కాషాయ శ్రేణులలో భిన్నమైన అసమ్మతిని సృష్టించారని చెప్తున్నారు. మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రయోజనాల కోసం యోగిని బలిచేయవచ్చని ఆయన(యోగి) మద్దతుదారులు తమకు బాగా తెలుసునని అంటున్నారు. మొత్తానికి, మహారాష్ట్ర (48 మంది ఎంపీలు), యూపీ (80) రెండు ముఖ్యమైన రాష్ట్రాలు. కానీ ఇప్పుడు ఇవి మోడీ విధానాలకు, నినాదాలకు వ్యతిరేకంగా మారాయనీ, బీజేపీ పార్టీలోని వారే మోడీ-షా ద్వయం నియంతృత్వాన్ని సహించలేకపోతున్నారని విశ్లేషకులు చెప్తున్నారు. మోడీ తర్వాత ప్రధాని అభ్యర్థిగా కానీ, నెంబర్ 2గా గాని చలామణి కావాలన్నదే అమిత్ షా ఆకాంక్ష అనీ, అలాంటి తరుణంలో ఏకంగా మోడీకే సవాలు విసిరే నాయకుడిగా అతిపెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న యోగి ఎదుగుతాడేమోనన్న భయం మోడీ-షా ద్వయంలో స్పష్టంగా కనిపిస్తున్నదని స్వంత పార్టీ నాయకులే అనుకోవటం గమనార్హం.



రాజ్యాంగంపై బీజేపీ కుట్రలు సాగనివ్వం

- రిజర్వేషన్లతోనే సమానత్వం
- మందకృష్ణ, మోత్కుపల్లి ఎక్కడికి పోయారు?
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలి : రాజ్యాంగ పరిరక్షణ దీక్షలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగంపై బీజేపీ కుట్రలు సాగనివ్వబోమని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే, ఎస్సీ, ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు ఉంటాయని వారు తెలిపారు. రిజర్వేషన్లను రక్షించుకునేందుకు ఆయా వర్గాలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తుంటే మందకృష్ణ, మోత్కుపల్లి నర్సింహులు ఎక్కడిపోయారని ప్రశ్నించారు. దాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు ప్రీతమ్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ దీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనం భారీగా తరలివచ్చారు. బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని ప్రీతమ్ ఈ సందర్భంగా విమర్శించారు. ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వారికి నిమ్మసర మిచ్చి దీక్షను విరమింపజేశారు. ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో కులగణన చేస్తామంటూ రాహుల్‌గాంధీ బహిరంగంగా ప్రకటించారని గుర్తు చేశారు. బీజేపీ దాని గురించి మాట్లాడం లేదని విమర్శించారు.దేశంలో అసమానతలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదన్నారు. అందుకోసం రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ రోహిత్ వేముల ఆత్మహత్య కేసును ముగించడం సరైందికాదన్నారు. కుల వివక్షతతోనే రోహిత్ చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంతాచారి తల్లిని కూడా కేసీఆర్ అవమానిచ్చారని గుర్తు చేశారు. అందువల్ల బడుగు, బలహీన వర్గాలు ఐక్యం కావాల్సిన అవసరముందన్నారు. మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ ఈసారి బీజేపీకి 400 సీట్లు వస్తే ఇష్టమెచ్చినట్టుగా రాజ్యాంగాన్ని మార్చేస్తుందని హెచ్చరించారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ కుట్రలను సీఎం రేవంత్‌రెడ్డి ఛేధించారనీ, అందుకే మోడీకి భయం పట్టుకుందన్నారు. మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగంపై కుట్ర జరుగుతుంటే, మందకృష్ణ, మోత్కుపల్లి నర్సింహులు ఎక్కడిపోయారని ప్రశ్నించారు. ఈ దీక్షలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జెల కాంతం, కాంగ్రెస్ నేత సతీష్ మాదిగ, మానవతారాయ్, ఆరేపల్లి మెహన్, ఊట్ల ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

ఆ నాలుగూ రేవంత్‌కు ప్రతిష్టాత్మకం!

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్‌లో పార్లమెంటు పరిధిలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా లేని బీజేపీ... తామే గెలుస్తున్నామని చెబుతున్నది. కాంగ్రెస్ లక్ష్యంగా కాకుండా రేవంత్‌ను సొంతూరిలో ఓడించాలని కమలం నేతలు తాపత్రయపడుతున్నారు. అయితే అన్ని సర్వేలూ ఆ రెండు నియోజకవర్గాలు హస్తగతం కాబోతున్నాయని చెపుతున్నాయి. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ... సొంత అసెంబ్లీ నియోజకవర్గం గద్వాలలో పోటీ చేయకుండా ముఖం చాటేసింది. కాంగ్రెస్ అభ్యర్థి సరితను ఓడించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థికి ఆమె పరోక్షంగా మద్దతు ఇచ్చారనే విమర్శలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చాం కాబట్టి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ లోపాయికారిగా మద్దతు ఇస్తుందా? అనేది కూడా చర్చ జరుగుతున్నది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడమంటే, రేవంత్‌ను ఓడించడమేనని కమలం, కారు భావిస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను పసిగట్టిన రేవంత్...ఇప్పటికే అక్కడ కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెందిన కీలక నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకుని ఆ పార్టీలకు చెక్‌పెట్టారు. స్థానికంగా చాలా మంది క్రియాశీలక క్యాడర్‌ను హస్తం గూటికి వచ్చేలా ప్లాన్ చేసి సక్సెస్ అయ్యారు. వీలైనన్నీ ఎక్కువసార్లు అక్కడికి వెళ్లి కాంగ్రెస్ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేస్తున్నారు. కేవలం కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌కు దాదాపు 50వేల మెజార్టీ సాధిస్తామని రేవంత్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి లోక్‌సభలో తన స్నేహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవడం కూడా రేవంత్‌కు ఎంతో ప్రతిష్టాత్మకమని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఒప్పించి, మెప్పించి ఆయనకు టికెట్ ఇప్పించారనేది తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో బ్రదర్స్ కూడా చామల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్రమంతా కాంగ్రెస్ ఐక్యంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఎలాగైనా ఈ నాలుగు స్థానాల్లో ఓడించి రేవంత్‌ను దెబ్బకొట్టాలని బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయి. కాగా ఈ నాలుగింటితో పాటు రాష్ట్రమంతటా ఆ రెండు పార్టీలను చావు దెబ్బకొట్టాలని రేవంత్‌రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఫలితం ఎలా ఉండబో తుందో వేచి చూడాల్సిందే.

బీజేపీ అసలు బండారం బయట పడింది

- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ అసలు బండారం మరోసారి బండారం బయటపడిందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలోని సెక్యులర్ పదాన్ని తొలగిస్తామంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దుష్యంత్ వ్యాఖ్యలపై నరేంద్ర మోడీ, అమిత్‌లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కామాంధులతో కమలదళం...

(మొదటి పేజీ తరువాయి)

వేధింపులు


ఇక బ్రిజ్ భూషణ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలకు లెక్కే లేదు. మహిళా రెజ్లర్లు ఆయనపై ఫిర్యాదు చేసినా, నిరసన ప్రదర్శనలు నిర్వహించినా, ఆందోళన సాగించినా కేంద్రానికి చీమకుట్టినట్లు కూడా లేదు. కొందరు మహిళా రెజ్లర్లు తమ క్రీడా జీవితానికి స్వస్తి చెప్పారు కూడా. మరికొందరు తమ పతకాలను, జాతీయ, అంతర్జాతీయ అవార్డులను వాపసు చేశారు. ఇంత జరిగినా బ్రిజ్ భూషణ్‌కు బీజేపీ మద్దతు కొనసాగింది. ఆయన పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావడమే కాకుండా మహిళా బిల్లుపై ఉపన్యాసం దంచేశారు కూడా. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ తన అభ్యర్థిత్వాన్ని నిరాకరించడానికి మీడియానే కారణమని ఆయన నిందలు వేశారు. బీజేపీ నాయకత్వం బ్రిజ్‌కు పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినప్పటికీ ఆయన కుమారుడిని అభ్యర్థిగా ప్రకటించింది.

రావణకాష్టంలా రగిలిన మణిపూర్

గత సంవత్సరం మే 3న మణిపూర్‌లో జాతి ఘర్షణలు మొదలయ్యాయి. కుకీలు, మైతీల మధ్య చెలరేగిన హింసాకాండలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి. వారిని నగ్నంగా వీధుల్లో ఊరేగించారు. రాష్ట్రం రావణకాష్టంగా మారినా మోడీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిం చింది. హింస మొదలైన 78 రోజుల తర్వాత ప్రధాని పెదవి విప్పారు. బీజేపీకే చెందిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కూడా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారే తప్ప పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించలేదు. ప్రధాని మోడీ నేటి వరకూ ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదు. హింసను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైన బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెనకేసుకొచ్చారు.

రేపిస్టులకు క్షమాభిక్ష

గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై లైంగికదాడికి పాల్పడిన 11 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధిస్తే వారికి రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరోల్ మంజూరు చేసి విడుదల చేసింది. నిందితుల్లో ఒకడైన శైలేష్ భట్‌తో కలిసి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు



వేదికను పంచుకున్నారు. శిక్షకు గురైన వారికి క్షమాభిక్ష ప్రసాదించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అనుమతించిందని, ఆ ఉత్తర్వుల ఆధారంగా వారిని విడుదల చేశామని 2022 అక్టోబరులో గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అయితే వీరికి ప్రసాదించిన క్షమాభిక్షను ఆ తర్వాత సుప్రీంకోర్టు రద్దు చేసింది.

సస్పెన్షన్‌తో సరి

ఉన్నావ్‌లో 17 సంవత్సరాల బాలికపై సామూహిక అత్యాచారం జరిపిన వారిలో ఒకరైన ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెంగర్‌పై చర్యలు చేపట్టనందుకు 2018లో బీజేపీపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు, ప్రజల నుండి ఒత్తిడి పెరగడంతో 2019లో బీజేపీ ఓ ప్రకటన చేసింది. ఎమ్మెల్యేను చాలా కాలం క్రితమే పార్టీ నుండి సస్పెండ్ చేశామంటూ కంటితుడుపు మాటలు చెప్పింది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సెంగర్‌ను 2018లో అరెస్ట్ చేశారు. బాధితురాలి తండ్రి మరణానికి కారకుడయ్యాడన్న ఆరోపణపై న్యాయస్థానం ఆయనకు పది సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అత్యాచార కేసులో కూడా ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఇంత జరిగినా సెంగర్ రాజకీయ ప్రాభవం ఏమీ తగ్గలేదు.

వీరు సైతం...

సంచార జాతికి చెందిన ఎనిమిది సంవత్సరాల బాలికపై లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన ప్రత్యేక పోలీస్ అధికారి దీపక్ ఖజూరియాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మూకాశ్మీర్‌లో 2018లో బీజేపీ నేతలు ప్రదర్శన నిర్వహించారు. అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ శర్మ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 2020లో 19 సంవత్సరాల దళిత యువతిపై అగ్రకులాలకు చెందిన నలుగురు ఠాకూర్లు సామూహిక అత్యాచారం జరిపి హత్య చేశారు. యువతి మృతదేహాన్ని రాత్రికి రాత్రే హడావిడిగా పోలీసులు దహనం చేశారు. కనీసం కుటుంబసభ్యులను కూడా రానీయలేదు. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. మెజిస్ట్రేట్ ఎదుట యువతి మరణ వాంగ్మూలం ఇచ్చినప్పటికీ బాధితులు నిర్దోషులుగా బయటపడ్డారు.

ఉత్తరాఖండ్ బీజేపీ నాయకుడు వినోద్ ఆర్య కుమారుడైన పులకిత్ ఆర్య 19 సంవత్సరాల అంకిత భండారీని హత్య చేశాడు. ఈ ఘటనపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగడంతో వినోద్ ఆర్యను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది. 2014లో ఉత్తరప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే రాందులార్ గాండ్ 15 సంవత్సరాల బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆయనను జిల్లా కోర్టు దోషిగా నిర్ధారించిన తర్వాత శాసనసభ అనర్హత వేటు వేసింది.

కాంగ్రెస్‌కు ఆర్‌పీఐ పార్టీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తున్నదని ఆర్‌పీఐ జాతీయ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి మహేష్‌బాబు, దుర్గాప్రసాద్ విమర్శించారు. ఈ నేపథ్యంలో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ సంస్థలను బీజేపీ ప్రయివేట్‌పరం చేస్తూ రిజర్వేషన్లు పూర్తిగా ఎత్తేయాలని కుట్ర చేస్తున్నదని చెప్పారు.

మోడీ భక్తి ఢిల్లీ పీఠంపైనే..

అదానీ,అంబానీ లాభాలు తప్ప ప్రజల కష్టాలు పట్టవు

- కమ్యూనిస్టులు మాట ఇస్తే తప్పరు : మంత్రి కొండా సురేఖ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ అబద్ధాల పుట్టలు :చుక్క రాములు
- ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోరుతూ సీపీఐ(ఎం) సమావేశం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నరేంద్ర మోడీ భక్తంతా ఢిల్లీ పీఠంపైనే తప్ప దేవుడు, మతంపైన కాదని, ఆయనకు అదానీ, అంబానీల లాభాలు తప్ప దేశ ప్రజల కష్టాలు పట్టవని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి సురేఖ మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు మాట ఇస్తే తప్పరని, దేశంలో బీజేపీని ఓడించే కర్తవ్యంలో భాగంగా మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే బానిస బతుకులు అవుతాయని అన్నారు. ప్రయివేటీ కరణను పెంచి పోషిస్తున్న మోడీకి పేదల కష్టాలు, సంక్షేమం, చదువులు, వైద్యం గురించి పట్టదని విమర్శించారు. కేవలం అదానీ, అంబానీలకు ఏం కావాలో..? ఎలా లాభాలు చూపించాలి అనేది మాత్రమే చూసుకుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సమానత్వం కోరుకుంటుందని, బీజేపీ మాత్రం ఒక వర్గం వైపే ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ బతుకుల్ని బుగ్గిపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్న బీజేపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. పోరాట తెగువ కల్గిన కమ్యూనిస్టులు అండగా ఉండటం సంతోషంగా ఉందని, కలిసికట్టుగా బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బీసీ బిడ్డ నీలం మధును ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపితే మంత్రిగా తిరిగొస్తాడని అన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ అబద్ధాల పుట్ట : చుక్క రాములు

బీజేపీ, ఆర్ఎస్ఎస్ పచ్చి అబద్ధాల పుట్టలు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. దేశం ప్రపంచంలో ఐదో స్థానానికి ఎదిగిందని బీజేపీ గొప్పలు చెబుతోందని, వాస్తవం మాత్రం అందుకు భిన్నంగా ఉందని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలను గుప్పెడు మంది కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పి బీజేపీని చిత్తుగా ఓడించాల్సిన కర్తవ్యం కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, సామాజిక తరగతులపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కుల గణనకు ముందుకు రావడాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుందన్నారు. మల్లన్న సాగర్ పోరాటంలో రైతుల పక్షాన పోరాడిన తమ పార్టీ నాయకుల్ని జైల్లో పెట్టించిన మాజీ కలెక్టర్, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి రైతులు ఓటుతో తమ శక్తేంటో చాటే అవకాశం వచ్చిందన్నారు. నీలం మధు గెలుపు కోసం సీపీఎం శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్మికుల గొంతుకనవుతా.. : ఎంపీ అభ్యర్థి నీలం మధు

హమాలీ కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించిన తనను మెదక్ ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో కార్మికుల గొంతుకనవుతానని, లేబర్‌కోడ్‌లను పూర్తిగా రద్దు చేసి కార్మిక న్యాయం కోసం పాటుపడతానని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు అన్నారు. టీఎస్ఐఐసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. మోడీ చేసిన అభివృద్ధి చెప్పకుండా దేవుడి పేరిట ఓట్లు అడుగుతున్నాడని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలంటే నీలం మధును గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.మల్లికార్జున్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు జి.జయరాజ్, ఎ.మల్లేశం, ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకలు పులిమామిడి రాజు, సీపీఐ(ఎం) నాయకులు బి.మల్లేశం, రాజయ్య, మాణిక్యం, సాయిలు, వాజీద్ అలీ, ఎం.యాదగిరి, ప్రవీణ, గోపాలస్వామి, నర్సమ్మ, శశిధర్, ఎల్లయ్య, మల్లేశం, బసవరాజ్ పాల్గొన్నారు.



పాలమూరులో కాంగ్రెస్ గెలిస్తే.. కమ్యూనిస్టులు గెలిచినట్టే...

రాజ్యాంగ పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర

- వారి మద్దతు వెయ్యి ఏనుగుల బలం
- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి
- ప్రజల కష్టార్జితం బూర్జువాల చేతుల్లోకి..: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్
- వంశీచంద్‌కు మద్దతుగా పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

"రాజ్యాంగ పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది. నేను విద్యార్థి దశ నుంచి వామపక్ష ప్రజా సంఘాలతో కలిసి పని చేశాను.. దేశంలో ఇండియా కుటమి అధికారంలోకి రావడం ఖాయం. పాలమూరులో కాంగ్రెస్ గెలిస్తే.. కమ్యూనిస్టులు గెలిచినట్లే" అని మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఏర్పాటు చేసిన పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహోద్యమం లాంటి రాజ్యాంగ పరిరక్షణలో కమ్యూనిస్టులు ముందు వరుసలో ఉన్నారన్నారు. కోరిన వెంటనే సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించడం వెయ్యి ఏనుగుల బలం ఇచ్చిందన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజాసేవకు అంకితమై పని చేస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల సూచనలను ఎల్లప్పుడూ పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

బీజేపీకి ఓట్లడిగే నైతికత లేదు..

వెంకట్రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

డికె.అరుణది ఫ్యూడల్, భూస్వామ్య కుటుంబమని, ఆమె ఉన్న పార్టీ రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలనుకుంటున్నది మతతత్వ బీజేపీ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు అన్నారు. అలాంటి పార్టీ అభ్యర్థికి ఓట్లు అడిగే నైతికత లేదన్నారు. ప్రజాస్వామ్య వాదులు, మతతత్వ వాదుల మధ్య జరిగే బ్యాలెట్ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు అధ్యక్షత వహించగా, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ జబ్బార్, నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, కిల్లె గోపాల్, జీఎస్ గోపి, కురుమూర్తి, పద్మ, చంద్రకాంత్, గోపాల్, బల్‌రాం, రాజు, ప్రశాంత్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఒక్క హామీనీ నెరవేర్చలేదు
టీ.సాగర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



దేశంలో ఈ ఎన్నికల్లో బీజేపీకి 200 మించి ఎంపీ సీట్లు రావని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ.సాగర్ అన్నారు. పదేండ్ల నుంచి తెలంగాణకు బీజేపీ ఒక హామీనీ నెరవేర్చలేదన్నారు. కోట్లాది మంది దేశ ప్రజల కష్టార్జితాన్ని కొందరు బడా బూర్జువాలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ కూలీలను రోడ్డున పడేశారన్నారు. కూలీలకు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించకపోగా డ్రోన్ కెమెరాలతో పనుల పర్యవేక్షణ దుర్మార్గమన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మతం, రాముడు పేర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంతో పాటు ఈ దేశానికి అన్నం పెట్టే రైతులు, మహిళలు, కార్మికులను గౌరవించని బీజేపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీకి మూటలు మోస్తున్న సీఎం రేవంత్

- ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది
- ముస్లింలందరికీ తానే నాయకుడినని ఓవైసీ కలలు కంటున్నారు. : ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ ట్యాక్స్ పేరుతో రాష్ట్రంలో దందాలు చేసి ఢిల్లీ అధిష్టానానికి మూటలు మోస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. పదేండ్ల మోడీ పాలనపై ఫోరంఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంతో శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో అవినీతి, అక్రమ వసూళ్లు పెరిగిపోయాయని విమర్శించారు. ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ హిందూ, ముస్లింల మధ్య వైషమ్యాలను పెంచేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. వాజ్‌పేయి నుంచి నరేంద్రమోడీ వరకు బీజేపీ హయాంలో అన్ని మతాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని ముస్లింలందరికీ నాయకునిగా చెలామణి కావాలని అసద్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదు దశాబ్దాలుగా పాత బస్తీని పాలిస్తున్న ఆ కుటుంబం అక్కడి ప్రజల అభివృద్ధికి పాటు పడ్డ పాపాన పోలేదని ఆరోపించారు. ఎంఐఎం నేతలు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వంత పాడుతూ తమను తాము కాపాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం డీఎన్ఏ ఒకటేనని చెప్పారు. మూడు పార్టీలు కుటుంబ పార్టీలనీ, వారికి తమ అధికారం తప్ప ప్రజల బాగోగులు పట్టవని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలనకు చాలా తేడా ఉందనీ పైరవీలకు, అవినీతికి ఆస్కారం లేకుండా బీజేపీ ప్రజలకు నీతి వంతమైన పాలన అందిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీలోని ఆంధ్రా భవన్ క్యాంటీన్ పైరవీకారులతో నిండిపోయేదని అన్నారు. బీజేపీ పాలనలో దేశ రాజధాని వీధుల్లో పైరవీకారులు, కాంట్రాక్టర్లు కనిపించడం లేదని పేర్కొన్నారు.

నవచిత్రం

విజువల్ వండర్‌గా కన్నప్ప



మంచు విష్ణు, అక్షయ్‌కుమార్

హీరో విష్ణు నటిస్తూ, నిర్మిస్తున్న 'కన్నప్ప'లో మోహన్‌బాబు, మోహన్ లాల్, శరత్‌కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం వంటి దిగ్గజ నటీనటులు నటిస్తున్నారు. రీసెంట్‌గా బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ కూడా చిత్రీకరణలో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా అక్షయ్ కుమార్ తన సీన్లకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేశారు. ఈ మేరకు అక్షయ్ కుమార్‌తో పని చేసిన ఎక్స్‌పీరియెన్స్ గురించి విష్ణు మంచు తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.'అక్షయ్‌కుమార్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఈ ప్రయాణం ఎంతో విలువైంది. ఇంకా ఇలా ఎన్నో సార్లు కలవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

"కన్నప్ప" సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మల్చుతున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరికీ స్ఫూర్తినిస్తూ ఉంది. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు.



అందర్నీ మెప్పించే పతంగ్


ఇప్పటి వరకు భారతీయ సినిమాల్లో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కానీ తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్ర టీజర్‌ను ప్రసాద్ ఐమ్యాక్స్‌లో జరిగిన వేడుకలో గ్రాండ్‌గా విడుదల చేశారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు బుచ్చిబాబు సానా టీజర్‌ను విడుదల చేశారు. మరో అతిథి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఈ సినిమా కాంటెస్ట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ,సినిమా టీజర్ నచ్చితే అందరికి సినిమా నచ్చినట్టే. ఒక తెలుగు కమర్షియల్ సినిమాలో ఉన్న ఎలిమెంట్స్ ఉన్నాయి. తప్పకుండా సినిమా నచ్చుతుంది. టీజర్‌లో చెప్పినట్లుగా మ్యాచ్‌లో కలుద్దాం' అని అన్నారు. 'ఈ సినిమా చాలా వ్యయ ప్రయాసాలతో జరిగింది. ఈ గాలిపటం దారం తెగకుండా చూసుకున్నాడు నాని. ఈ రోజు సినిమా బాగా రావడానికి టీమ్ అంతా కృషి చేశారు. టీజర్‌లో వున్నట్లు అందరూ మ్యాచ్ కోసం ఈసినిమా మళ్లీ మళ్లీ చూస్తారు' అని నిర్మాత సంపత్ మక చెప్పారు.

క్రియేటివ్ నిర్మాత నాని బండ్రెడ్డి మాట్లాడుతూ,'తప్పకుండా ఈ సినిమా అందర్ని ఎంటర్‌టైన్‌చేస్తుంది. ఈ సినిమా థియేటర్స్‌లో యూత్‌ఫెస్టివల్స్ జరుగుతాయి' అని తెలిపారు.

జితేందర్‌రెడ్డి రిలీజ్‌కి రెడీ

ముదుగంటి క్రియేషన్స్ పై విరించి వర్మ దర్శకత్వంలో ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'జితేందర్ రెడ్డి'. రాకేష్ వర్రె లీడ్ రోల్‌లో నటించిన ఈ సినిమా 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ సినిమా పైన అంచనాలను పెంచేసాయి. కాగా తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకిత భావం ఉన్న జితేందర్ రెడ్డి సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్‌లో లీడర్‌గా ఎదిగి,



రాకేష్ వర్రే

ఆ తరవాత పోలీసు వ్యవస్థకే దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దౌర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్‌లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి. 1980ల్లో ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్టు ఉంది. ఈనెల10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు. లవ్ స్టోరీస్ డైరెక్ట్ చేసిన విరించి వర్మ ఇలాంటి ఒక యాక్షన్ సినిమా చేశారా అంటే అస్సలు నమ్మేలా లేదు అని మేకర్స్ తెలిపారు.రియా సుమన్, వైశాలి రాజ్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవి ప్రకాష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్ : విరించి వర్మ, నిర్మాత : ముదుగంటి రవీందర్ రెడ్డి, కో- ప్రొడ్యూసర్ : ఉమ రవీందర్.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
పంజాబ్ X చెన్నై
వేదిక: ధర్మశాల, మ॥ 3.30
లక్నో X కోల్‌కత
వేదిక :లక్నో,రా॥ 7.30

డుప్లెసిస్ ధనాధన్

- రాణించిన విరాట్ కోహ్లి
- టైటాన్స్‌పై ఆర్సీబీ ఘన విజయం

గుజరాత్ 147/10,
బెంగళూర్ 152/6

నవతెలంగాణ-బెంగళూర్



రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ హ్యాట్రిక్ విజయం సాధించింది. 148 పరుగుల లక్ష్యాన్ని 13.4 ఓవర్లలోనే ఊదేసిన ఆర్సీబీ.. ఐపీఎల్ 17వ సీజన్లో నాల్గో విజయం నమోదు చేసింది. ఛేదనలో కెప్టెన్ డుప్లెసిస్ (64, 23 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (42, 27 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) వీర విహారం చేశారు. తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలోనే 92 పరుగులు జోడించిన ఓపెనర్లు గెలుపు లాంఛనం చేశారు. విల్ జాక్స్ (1), రజత్ పాటిదార్ (2), మాక్స్‌వెల్ (4), కామెరూన్ గ్రీన్ (1) నిరాశపరిచినా.. దినేశ్ కార్తీక్ (21 నాటౌట్, 12 బంతుల్లో 3 ఫోర్లు), స్వప్నిల్ సింగ్ (15 నాటౌట్, 9 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) లాంఛనం ముగించారు. టైటాన్స్ బౌలర్ జోశ్ లిటిల్ (4/45) రాణించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ మహ్మద్ సిరాజ్ (2/29), యశ్ దయాల్ (2/21), విజయ్ కుమార్ వైశాక్ (2/23) విజృంభించటంతో 19.3 ఓవర్లలో 147 పరుగులకు కుప్పకూలింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఆర్సీబీ బౌలర్లు చుక్కలు చూపించారు. పవర్‌ప్లేలోనే టైటాన్స్‌కు ముకుతాడు వేశారు. వృద్ధిమాన్ సాహా (1), శుభ్‌మన్ గిల్ (2)లను సిరాజ్ అవుట్ చేయగా.. సాయి సుదర్శన్ (6)ను కామెరూన్ గ్రీన్ సాగనంపాడు. ఆరు ఓవర్లలో 23 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన గుజరాత్ టైటాన్స్ స్వల్ప స్కోరుకే పరిమితం అయ్యేలా కనిపించింది. కానీ షారుక్ ఖాన్ (37), డెవిడ్ మిల్లర్ (30) టైటాన్స్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. మిల్లర్, షారుక్ స్వల్ప వ్యవధిలో డగౌట్‌కు చేరుకోవటంతో టైటాన్స్ కథ మళ్లీ మొదటికొచ్చింది. రాహుల్ తెవాటియ (35), రషీద్ ఖాన్ (18) డెత్ ఓవర్లలో మెరవటంతో గుజరాత్ టైటాన్స్ 147 పరుగులు చేసింది.

జట్టు ఎంపికకు కృత్రిమ మేధ!

ఇంగ్లాండ్ మహిళల కోచ్ ప్రయోగం



లండన్ : కృత్రిమ మేధ క్రికెట్‌లోకి వచ్చేసింది!. తుది జట్టు ఎంపిక కెప్టెన్, కోచ్‌కు ఎప్పుడైనా సవాలే. జట్టులో అందరూ మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు ఉత్తమ 11 మందిని ఎంచుకోవటం కత్తిమీద సామే. ఇటువంటి సందర్భాల్లో ప్రత్యర్థి జట్టు బలం, బలహీనతలను బేరీజు వేసి తుది జట్టును ఎంపిక చేసేందుకు ఇంగ్లాండ్ మహిళల జట్టు చీఫ్ కోచ్ జాన్ లెవిస్ కృత్రిమ మేధ (ఏఐ)ను వాడుతున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో లక్నో వారియర్స్‌కు కోచ్‌గా ఉన్న సమయంలో జాన్ లెవిస్ ఈ ప్రయోగానికి తెరతీశారు. లండన్‌కు చెందిన పీఎస్ఐ కంపెనీ లూయిస్ సూచనల మేరకు ఉత్తమ జట్టును ఎంపిక చేసేందుకు సహాయం చేసేది. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్‌లోనూ కృత్రిమ మేధ సహాయంతో తుది జట్టు ఎంపిక చేసినట్టు లూయిస్ చెప్పారు. ఓ మ్యాచ్‌లో పరిస్థితులు, బలం, బలహీనతల ఆధారంగా సుమారు 2,50,000 సిములేషన్స్ వరకు ఏఐ అందించగలదు. రానున్న కాలంలో కృత్రిమ మేధ క్రికెట్‌లో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం ఉందని లూయిస్ అన్నారు.

మయాంక్ యాదవ్ ఔట్

గాయంతో ఐపీఎల్ 17కు దూరం



లక్నో : నయా పేస్ సంచలనం, లక్నో సూపర్‌జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్ 17వ సీజన్‌కు దూరం కానున్నాడు. కండరాల గాయంతో ఇబ్బంది పడుతున్న మయాంక్ యాదవ్ పూర్తి ఫిటెనెస్ సాధించకుండా ఇటీవల తుది జట్టులో నిలిచాడు. అయినా, గాయం తిరగబెట్టడంతో మైదానం వీడక తప్పలేదు. రాకెట్ స్పీడ్, వైవిధ్యంతో కూడిన బంతులేస్తున్న మయాంక్ యాదవ్ భారత జట్టు భవిష్య పేస్ స్టార్‌గా కితాబు అందుకుంటున్నాడు. కండరాల గాయం నుంచి కోలుకునేందుకు మయాంక్‌కు మూడు వారాల సమయం పట్టవచ్చు. లక్నో సూపర్‌జెయింట్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే.. అవసరాన్ని బట్టి మయాంక్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ జట్టు చీఫ్ కోచ్ జస్టిన్ లాంగర్ తెలిపారు.

అందరూ మ్యాచ్ విన్నర్లే!

టీ20 వరల్డ్‌కప్ జట్టుపై గంగూలీ



కోల్‌కత : ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్‌లో పోటీపడే భారత జట్టుపై పదునైన విమర్శలు వినిపిస్తున్నాయి. ధనాధన్ ఫార్మాట్‌లో నాణ్యమైన ఫినిషర్ లేకుండా విజయం ఎలా సాధిస్తారనే ప్రశ్నలు వస్తున్నాయి. రింకూ సింగ్, కెఎల్ రాహుల్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లకు అవకాశం దక్కకపోవటంతో మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ భారత జట్టుకు పూర్తి మద్దతుగా నిలిచాడు. 'జట్టులోని 15 మంది ఆటగాళ్ల మ్యాచ్ విన్నర్లు. మనది ఎంతో బలమైన జట్టు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివం దూబె.. అందరూ జట్టులో ఉండేందుకు అర్హత కలిగినవారు. ప్రపంచకప్ కరీబియన్ దీవుల్లో జరుగుతుంది. అక్కడ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలం. గ్రౌండ్స్ పెద్దవి, స్లో పిచ్‌లు. స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషించగలరు. అదనపు స్పిన్నర్ అవసరమని సెలక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్ భావించింది. రింకూ సింగ్‌కు అందుకే చోటు దక్కలేదు. అయినా, రింకూ కెరీర్‌కు ఇదే ఆరంభం. అవకాశాలు కచ్చితంగా లభిస్తాయి' అని గంగూలీ అన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సమర్ధ వంతంగా అమలుచేయాలని సీపీఐ(ఎం) గోషామహల్ నియోజకవర్గం నాయకులు పి నాగేశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు, పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక పేదరికం అనుభవిస్తున్నారని, కార్మికులకు ప్రభుత్వ పరంగా రూ. ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పట్టణంలోని చిరు వ్యాపారులకు రూ. 2 లక్షల లోపు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి అర్హులైన కార్మికులకు అందించాలని, గత 10 ఏండ్లుగా ప్రధాని మోడి, మాజీ సీఎం కేసీఆర్ కార్మికులను పట్టించు కోలేదని, కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పేద కార్మికులకు ఇండ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

దానంను కలిసిన సాత్వికపు స్తుతి సంఘం చర్చి ప్రతినిధులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌ను సాత్వికపు స్తుతి సంఘం చర్చి ప్రతినిధులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా దేశమంతటా అసాంఘిక అంశాల వల్ల దెబ్బతిన్న క్రైస్తవ చర్చిలను రక్షించాలని కోరారు. మీరు ఎంపీగా సీటు గెలవాలని కోరుకుంటున్నామనీ, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

జంట నగరాల అభివృద్ధికి కాంగ్రెస్ గెలవాలి

- మూసీ నదిని ప్రక్షాళన చేసి దాని చుట్టూ చిరు వ్యాపారస్తులు వ్యాపారం నిర్వహించుకునే విధంగా చేస్తాం
- దానం నాగేందర్‌ను గెలిపించడానికి వచ్చిన సీపీఐ(ఎం), సీపీఐ నాయకులకు ధన్యవాదాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

"జంట నగరాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గెలవాలి. దానం నాగేందర్‌ను గెలిపించడానికి వచ్చిన సీపీఐ(ఎం), సీపీఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. మూసీ నదిని ప్రక్షాళన చేసి దాని చుట్టూ చిరు వ్యాపారాలు 24 గంటలు వ్యాపారం నిర్వహించుకునే విధంగా చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని ముషీరాబాద్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు షో నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో ఉన్న మోడీ.. రాష్ట్రంలో పదేండ్లు ఉన్న కేడీ తెలంగాణకు ఏం చేయలేదని విమర్శించారు. దానం నాగేందర్ ను ఎంపీగా గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేసే బాధ్యత తనదన్నారు.జంట నగరాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. మహిళలకు మాజీ మంత్రి కేటీఆర్ అందించిన ఫ్రీ బస్ సర్వీస్ పై ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని, ఉచిత బస్సు సౌకర్యం పై ఏమైనా సందేహాలు ఉంటే సినిమా ఇండస్ట్రీలో తన స్నేహితులు ఉన్నారని వారి వలె పట్టు చీర కట్టుకొని ఉచిత బస్సు పథకాన్ని సక్రమంగా అమలు అవుతుందో లేదో పరీక్షించుకోవచ్చు అని ఎద్దేవా చేశారు. యూనివర్సిటీ భూములను కబ్జా చేసి ఇండ్లు కట్టుకున్నారని వారందరి పని దానం చూస్తాడని చెప్పారు. యువనేత అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపామని, పార్టీ కోసం కష్టపడ్డ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ను ఎమ్మెల్సీని చేశామని తెలిపారు. అంజన్ కుమార్ యాదవ్ ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి చొరవతోనే ఇంత చక్కని మెట్రో రైలు మొదలైంది అన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి దాని చుట్టూ 24 గంటలు చిరు వ్యాపారులు తమ వ్యాపారం నిర్వహించుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. రాంనగర్ లోని చాపల మార్కెట్ ను అత్యాధునికంగా తీర్చిదిద్దుతామని అన్నారు. హైదరాబాద్‌కు కృష్ణా జలాలు వచ్చాయంటే అప్పుడు పీజేఆర్ తీసుకున్న నిర్ణయమే అని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ముందుంచుకుని కొందరు సెల్ఫీలు దిగుతున్నారు అని విమర్శించారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, ఐటీ పరిశ్రమలు, అత్యధిక ప్రభుత్వ ఆస్పత్రులు, కాంగ్రెస్ పార్టీ కట్టిచ్చిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చింది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంత అభివృద్ధి చేసిందో బస్తీల్లోని ప్రజలను అడగండి అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ రోడ్డు షోలో కాంగ్రెస్ సికింద్రా బాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, యువ నాయకుడు అరవింద్, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'నేను నా ఓటు కచ్చితంగా వేస్తాను'

- ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో అవగాహన
- ఓటర్లను చైతన్యపరుస్తున్న యంత్రాంగం



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వీప్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని వర్గాల ప్రజలకు వివిధ కార్యక్రమాలను యంత్రాంగం నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నది. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటు ప్రాధాన్యతను తెలియ జేసే సందేశాన్ని చేరవేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్ యాప్, ఓటరు హెల్ప్ డెస్క్, ఓటరు జాబితాలో ఓటు ఎలా చెక్ చేసుకోవాలి అన్న విషయాలపై పూర్తి అవగాహన కల్పించడంతోపాటు మే 13 పోలింగ్ తేదీన ఓటు వేయడం మర్చిపోవద్దని, 'నేను నా ఓటు కచ్చితంగా వేస్తాను' అంటూ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయి స్తున్నారు. దేశ భవిత మనం వేసే ఓటు పై ఆధార పడి ఉందని, ప్రతీ ఓటరు తమ ఓటు హక్కు వినియో గించుకుని తమకు నచ్చిన మంచి నాయకున్ని ఎన్నుకో వాలని అవగాహన కల్పిస్తున్నారు. అలాగే మీ ఓటు మరోసారి ఓటర్ జాబితాలో చెక్ చేసుకోవాలని, ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు ఉందన్న విషయం ఏ విధంగా తెలుసుకో వాలన్న విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్ హెల్ప్ డెస్క్ డౌన్‌లోడ్ చేసుకుని ఓటును మరోసారి చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా మహిళలకు పెద్ద ఎత్తున విపులంగా వివరిస్తూ, వారి ద్వారా ఇంట్లో ఉన్న ఓటర్లను చైతన్య పరిచేలా ప్రోత్సహిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రతీ ఒక్క ఓటరు ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలు ఉధృతం చేస్తూ, ఓటింగ్ శాతం పెం చడమే ధ్యేయంగా అన్ని డివిజన్‌లలో, ప్రతి బస్తిలో, కాలనీ లలో, కమ్యూనిటీ హాల్స్, పూలు, పండ్ల మార్కెట్ లలో, చిన్నా చితక సంతలలో ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నారు. కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది.

'ముదిరాజ్‌లను 'బీసీ-ఏ'లో చేర్చవద్దు'



- సీఎం మాటలను వెనక్కి తీసుకోవాలి
- తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో బీసీ-ఏ గ్రూప్ లోని 57 కులాల నిరసన

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీ-డీ గ్రూప్ లో ఉన్న ముదిరాజ్ లను బీసీ-ఏ గ్రూప్ లోకి చేర్చవద్దని, ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా, నారాయణపేట, సిద్దిపేట ఎన్నికల బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రజక సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ-ఏ గ్రూప్ లోని 57 కులాల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసల సంపత్, ప్రధాన కార్యదర్శి ముత్యాల నరసింహులు, ప్రొఫెసర్ భాగయ్య, అడ్వకేట్ బాలరాజు తదితరులు మాట్లాడారు. బీసీ-డీ గ్రూపులో ఉన్న ముదిరాజ్ లను బీసీ-ఏ గ్రూపులోకి సీఎం రేవంత్ రెడ్డి కలుపుతామని మాట్లాడడం అత్యంత బాధాకర మన్నారు. ఈ విషయానికి సంబంధించిన కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉండగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ నిబంధనలో ఉన్న రాష్ట్ర సీఎం ఈ విధంగా మాట్లాడడం ఎన్నికల కోడ్ నియమావళిని ధిక్కరించడమే అవుతుం దన్నారు. గత ఉమ్మడి రాష్ట్ర సీఎం వైయస్.రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆనాడు వినూత్నంగా రజకుల నుండి ఇబ్బందులు వస్తాయని దుర్మార్గమైన ఆలోచన చేసి రజకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని మోసపూరితమైన క్యాబినెట్ హామీ ఇచ్చి ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూప్ లోకి తీసుకొచ్చి జీఓను విడుదల చేసినట్టు గుర్తు చేశారు.అదే సమయంలో అడ్వకేట్ అరుణ్ కుమార్, ఆనాటి బీసీ-ఏ నాయకులు ఏఎల్.మల్లయ్య, ప్రొఫెసర్ భాగయ్య మరి కొంత మందితో హైకోర్టులో కేసు వేసి అనంతరామన్ కమిటీ రిపోర్టును కోర్టుకు సమర్పించడం వల్ల ముదిరాజ్ లను బీసీ-ఏ గ్రూప్ లోకి రాకుండా ఆపడం జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి ముదిరాజ్ ల ఓటు బలంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం కోసం మరో నాటకం ఆడుతున్నారని విమర్శిం చారు .రేవంత్ రెడ్డికి బీసీ-ఏ గ్రూపులోని 57 కులాలపై ప్రేమ ఉంటే సమగ్రమైన అధ్యయనం చేసి తెలంగాణలోని బీసీ కులాలకు కేటాయించిన 25 శాతం రిజర్వేషన్లు రాజకీయ, ఉద్యోగ రంగాలలో అమలు చేయాలని కోరారు. లేకపోతే బీసీ-ఏ గ్రూప్ లోకి ఎవరిని చేర్చినా తీవ్రమైన వ్యతిరేకత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో రజక సంఘం, బీసీ-ఏ 57 కుల సంఘాల నాయకులు నరహరి, గడప శ్రీహరి, పుట్టగొడుగుల నరసింహులు, అంజన్న, సాంబమూర్తి, గోపాల్, శంకర్, రామచంద్రం, చిట్యాల శ్వేత ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ వేముల కేసును పునర్విచారణ చేయాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

ఏడేండ్ల క్రితం హెచ్.సి.యూ లో పి.హెచ్.డి స్కాలర్ విద్యార్థి రోహిత్ వేముల వీసి అప్పారావు ఇబ్బందులను తాళలేక ఆత్మహత్య చేసుకున్న కేసు విచారణ ఏడు సంవత్సరాల తర్వాత కోర్టులో విచారణ సందర్భంగా రోహిత్ వేముల ఎస్సీ కాదని పోలీసులు సమర్పించిన నివేదికను తప్పుడు నివేదికగా భావిస్తూ కేసును పునర్విచారణ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది.. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాంబ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. హెచ్.సి.యూలో రోహిత్ వేముల ఆత్మహత్య దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలన సృష్టించిందని తెలిపారు. వెలివాడ పేరుతో విద్యార్థి, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాయని, అనంతరం వేసిన కమిటీలు అన్ని రోహిత్ వేముల ఎస్సీ అని తేల్చి చెప్పాయన్నారు. కాని ఏడేండ్ల తర్వాత జరిగే విచారణలో రోహిత్ వేముల ఎస్సీ కాదని పోలీసులు ఇచ్చిన నివేదిక ఆధారంగా కోర్టు కేసు కొట్టేయడం అనేది బాధాకరమైన విషయం అన్నారు. రోహిత్ వేములకు న్యాయం జరగాలని చేసిన ఉద్యమాలలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీలు కూడా పాల్గొన్నారని, న్యాయం జరిగేంతవరకు పోరాటంలో తాము భాగస్వాముల మవుతామని హామీ ఇచ్చారన్నారు. రోహిత్ వేముల కేసులో దోషులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసి అప్పారావు బీజేపీ, ఏబీవీపీ నాయకులను కాపాడే ప్రయత్నం చేయకుండా రోహిత్ వేముల కేసు విషయంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేసు పునర్విచారణ చేసి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి :

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి ప్రత్యూష



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గర్భిణీలు, బాలింతలు తప్పని సరిగా పోషకాహారం తీసు కోవాలని, నిత్యం పాలు, గుడ్లు, పండ్లు, తాజా ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలని గాడిఖాన బస్తి దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి ప్రత్యూష అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు ఎండాకాలం జాగ్రత్తగా ఉండాలన్నారు. గర్భిణులు సమ తుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య కరమైన పిల్లలు పుడతారని, సుఖ ప్రసవం అవు తుందని, బాలింతలకు పాలు పుష్టి పెరిగి పిల్లలకు అధిక పాలు ఇవ్వడానికి వీలవుతుందన్నారు. చిన్నారులకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు శారీరక ఎదుగుదల, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. బస్తీలలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లి దండ్రులు ప్రోటీన్లు, విటమీన్లతో కూడిన పౌష్టికాహారం తీసు కోవాలని సూచించారు. ప్రతీ రోజు భోజనంతో పాటు సీజనల్‌గా దొరికే క్యారెట్, బీట్ రూట్, కీర దోసకాయ, మొక్కజొన్న గింజలు తీసుకోవాలని, చిరు ధాన్యాల్లో పీచు పదార్థాలు వరి, గోధుమలలో కంటే చాలా ఎక్కువ ఉంటాయని, వీటిని నిత్యం ఆహారంగా తీసుకోవడంతో గ్లూకోజ్‌ను నెమ్మదిగా రక్తంలోకి విడుదల చేస్తాయని అన్నారు. సిరి ధాన్యాలు పోషకాలను పుష్క లంగా అందించడమే కాకుండా శరీరం నుంచి రోగ కారకాలను తొలగించి శుద్ధి చేస్తాయని తెలిపారు. ప్రజలు తప్పని సరిగా నిత్యం చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

ఘనంగా త్యాగరాజ జయంతి ఉత్సవాలు





నవతెలంగాణ - ముషీరాబాద్

రాంనగర్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య కళానిలయంలో శ్రీ త్యాగరాజ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ సంగీత గురువు నాగ సుధా చెల్లా శిష్య బందం తోపాటు నాగ మీనాక్షి సాయి మానసలు త్యాగరాజ కీర్తనలు అత్యంత సుమధురంగా ఆలపించి అందరినీ విశేషంగా ఆకటు ్టకున్నారు. ప్రధానంగా సాయి మానస పంచ రత్నాలను లయబద్ధంగా గానం చేసి వీనుల విందు చేశారు. ఈ సంగీత కచేరికి వయోలిన్ పై టీ. అచ్యుతకుమారి, మృదంగంపై సుశర్ల శేష శర్మ వాయిద్య సహకారాన్ని అందిం చారు.ఈ సందర్భంగా సంగీత గురువు నాగసుధ మాట్లా డుతూ.నాలుగేండ్ల పాటు విదేశాల్లో శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్‌లో రెండు సంవత్సరాలు త్యాగరాజ జయంతి నిర్వహించినట్లు చెప్పారు. శాస్త్రీయ సంగీతంపై బాల్య దశ నుండి చిన్నారు లకు శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.



బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ ప్రచారం

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం బేగం బజార్, జాంబాగ్ డివిజన్, గౌలిగూడ చెమన్, మహారాజ్ గంజ్, దత్తాత్రేయ గల్లీ, సోనీ భవన్, కిషన్ గంజ్ నాలా, ఉస్మాన్ గంజ్, రీసలా అబ్దుల్లాహ్ ప్రాంతాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్‌వీ మహేందర్ కుమార్, పి. నరేందర్ యాదవ్, జై శంకర్, జగదీష్, శేఖర్ చారి,పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు చూపించాలి



- రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదు
- మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని.. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని, కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని మాజీ మంత్రి మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆయన నిరసన దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని.. రేవంత్ బెదిరిం పులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు. మాదిగలకు అన్యాయం చేయాలని చూసిన ఏ ఒక్క నాయ కుడు కూడా చరిత్రలో మిగలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏనాడు మాదిగలను విస్మరించలేదని రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు సీట్లు కేటాయించకుండా అణిచివేయాలని చూస్తున్నారని మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని భావోద్వేగానికి లోనయ్యారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేక పోయిందని అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజ్యాంగం కోసం కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని.. మాదిగల వల్ల నష్టం కాబట్టే ధర్నా చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదు.. మాదిగల ఓట్లతో కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని మాట్లాడుతూ సీట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పిలుపుని చ్చారు. మందకృష్ణ ప్రేరణతో గ్రూప్1 ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ కు ఘన సన్మానం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాజ సేవలో డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోఘమని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సస్ అమెరికా డైరెక్టర్, ప్రొఫెసర్ లావరి మోరటొ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 40 సంవత్సరాలుగా సమాజ సేవలో నిరంతరం నిర్విరామంగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని యువకులు, విద్యార్థులు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచిం చారు.1984 సంవత్సరం నుండి 2024 నేటి వరకు నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, ఎయిడ్స్, క్షయ నివారణ, గుండె, కిడ్నీ, మలేరియా, కరోనా వైరస్, క్యాన్సర్, మధుమేహం, గుండెపోటు, మాదకద్రవ్యాల వ్యతిరేకంగా, కాలుష్య నియంత్రణ, ధూమపానం, న్యాయ అవగాహన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, గుట్కా, పాన్ మసాలా తదితర అంశాలతో పాటు యువజన విద్యార్థి, మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం చేసిన సదస్సులు, ర్యాలీలను గుర్తించి ఆయనను సన్మానించినట్టు చెప్పారు. ప్రొఫెసర్లు డేవిడ్ ఏ డైనీ, ఒలివియా హైనెస్, స్టింగ్టే స్క్యులర్, గాయత్రి, ఫ్యాకల్టీ మెంబర్స్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొని డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు.



పద్మారావు గౌడ్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ బలపరిచిన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ కు మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ముద్దుబిడ్డ అన్నా అంటే ఆపదలో ఆదుకునే గొప్ప మనసున్న మారాజు పద్మారావు గౌడ్ అని కొనియాడారు.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు కష్టపడాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 80 లక్షల మంది మాదిగలను రాజకీయంగా సీట్ల విషయంలో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటు వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ పార్టీకి ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.బీఆర్ఎస్ పేద వర్గాల ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, తెలంగాణను సాధించుకున్న, రైతుల కన్నీళ్లను తూడిచిన ఏకైక పార్టీ అన్నారు. మాదిగ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ బుషిపాక గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మీసాల కురుమయ్య మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాదిగ, ఉపాధ్యకులు అందుగుల ఆనంద్ మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ, నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ, తెలంగాణ వికలాంగుల సమాఖ్య సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మంద బిక్షపతి యాదవ్, అంబర్ పేట్ అధ్యక్షులు జూపల్లి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మాదిగ, మాదిగ ఉపకులాలను చిన్న చూపు చూస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ఓడించి బొంద పెట్టాలని పలు దళిత సంఘాల నేతలు హెచ్చరించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబేద్కర్ సంఘాల సమైక్య, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, మహా ఎమ్మార్పీఎస్, తెలంగాణ దళిత బహుజన సమితి, దళిత దండు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ, మహా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముత్యపాగ నరసింహారావు మాదిగ, తెలంగాణ దళిత బహుజన సమితి అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, తెలంగాణ దళిత దండు అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు, తెలంగాణ అంబేద్కర్ సంఘాల సమైక్య చైర్మెన్ రాపోలు రాములు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మాదిగ, మాదిగ ఉప కులాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మాదిగలను అవమానించిందని ఆరోపించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని, మాదిగ, మాదిగ ఉప కులాలకు లోక్ సభ ఎన్నికల్లో అవకాశం కల్పించకుండా మోసం చేసిన దగాకోరు కేసీఆర్ అని విమర్శించారు. కేసీఆర్ ఓటు బ్యాంకు కోసమే మాదిగలపై కపట ప్రేమ నటించారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసిం హులు మాదిగ జాతిని బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శిం చారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ఏమైందని వారు ప్రశ్నించారు.గతంలో తమకు కాంగ్రెస్ ద్వారానే లాభం జరిగిందని గుర్తు చేశారు.లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ న్యాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందని, మాదిగలు కాంగ్రెస్‌కు అండగా ఉండి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు.

నోటు మాటున ఓటెయ్యకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు

- చేవెళ్ళ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

'నోటు మాటున ఓటెయ్యకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు' అనే నినాదంతో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నట్టు సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం తనకు హెల్మెట్ గుర్తును కేటాయించిందని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్య బీమా, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, ఆధునాతన గ్రామాల అభివృద్ధి అనే ముఖ్యమైన భరోసాతో ప్రజల ముందుకు వస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నుంచి పోటీ చేసి ఐదో స్థానంలో నిలిచినట్టు చెప్పారు.వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు.ఎలాంటి వనరులు లేని చిన్న చిన్న దేశాలు సైతం అభివృద్ధి చెందుతున్నా అంతులేని వనరులు, టెక్నా లజీ ఉన్న భారతదేశం అభివృద్ధి చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తిరీత్యా సివిల్ ఇంజనీర్ అయిన తాను ఎన్నో దేశాలు తిరిగానని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని దగ్గరగా గమనించానన్నారు. తనను ్లో గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ సురేష్, సివిల్ ఇంజనీర్ అరుణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

సీఎంఆర్ సెట్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

గుడ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ సెట్ కళాశాలలో శనివారం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది అందరూ కలిసి 100 యూనిట్ల రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సి హెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది రెండుసార్లు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేసి ఆరోగ్యంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎ.నారాయణ విద్యార్థులకు సూచించారు. రక్తదానంతో ఇంకొకరి ప్రాణాన్ని కాపాడిన వారమైతామని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎమ్.నాగరాజు నాయక్అన్నారు. కార్యక్రమంలో కళాశాల సీఈవో అభినవ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో నెక్లెస్ రోడ్డుకు తరలిన కాంగ్రెస్



నవతెలంగాణ-కీసర

రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే ఆర్ఎస్ఎస్ ఆలోచనలను అమలు చేయబోతున్న బీజేపీని వ్యతిరేకించాలని కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చినంగని నర్సింహ్మా అన్నారు. శనివారం నగరంలోని గాంధీ భవన్‌లో రాజ్యాంగ రక్షణ కోసం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం చెప్పటిన దీక్షకు మద్దతుగా కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చినంగని నర్సింహ్మా పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో జలగం శ్రీనివాస్, దశరథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణా శిబిరం



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో శ్రీమేధా విద్యా మందిర్‌హై స్కూల్ ఈసీఐఎల్‌లో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కోశాధికారులు టి. శ్రీనివాస్, జెన్నీ, జిల్లా ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ మహేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా టి. శ్రీనివాస్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న మండల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్యాంపులో ప్రతీ విద్యార్థి ఏదైనా విషయాన్ని ప్రశ్నించడం నేర్చిందని పేర్కొన్నారు. మూఢనమ్మకాలను వీడి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటే భారతదేశ భావి పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. సమ్మర్ క్యాంపునకు ఆర్థిక సాయం అందజేసిన శ్రీమేధా విద్యా మందిర్‌హై స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి జెన్నీ, ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ మహేంద్ర మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పేదలకు ఉచితంగా బీపీ, షుగర్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు మనమందరం చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఈ సమ్మర్ క్యాంపునకు వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కీసర మండల ప్రధాన కార్యదర్శి పటేల్ నరసింహ, కాప్రా మండల ఉపాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రాంపల్లి మాజీ సర్పంచ్



నవతెలంగాణ-కీసర

రాంపల్లి మాజీ సర్పంచ్ అరిగే రాములు కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో శనివారంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబల్ల సరితా రమేష్ , నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, నాయకులు పొట్ట శ్రీశైలం, ఎల్లసాని భూమయ్య యాదవ్, గండి ఓంప్రకాష్ గౌడ్, ఎల్లసాని బాలరాజ్ యాదవ్, పొట్ట విగ్నేష్ సోమిరెడ్డి, శ్రీధర్, అశోక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ క్వారీలో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-కీసర

క్రషర్ క్వారీలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన గౌతమ్ (21) ఓ కంపెనీలో సేల్స్ మ్యాన్‌గా పని చేస్తున్నాడు. వీకెండ్ సందర్భంగా తన స్నేహితులతో కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామంలోని మహాలక్ష్మి క్రషర్ క్వారీలో ఈత కొట్టడానికి వచ్చాడు. ఫోటోలు దిగుతూ ప్రమాదవశాత్తు లోతైన క్రషర్ క్వారీ నీటి గుంతలో పడిపోయాడు. వెంట వచ్చిన తోటి స్నేహితులు కీసర పోలీస్‌లకు సమాచారం అందించారు. పోలీస్‌లు సంఘటన స్థలానికి వచ్చి మృత దేహాన్ని క్వారీ గుంతలో నుంచి బయట తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెంకటయ్య తెలిపారు.

మృతుడికి నివాళులర్పించిన గొల్లూరి అంజయ్య



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్, ఎన్టీఆర్ నగర్‌కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగరాజు గౌడ్ మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి గొల్లూరి అంజయ్య శనివారం మృతుడి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు.

మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి

- అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

మల్కాజిగిరి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మెట్టు ఆశా కుమారి, మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో రోడ్డు షో, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు అనీల్ థామస్, మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో పట్నం సునీతారెడ్డి మాట్లాడుతూ.. జవహర్‌నగర్ ప్రాంతంలో డంపింగ్‌యార్డ్ సమస్యలు తీరాలన్నా, ఇండ్లపట్టాల సమస్యలు తీరాలన్నా, పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అందాలన్నా కాంగ్రెస్ గెలిపించాలని కోరారు. ప్రభుత్వం జవహర్‌నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. యువత, మహిళలు ఆలోచించుకుని కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్లు కూతాడి శ్రీకాంత్, బింగి లావణ్య సతీష్ గౌడ్, నాయకులు కారింగుల శంకర్ గౌడ్, దొంతగాని కోటేష్ గౌడ్, కళ్ళెపెల్లి సదానంద్, బల్లి శ్రీనివాస్, కాయిత రాజు యాదవ్, అనంత లక్ష్మీ, బొబ్బిలి మంజుల, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక నగర్‌లో 'నీటి' కష్టాలు

- అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టింపు లేని అధికారులు
- ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్లు, కనీస వసతుల కల్పించాలని ప్రజల విన్నపం



యుద్ధప్రతిపాదికన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేసి, ఉచితంగా నల్లా కలెక్షన్లు ఇచ్చి నీటిని సరఫరా చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

నవతెలంగాణ-జవహర్‌నగర్

భానుడి ప్రతాపానికి తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. ఎండలకు తాగడానికి, వాడుకోవడానికి నీరు లేక జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని రెండో డివిజన్ కార్మిక నగర్‌లో నీటి సమస్యలతో అక్కడి ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ కొన్ని గల్లీలల్లో వేయలేదు. వేసిన చోట సరిగ్గా వాటర్ రావడం లేదు. ఇంతకుముందు డంపింగ్ యార్డు వాళ్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేవారు. ఇప్పుడు మిషన్ భగీరథ వాటర్ వస్తున్నాయన్న సాకుతో ఆ ట్యాంకర్లు కూడా రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ నివసించేవారు రెక్కాడితే గాని డొక్కాడని సాదాసీదా రోజువారీ కూలీలు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో కాలనీలో అక్కడక్కడ బోర్లు వేయించుకొని, బోర్ వాటర్‌తో ఇన్నాళ్ల సర్దుకున్నారు. కానీ ఇప్పుడు ఆ బోర్ మోటార్లు కాలిపోవడంతో నీళ్ల కోసం తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి

కార్మిక నగర్ నీటి కష్టాలు తీరేది ఎన్నడూ?



జవహర్ నగర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ అయినా కూడా ఇప్పటి వరకు మా కష్టాలు తీర్చే నాయకులే లేరు. ఒకవైపు డంపింగ్ యార్డు దుర్వాసనతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు నీటి సమస్య వాటికి తోడైంది. ఎలక్షన్లప్పుడు అన్ని పార్టీల నాయకులు వచ్చి మీ సమస్య తీరుస్తామని హామీ ఇస్తున్నారే తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. మేమంతా లేబర్ పని చేసుకునే వాళ్లం. పొద్దంతా పనికి పోయి వచ్చి నీళ్ల కోసం నానా తంటాలు పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలి. మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించాలి.

-బొట్టు కృష్ణ, కార్మిక నగర్ నివాసి

ప్రతి ఇంటికీ ఉచిత కలెక్షన్లు ఇచ్చి నీటిని సరఫరా చేయాలి



మా కాలనీ డంపింగ్ యార్డుకు ఆనుకొని ఉండడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. స్వచ్ఛంద సంస్థల వారు వేయించిన బోరు మోటార్లు కాలిపోవడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. కొన్ని గల్లీలలో మాత్రమే మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారు. వేసిన చోట సరిగా నీరు రావడం లేదు. డంపింగ్ యార్డు వాళ్ల పంపించే ట్యాంకర్లు రావడం లేదు. కార్మిక నగర్‌కు సపరేటుగా వాటర్ ట్యాంక్ నిర్మించి మిషన్ భగీరథ ఉచిత కలెక్షన్లు ఇచ్చి మంచినీటిని సరఫరా చేయాలి.

-కన్నయ్య రాజు, కార్మిక నగర్ వ్యవస్థాపకులు

త్వరలోనే పరిష్కారం చూపుతాం



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత రాకుండా మా సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కార్మిక నగర్ సమస్య మా దృష్టికి రాలేదు. త్వరలోనే పరిశీలించి, జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపుతాం.

-తాజ్ మోహన్‌రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్

జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి ఓటేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం హెచ్‌బీ కాలనీ డివిజన్ నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటేసి సునీతారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పదేండ్ల బీజేపీ పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనకబడిందన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ అధ్యక్షులు అంజయ్య, డివిజన్ ఇన్‌చార్జి కంది శ్రవణ్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, గిరి, ఉదయ్, మల్లికార్జున్, అనీల్, సుబ్రహ్మణ్యం, ప్రభ, సునీత, నిర్మల, వెంకటేష్, జెమినీ, శ్రీకాంత్, నవీన్, సమ్మయ్య, అఖిల్, సుదర్శన్, సురేష్, మహేష్ గౌడ్, యాకుబ్, జానీ, టిల్లు, శివ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో..

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని కాప్రా డివిజన్‌లోని గాంధీ నగర్‌లో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగశేషు, కార్పొరేటర్ స్వర్ణరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటేయాలని, సునీతారెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో..



పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో రైల్ విహార్ కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఉపాధి హామీ పథకంతో నిరుపేదలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు నిరుపేదలకు అవసరమయ్యే ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని విమర్శించారు. పేదలను అక్కున చేర్చుకునే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

జవహర్ నగర్‌లో..



కాంగ్రెస్ పార్టీతోనే జవహర్ నగర్ అభివృద్ధి సాధ్యమని జవహర్ నగర్ మేయర్ శాంతి, అధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 24 డివిజన్ కార్పొరేటర్ గొడుగు వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో..

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం జవహర్ నగర్‌లోని 4వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో నాయకులు మారగోని వెంకటేష్, కాయిత రాజు యాదవ్‌లతో కలిసి సీనియర్ నాయకులు దొంతగాని కోటేస్‌గౌడ్ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాసగళ్ల కరుణాకర్, అబ్బగొని రాజు, సంగపాక రాము, జడల శేఖర్, పొలాస కిరణ్, గుగ్గిళ్ల శివ, రవికుమార్, రాజశేఖర్, సోమరాజు, అంజి, న్యాలపల్లి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని దేవినగర్, సైనిక్ నగర్, మధురానగర్‌లలో డోర్ టూ డోర్ కాన్వాసింగ్ చేశారు. మల్కాజిగిరి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించాలి : మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్- మల్కాజిగిరి

పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు 'చేతి' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. శనివారం ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు చేసిన ఫోన్ ట్యాపింగ్, వివిధ స్కామ్‌లపై వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు రాష్ట్రమంతా స్కామ్‌లు చేశారని ఆరోపించారు. హరీశ్‌రావుపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు, పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని, ఆయన కష్టం వల్లనే నేడు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసిందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో డబల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు అర్హులైన వారందరికీ ఇవ్వకుండా మొక్కుబడిగా కొద్ది మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌పై పిచ్చి విమర్శలు చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని, ఒక్క సీటూ రాదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఐదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతాలు సృష్టిస్తుందన్నారు. అడగకపోయినా ప్రజలు కాంగ్రెస్‌కే ఓటేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కో కన్వీనర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు జి.వినోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్లు నర్సింహారెడ్డి, నాయకులు గుంజా శ్రీనివాస్ రెడ్డి, జీఎస్ వీ. సతీష్ కుమార్, గుండా నిరంజన్, చెన్నారెడ్డి సంతోష్ రాందాస్, శ్రీనివాస్, రఘు యాదవ్, పార్థసార థి, శ్యామ్ రావు, చిట్టి బాబు పాల్గొన్నారు.

రాగిడి గెలుపునకు గడపగడపకూ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీఫేజ్-1లో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నాచారంలో..



ఎన్నికల ప్రచారంలో భాగంగా నాచారం లోని 46 బూత్‌లలో బూత్ కమిటీ సభ్యులు గడపగడపకూదచీశీఅవగ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సాయి జన్ శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా 'ఎంఎల్ఆర్ఐటీ'లో 19వ అన్యువల్ డే సెలబ్రేషన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎ ం ఎ ల్ ఆ ర్ ఐ టీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తన 19వ వార్షిక దినోత్సవాన్ని శనివారం దుండిగల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెక్సావేర్ టెక్నాలజీస్‌లో కెరీర్, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ హెడ్ సౌగతా సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి కాలేజీ వ్యవస్థాపక కార్యదర్శి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారిని, అకాడమిక్ అచీవ్‌మెంట్స్, ఇంటర్ డిపార్ట్‌మెంటల్ పోటీ విజేతలను అభినందించారు. ఎంఎల్ఆర్ఐటీ తన 19 ఏండ్ల ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లుఅందుకుందనీ, నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్ది తల్లిదండ్రుల నుంచి మన్ననలను పొందిందని తెలిపారు. అత్యధిక సంఖ్యలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధిస్తూ విద్యార్థుల కళలను సాకారం చేస్తోందన్నారు. సౌగత సేన్ ఎంఎల్ఆర్ఐటీ తెలంగాణతో పాటు దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఇంజినీరింగ్ విద్యా సంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించడంతోపాటు 58 ఎల్‌పీఏ (రూ.58 లక్షల వార్షిక వేతనం) ప్యాకేజీ పొందడంతోపాటు, ఇంజినీరింగ్ విద్యలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పడంతోపాటు విశేషమైన ప్లేస్‌మెంట్‌లను సాధించడంలో ఎంఎల్ఆర్ఐటీ ప్రయత్నాలను ప్రశంసించారు. కాలేజీ డైనమిక్ కమ్యూనిటీ విజయాలను ఆవిష్కరించారు. ఎంఎల్ఆర్ఐటీ తన విశిష్ట ప్రయాణాన్ని దిగ్విజయంగా కొనసాగించడానికి కారణం తన విద్యార్థుల ప్రతిభను పెంపొందించడం, వారిని ప్రోత్సహించడం తద్వారా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం అని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేడుకలో కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి మర్రి మమతారెడ్డి, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి, ఎయిమ్స్ డైరెక్టర్ మర్రి ధీరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రావు, అరుంధతి హాస్పిటల్ డీన్ డాక్టర్ ఎన్.ఉదయ్ కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విభాగాల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు

వైభవంగా లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 16 వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లా రపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం, కేర్ హాస్పిటల్ వారిచే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..



చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామిని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీ నారాయణ , ఆలయ ధర్మకర్త శ్రీ హరి దర్శించుకున్నారు.

కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి



- బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్‌లో నిర్వహించబోయే కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని భద్రయ్య గార్డెన్స్‌లో జరగబోయే కేటీఆర్ రోడ్డు షో సభను విజయవంతం చేయడం కోసం శనివారం బూత్ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి జంగీర్ పాషాతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరిలో అభివృద్ధి చెయ్యలేదన్నారు. ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి సీఎం అయ్యారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరిలో ఓటు హక్కు కూడా లేదని, వారు స్థానికేతరులని విమర్శించారు. ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులున్నారు.

రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, వెంకట్ నాయక్ తన అనుచరులతో కలిసి, కాంగ్రెస్ కండువా కప్పుకుని, కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకన్న, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ సీనియర్ సెక్రటరీని కలిసిన రాష్ట్ర ప్రతినిధులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

న్యూ ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో, ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ సీనియర్ సెక్రటరీ సంజయ్ గాబా కార్యాలయంలో, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యాలయ బేరర్లు, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు, జగదీశ్ శ్రీ మాలిలతో సమావేశయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, వి.భాస్కర్ రెడ్డి, యరగాని నాగన్న, ఆర్‌డి చంద్రశేఖర్‌లు, ఈ సందర్భంగా వారు కండువాలు కప్పి సత్కరించారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వార్తా పత్రికలు



- కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలేనని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత అన్నారు. సియాసత్ ఉర్దూ పేపర్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్నం సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, అవినీతిని వెలికితీయడంలో, పత్రికలు ప్రసారమాధ్యమాలు ఎంతగానో దోహదపడతాయ న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పత్రిక 75 సంవత్సరా లు మముగడ సాగించడం గొప్ప విషయం, అభినంద నీయం అని అన్నారు. పత్రిక నడపాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని తెలుపుతూ... దేశం కోసం ప్రాణాలు ధార పోసింది... దేశానికి దశ దిశ చూపింది.. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ హయాంలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. జీఎస్టీ పేరుతో దేశ ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందనీ ఒకసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సియాసత్ పేపర్ ఎండి.అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్'



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.సి.చౌదరి (ఎంఎస్ ఎంఈ) అసిస్టెంట్ డైరెక్టర్, గౌరవ అతిథిగా ప్రవీణ్ ఆత్మకూరి (వెల్నెస్ కోచ్), డీన్స్, హెచ్ఓడీలు,విచ్చేసి టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని గౌరవించి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్ అనేది ఒక కీలకమైన అంశమని, ఒకరి మానసిక ఆరోగ్య శ్రేయస్సు, సాధికారత కోసం చురుకైన విధానం గురించి వివరించారు. మనుషులు జీవితాన్ని సంపూర్ణంగా జీవించడానికి జీవితంలోని అన్ని అంశాలలో సమతుల్యత పరిపూర్ణత యొక్క భావాన్ని సాధించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా. పి. సంతోష్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ సమతుల్యమైన ఆరోగ్యకరమైన జీవితం కోసం ఉపయోగించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుం దన్నారు. ప్రతి మనిషి రోజువారీ జీవితంలో క్రమశిక్షణను అమలు చేసే వ్యక్తి యొక్క సామర్థ్యం దీర్ఘకాలంలో అది ఎలా భారీ మార్పులు చేయగలదు అనే దానిపై అతను దృష్టి సారించాడు. ప్రతి మనిషి తన దైనందిన జీవితాన్ని తన మానసిక శారీరక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీకెసి చౌదరి సార్ కొనసాగించారు. సెషన్ గౌరవ అతిథి శ్రీ ప్రవీణ్ ఆత్మకూరి మాట్లాడుతూ ఒక సీనియర్ వెల్‌నెస్ కోచ్, వ్యక్తులు వారి శ్రేయస్సును నిర్వహించడానికి తమ నైపుణ్యాన్ని మెరుగుపరచ డంలో ఈ కార్యక్రమాల సహాయపడతాయన్నారు. తమ అనుభవాలను జోడిస్తూ మానసిక ఆరోగ్యం, ప్రతి వ్యక్తి శారీరక రసాయనాలు పౌష్టికాహారం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై స్పృశిస్తూ సెమినార్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. అనంతరం ప్రేక్షకులు తమ అనుభవాలను పంచుకున్నారు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

పది ఫలితాల్లో వివి నగర్ డేస్ శ్రీ చైతన్య విజయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదవ తరగతి ఫలితాల్లో వివి నగర్ డేస్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులు 36 మంది, 9.8 ఆ పైన సాధించిన విద్యార్థులు 60 మంది, 9.7 ఆ పైన సాధించిన విద్యా ర్థులు 70 మంది, 9.5 ఆ పైన సాధించిన విద్యార్థులు 84 మంది, 9 ఆ పైన సాధించిన విద్యార్థులు 119 మంది విద్యార్థులతో మొత్తం క్యాంపస్ వంద శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ సూర్యకళ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగా రావు, కార్పొరేటర్ శ్రీనివాస్ రావు, కాలేజ్ ఎండి. ఎం రవికుమార్, అర్‌ఐ పద్మజ, కోఆర్డినేటర్ మురళీ కృష్ణ, విద్యార్థిని విద్యార్థులకు, బంగారు పథకాలను అందజేశారు. ఈ విజయానికి తోడ్పడిన డీన్ రవికుమార్‌ని, టెన్త్ క్లాస్ ఇన్‌చార్జి శోభన్ బాబుని, సి అండ్ ఎం ఇన్‌చార్జి శ్రీకాంత్, ఎంపీఎల్ ఇన్‌చార్జి భార్గవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అభినంభనలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలల్లో మొత్తం, 425 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని ఏజీఎం శివరామ కృష్ణ తెలిపారు.

శ్రీ సాయి తపస్య ప్లే స్కూల్‌లో సమ్మర్ క్యాంప్





నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పటేల్ కుంట పార్క్ సమీపంలోని శుభోదయ కాలనీలోని, శ్రీ సాయి తపస్య డే కేర్ అండ్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో.. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సాంస్కృతిక, విద్యా పరంగా చిన్నారులకు బోధిస్తూ జ్ఞాన సంపదను అందించేందుకు శ్రీ సాయి తపస్య సమ్మర్ క్యాంప్ సిద్ధంగా ఉందని కరెస్పాండెంట్ కోడూరి మాధవి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో భాగంగా, స్పోకెన్ ఇంగ్లీష్, ట్యూషన్స్, సీసీఎం ఎస్ ఆఫీస్, ఎమ్మెస్ ఎక్సెల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్ అండ్ డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్, అబకాస్, హ్యాండ్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, రైమ్స్, క్లే మౌల్డింగ్,టై డై ఆక్టివిటీస్, స్నాక్స్ మేకింగ్ బై కిడ్స్, పాట్ పెయింటింగ్, వొకబ్లరీ వర్డ్స్ ఇన్ ఇంగ్లీష్, వంటి వాటిలో శిక్షణనిస్తు వారు సులువుగా చదువులు చదువుకునేందుకు దోహదపడేట్టుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 31 వ తేదీ వరకు కొనసాగుతుందని శ్రీ సాయి తపస్య ప్లే స్కూల్ నిర్వాహకులు మాధవి సురేష్ అన్నారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వంటి కార్యక్రమాలలో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

'ఎమ్మెల్యే ఇంట్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు'

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని దండమూడి ఎంక్లేవ్‌లోని స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఇంట్లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు దారుణం అని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... 'ఎమ్మెల్యే ఇంట్లో ప్రతీరోజు పారిశుధ్య కార్మికులను వారి ఇంట్లో విధులు నిర్వహించడానికి పారిశుధ్య కార్మికులను ముగ్గురిని క్రమం తప్పకుండా వస్తారు. వారి పేర్లు యశోద, కవిత, నిర్మల, రేఖ, ప్రతిరోజు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ (SFA)అనిల్ పారిశుధ్య కార్మికులకు ఉదయం హాజరు తీసుకొని ఎమ్మెల్యే ఇంటికి పంపించడం జరుగుతుంది. అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యేకు ప్రతినెలా ప్రభుత్వం నుంచి జీతభత్యాలు ఇస్తారు. వారు వేరే వారితో ఇంట్లో పనులు చేయించు కోవాలి. పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే ఇంట్లో పనులు చేయించే వారిపై గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తాం' అని హెచ్చరించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మున్సిపల్ సంఘం కార్యదర్శి చర్లపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

స్క్రాప్ దుకాణంలో సిలిండర్ పేలి అగ్నిప్రమాదం



నవతెలంగాణ- కూకట్‌పల్లి

అనుమతులకు విరుద్ధంగా చిన్న సిలిండర్‌లు నిల్వ ఉంచడంతో అందులోని సిలిండర్ పేలి కూకట్‌పల్లి సాయిబాబా నగర్‌లోని స్క్రాప్ దుకాణంలో స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. స్క్రాప్ దుకాణంలో చిన్న సిలిండర్లను నిల్వ చేయడంతో, అందులోని ఓ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది. పక్కనే ఉన్న స్క్రాప్ కు అంటుకొని మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో అధికారులు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అనుమతులకు విరుద్ధంగా చిన్న సిలిండర్లను నిల్వ ఉంచడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.



మల్కాజిగిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్‌లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్ మల్లారెడ్డి, బక్క శంకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,గిరివర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, జాకి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డిజైర్ సొసైటీలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్ని జనరేషన్స్ మారినా హెచ్ఐవీపై ఇప్పటికీ ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. ఎంత చదువులు చదివినా వారిని పక్కన పెడుతోంది సమాజం. అందుకే సొసైటీలో ఉన్న ఇలాంటి అపోహలను తొలగించేందుకు నిరంతరం కృషి చేస్తోంది హెల్ప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్. దీనిలో భాగంగానే శనివారం డిజైర్ సొసైటీలో "ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్" కంపెనీ సాయంతో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించింది. సంగారెడ్డి, సదాశివపేట, మెదక్, రంగారెడ్డి, మేడ్చల్, నీలోఫర్ ఏరియాల నుంచి వచ్చిన దాదాపు 200 మంది హెచ్ఐవీ బాధితుల కోసం 25 రకాల మిల్లెట్స్‌తో కూడిన న్యూట్రిషన్ కిట్స్, స్కూల్ బాగ్స్, స్టేషనరీ కిట్స్ ఇచ్చింది. ఆడపిల్లలకు (ఇన్నర్ వేర్స్, సానిటరీ నాప్కిన్స్, డేటాల్ సోప్స్, మిల్లెట్ మిక్స్‌తో కూడిన హైజీన్ కిట్స్‌ను కానుకగా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎపిక్ టీమ్ సభ్యులు లక్ష్మి, జై, కిషోర్ పాల్గొన్నారు. బాధితులకు మేమున్నామనే భరోసా ఇచ్చారు. ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం సరిగా లేకపోవడం వల్ల బలహీన పడుతున్నారని, తద్వారా మరణం బారినపడే ప్రమాదం ఉందన్నారు. అందుకే ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నిర్వాహకులు తెలిపారు.

ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్, జోనల్ కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్‌తో కలసి కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి మురళి, తహశీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

ఈనెల 13 న జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 30వ వార్డ్ లోని జర్నలిస్ట్ కాలనీలో " ఇంటింటా ప్రచారం " కార్యక్రమాన్ని మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేయుచున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ నిజాంపేట్ చెరువు సమీపంలో గల పార్క్‌లో వాకింగ్‌కి వచ్చిన ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించి, వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కే.ఎస్.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

భరతమాతకు సేవ చేసే అరుదైన అవకాశం



- సివిల్స్ ర్యాంకర్లకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన

నవతెలంగాణ-సిటీబ్యూరో

భరతమాతకు సేవ చేసే అరుదైన అవకాశం సివిల్ సర్వీస్ ర్యాంకర్లకు మాత్రమే లభిస్తుందని, దాన్ని వాళ్ల సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ శిక్షణతో సివిల్స్ ర్యాంకులు సాధించిన 35 మందిని వెంకయ్యనాయుడు సన్మానించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్‌లోని దసపల్లా హెూటల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరో గౌరవ అతిథిగా దూరదర్శన్ మాజీ అదనపు డీజీ డాక్టర్ ఆర్.ఎ. పద్మనాభరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ "మీ ఈ పయనం మీ జీవితాల్నే కాదు.. ఈ దేశాన్నే మారుస్తుంది. సమాజం, ప్రజలు, దేశం అన్నింటిలో పరివర్తన తీసుకొస్తుంది. హామీలు ఇవ్వడం మంచిదే, కానీ వాటిని ప్రజలకు అందించడం అత్యద్భుతం. మీది కేవలం ఉద్యోగం కాదు. భరతమాతకు సేవ చేసే అరుదైన అవకాశం. మీరు మొదటి అడుగు వేస్తున్నారు. సమాజానికి సేవ చేయడమే అత్యున్నతం. కుల, మత, లింగపరమైన విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ భారతీయులే. ఇక్కడ వేర్వేరు మతాలు, సంస్కృతులు, భాషలు, దేవుళ్లు ఉండొచ్చు. అయినా మనమంతా భారతీయులమేనని గుర్తుంచుకోవాలి. మీ నిబద్ధతే మన దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దుతుంది. మీమీద బోలెడు ఒత్తిడులుంటాయి. రాజకీయ బాస్‌లు ఉంటారు. కానీ మీకు అసలైన బాస్ ఎవరంటే దేశ ప్రజలే. మీ మనస్సాక్షికే కట్టుబడి ఉండాలి. నిజాయతీతో ఉండాలి. ప్రభుత్వాన్ని మీరే ప్రతిబింబిస్తారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎంలు, ప్రధాని ఎవరైనా ఉండొచ్చు గానీ, సేవలన్నీ అందేది మీ ద్వారా మాత్రమే. అత్యున్నత నైతిక విలువలను పాటించాలి. స్వాతంత్ర్యం తర్వాత అన్ని స్థాయుల్లోనూ విలువలు కొంత పడిపోతూ వస్తున్నాయి. కానీ ఇప్పటికీ విద్య వైద్యం, పాలనా యంత్రాంగం మాత్రం అచలంగా ఉన్నాయి. మీరు నిజాయతీపరులైతే అపార గౌరవం లభిస్తుంది. అది మీకు విశ్వాసాన్ని కల్పిస్తుంది. ప్రజాసేవ, వారి అభివృద్ధికి మీరు నూరుశాతం కచ్చితంగా పని చేయాలి" అని సూచించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్, సున్నం చెరువు పార్క్, ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్‌తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, వీరా రెడ్డి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దాం...



మల్కాజిగిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దామని సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బాబురావు పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బాబురావు శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్ నెంబర్ 2, 3 ఈడబ్లుఎస్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ ఇబ్బంది లేకుండా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీరాజ్యం, పవన్ కుమార్, జాన్ మోసెస్, యాదుల్, వంశీ, మహిళలు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారు..



మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్ లోని ధర్మారెడ్డి ఫేస్ 2, ఎస్ఎస్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పట్ల , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అందుకునే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయి బాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, వెంకట్ రెడ్డి, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండ.. కాంగ్రెస్ జెండా

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి
- గాజులరామారం డివిజన్ మైనారిటీ నేతలతో ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు అండగా.. కాంగ్రెస్ జెండా నిలుస్తుందని నాలుగు నెలల పాలనలో రాష్ట్ర ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్,దేవేందర్ నగర్ ప్రాంతంలో డివిజన్ మైనారిటీ ఉపాధ్యక్షులు మీర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమాన్ని ఆయన హాజరై ప్రారంభించారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం ప్రజలను విస్మరించారని విమర్శించారు.ప్రచారంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని రాష్ట్రంలో 12 మంది కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, గ్రేటర్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మెన్ మొహమ్మద్ నిజాముద్దీన్, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మెన్ జలీల్ ఖాన్, యూత్ కాంగ్రెస్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సల్మాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెూంగార్డు కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కొన్ని సంవత్సరాలు సేవ చేసి, తిరిగి ట్రాఫిక్ హెూంగార్డుగా పనిచేస్తున్న గోవింద్ గత రెండు రోజుల క్రితం అనారోగ్య కారణంగా మృతిచెం దారు. విషయం తెలుసుకున్న బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దిన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి గోవింద్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

ఎండలు మండిపోతున్న తరుణంలో రాణిగంజ్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బాటసారులకు ఎండ వేడిమి నుంచి సేదతీరుస్తున్నారు. రాణిగంజ్లోని రాణీగంజ్ మర్చెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజులుగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. విపరీతమైన ఎండతో వాహన దారులు, బాటసారులు దాహార్తితో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగతో పాటు నిమ్మరసం, కూల్ డ్రింక్స్, పండ్ల రసాలు ఒక్కో రోజు ఒక చల్లని పానియాలను అందుబాటులో ఉంచుతూ తమ మానవత్వాన్ని చాటుతున్నారు. ఎండాకాలం పూర్తయ్యేంత వరకు ఇది కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



- ఓయూలో పాటల సీడీ ఆవిష్కరణ
- మనువాద భావజాలంతో పెను ప్రమాదంలో ఉన్న రాజ్యాంగం
- పాటల సీడీని ఆవిష్కరించిన ప్రొ.కాశిం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్రముఖ రచయిత, గాయకుడు కే.ఆర్.బీమసేన రచనలో గ్యాదరి జగన్ పాడిన "ఎవడురా వాడు మా రాజ్యాంగం మార్చేటోడు" పాట సీడీని ఓయూ తెలుగు విభాగం మాజీ హెడ్ ప్రో.కాశిం ఆవిష్కరించారు. అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి అధ్యక్షతన ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓయూ తెలుగు డిపార్టుమెంట్ ప్రొఫెసర్ ఖాసీం హాజరై సీడీని ఆవిష్కరించారు. అనంతరం పాటను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఇవాళ రాజ్యాంగం పెనుప్రమాదంలో ఉందని, మనువాద భావాజాలం దేశాన్ని తిరోగమన దిశలోకి తీసుకెళ్తుందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు, అవకాశాలు, స్వేచ్ఛ కల్పించిన మహనీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కుల, మత, వర్ణ, వర్గ విబేధాలు లేకుండా సమానత్వాన్ని ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని ఇవాళ బీజేపీ రద్దు చేసే ప్రయత్నం చేస్తుంన్నారు. రాజ్యాంగం మారుస్తామని వారు చేస్తున్న వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రచయిత, గాయకుడు కే.ఆర్. భీమసేన రాసి పాడిన పాట ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజలందరినీ మేల్కొలిపి ఏకం చేసే విధంగా ఉందన్నారు. పాటను ప్రతి ఒక్కరు విని, అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నడుం బిగించాలని" పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు క్రాంతి రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎమ్. శ్రీకాంత్ యాదవ్, లా విద్యార్థి సంఘం నాయకుడు ఎం.శ్రీకాంత్, అంసా రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నురే, మంచాల శంకర్, గాజుల ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, డిబిఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు జంగిలి దర్శన్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పోతరాజు రవియాదవ్, పాల్గొన్నారు.

యువత ధైర్యంగా ఓటు వేసేలా చేయడమే లక్ష్యం

- డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యా వంతులు,యువత ఓటింగ్ ప్రక్రియకు దూరం ఉండటం,దేశానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ అన్నారు. ప్రజాసామ్య పరిరక్షణకు, బలోపే తానికి ఓటర్ చైతన్యం అవసరమని ఆయన అన్నారు. అందరూ కలిసి అందుకు పూనుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటర్లను చైతన్యపరిచి వారు బూత్‌ల వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకనేలా చూడాల్సిన ఎన్నికల కమిషన్ ఆ దిశగా కృషి చేయడం లేదన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), పతంజలి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఓటరు చైతన్య కార్యక్రమం (రౌండ్‌టేబుల్ సమావేశం)లో అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో భారత్ స్వాభిభాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రావు,సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్,ప్రొఫెసర్లు కసిరెడ్డి వెంకటరెడ్డి, మురళీ మనోహర్,డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ చీఫ్ అడ్వైజర్ నందనం కృపాకర్, యూజీసీ పూర్వ సభ్యుడు ప్రొ ఫెసర్ గోపాల్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వల్లీశ్వర్,అర్థ నీతి ఫౌండేషన్ ఏపీ, తెలంగాణ ఇన్చార్జి లీల,విశ్వహిందూ పరి షత్ నేతలు పాల్గొని ప్రసంగించారు.ప్రజాసామ్యపరిరక్షణకు, బలోపేతానికి ఓటర్ చైతన్యం అవసరం ఎంతైన ఉందని, స్వచ్ఛంద సంస్థలు సదస్సులను ఇంకా అనేకంగా నిర్వహించాలన్నారు.

కంటోన్మెంట్‌కు రెండో ర్యాండమైజేషన్ పూర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వివిధ పార్టీ ప్రతినిధులసమక్షంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సికిం ద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ పాట్స్‌ల రెండో దశ ర్యాండమై జేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం వీసీ మీటింగ్ హాల్‌లో సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా,మల్కా జిగిరి ఎన్నికల అధి కారి గౌతమ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సీఈఓ ఆకాశ్ కుమార్ శర్మ, అదనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డి సమక్షంలో రెండో ర్యాండమైజేషన్ ప్రక్రి య పూర్తి చేశారు. శనివారం వీసీ హాల్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెం బ్లీ సెగ్మెంట్ పరిధిలో 232పోలింగ్ కేంద్రాలకుబ్యాలెట్ యూనిట్లు580, కంట్రోల్ యూనిట్లు 290, వీవీ పాట్స్ 324 కేటా యించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోనీ వెంకటేశ్వరనగర్ సికింద్రాబాద్ పార్ల మెంటు అభ్యర్థి ఎంఎల్ఏ దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ భారతి నాయకుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో సారి అవకాశం ఇస్తే మీ అందరి అభివృద్ధికి తోడ్ప డతానని కరపత్రాలు అందజేశారు. మీ ఓటు అనే ఆయుధంతో ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు బంజారాహిల్స్ లోని ఆయన నివాసంల పలువురు నాయకులు స్వచ్ఛందంగా ఆయనతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి





- వాల్మీకి నగర్ కార్నర్ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు
- కాంగ్రెతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి కంటో న్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్‌లో శనివారం ఉదయం కంటోన్మెంట్ 5వ వార్డులో సంజీవయ్యనగర్, మహాత్మా గాంధీనగర్ వాల్మీక నగర్ ప్రాంతాలలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావా లంటే ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి శ్రీగణేష్ ను గెలిపించాలని కోరారు. ఈ సమా వేశంలో సీనియర్ నాయకుడు అమరేందర్‌రెడ్డి మాజీ ఆర్టీసీ చైర్మెన్ కొత్త సంజీవరెడ్డి పెద్దాల నరసిం హులు యాదవ్ గజ్వేల్ భరత తేలుకుంట సతీష్ ఇంకా కార్యకర్తలు మహిళలు భారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మా ట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, డబల్‌బెడ్‌రూం ఇండ్లు, కార్లు ఇండ్లు ఉన్నవారికే ఇచ్చిందని, కొంతమందికి దళిత బంధు గ్రామాల్లో కూడా నిజమైన పేదలకు ఇవ్వలేదన్నారు. అంతకుముందు శ్రీ గణేష్ మాట్లా డుతూ కంటోన్మెంట్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కంటోన్మెంట్లు అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా బోర్డు విలీనం విషయంపై ఇంకా ఎటు తేలలేదని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే తక్షణమే రాహుల్ గాంధీ మున్సిపల్‌లో విలీనం చేసేస్తారని చెప్పారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అందరికీ అందజేస్తామన్నారు. ఎన్నికల వల్ల కొన్ని పథకాలు ఇవ్వలేకపోయామని, ఎన్నికల కోడ్ తర్వాత ప్రజలకు అందజే స్తామని శ్రీ గణేష్ తెలిపారు. సునీతారెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందన్నారు. అదే విధంగా కంటోన్మెంట్‌లో తనను కూడా గెలిపించాలని, ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీరు స్తామన్నారు. నాయకులు రవీందర్ అమరేందర్ రెడ్డి సంజీవరెడ్డి పెద్దాల నరసింహులు భరత్‌తో పాటు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

బోరబండలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ఆర్‌పురంలో శనివారం బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దిన్, ఆయన సతీమని హబీబా సుల్తానాలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్య ర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, హస్తంగుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు ఓటర్ల ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు మహిళలు హబీబా సుల్తానా పాదయాత్రలో భారీగా పాల్గొన్నారు.

దానం నాగేందర్‌ను గెలిపించాలని ప్రచారం



- కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం యూసుఫ్‌గూడా, కృష్ణానగర్, ఎల్ఎన్‌నగర్, వెంకటగిరిలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రతి దుకాణంలో, పండ్ల వ్యాపారులను కూడా కలిసి కాంగ్రెస్ కరపత్రాలు పంచుతూ, హస్తం గుర్తుపై ఓటు వేయాలని, అత్యధిక మెజార్టీతో దానం నాగేందర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, నవీన్ యాదవ్‌తో పాటు ఇంటింటి ప్రచారంలో భారీగా పాల్గొన్నారు.

ఓటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆరో వార్డు ఓటర్లతో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత భేటీ అయ్యారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్‌తో కలిసి కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ ఎన్‌క్లేవ్, కిరణ్ఎన్‌క్లేవ్, రైల్‌కాలనీ, జవహర్ రైల్వే కాలనీ వాసులను కలిసి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని నివేదిత తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరారు.



ఖైరతాబాద్ నియోజక వర్గం బంజరాహిల్స్ డివిజన్ ఖాజానగర్ అండ్ బాలానగర్‌లోబీఆర్ఎస్ సికిం ద్రా బాద్ పార్లమెంట్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడికు మద్ద తుగా గడపగడపకు ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస రావు, మన్నెగోవర్ధన్ రెడ్డి, బంజారాహిల్స్ డివిజన్ ఇన్‌చార్జి విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొని అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూతు స్థాయి నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

హెల్త్ కేర్ రంగంలో అపార అవకాశాలు



- ఐహెచ్ఎంఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్ అన్సారీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

హెల్త్‌కేర్‌రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇనిస్టిట్యూట్‌ఆఫ్ హెల్త్ మేనే జ్మెంట్ రిసెర్చ్(ఐహెచ్ఎంఆర్) అసోసియేట్ ప్రొఫెసర్ షంసుజమాన్ అన్సా రీ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వైద్యరంగంలో ఉపాధి అవకాశాలు, సంస్థ అందిస్తున్న కోర్సుల వివరాలపై వివరణస్తూ సంస్థ ప్రతినిధి ప్రదీ ప్‌కుమార్‌తో కలిసి నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డాటా సైన్స్ కోర్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లా డుతూ వైరస్ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో హెల్త్ వర్కర్ల అవసరం పెరుగుతుందన్నారు. దీంతో ఆ రంగంలో విస్తృతమైన అవకాశాలు పెరిగాయని చెప్పారు. వైద్య రంగంలోని కొరతను తీర్చేందుకు తమ సంస్థ ఎప్పటికప్పుడు నూతన కోర్సులను ప్రవేశపెడుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే ఏఐ ఆధారిత కోర్సును ప్రవేశపెట్టినట్టు చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోర్సుకు అర్హులన్నారు. రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు దేశంలోనే కాక విదేశాల్లో సైతం మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు. శిక్షణ పొందిన వారు దేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉత్తమ వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత పథకాలను నమ్మి మోసపోవద్దు



- నవీన్ కుమార్ విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్నికల సమయంలో అర్థరహితమైన ఉచిత పథకాలు అందజేస్తామంటూ ఇచ్చే హామీలను నమ్మి మోసపోవద్దని సామాజికవేత్త నవీన్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్న పథకాలను రద్దుచేసి ప్రజలకు అత్య వసరమైన విద్యా, వైద్యం వంటి విషయ ంలో మరిన్ని పథకాలను అమలు చేయాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతుల విషయంలో కూడా ప్రభుత్వం సవ్యమైన నిర్ణ యం తీసుకొని వారికి ప్రత్యేక పథకాలు అమ లు చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వా లపై ఉంటుందన్నారు.కేవలం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు ప్రకటి స్తున్న ఉచిత పథకాలను ప్రజలు అసమర్థులను చట్టసభలకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అసమర్థులు చట్ట సభల్లోకి వెళ్లి చేస్తున్న చట్టాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సిన దుస్థితి నెలకొంటుందని అన్నారు. చట్టసభల ప్రాధాన్యత తెలియని వ్యక్తులు చట్టసభల్లో ప్రవేశించి దాని పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని దాఖలు చేశానని ఈ సందర్భంగా తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించాలి : సర్వే





నవతెలంగాణ కంటోన్మెంట్

ఓటర్లు అత్యధికంగా తమ ఓట్లను వేసి గెలిపిస్తే తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ సమస్యలను తీరు స్తానని నిత్యం అందుబాటులో ఉంటానని పట్నం సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా కంటో న్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ నివాసంలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని, ప్రజల ఇబ్బందులు సమస్యలు తెలుసునని వాటిపై అవగాహన ఉందని, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా తక్షణం సమస్యలు తీర్చే అవకాశం ఉందని ఆమె చెప్పారు. కంటో న్మెంట్ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని కాలనీల్లో, మురికివాడల్లో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. రోడ్లు, వీధి దీపాలు, డబల్ బెడ్ రూమ్ విషయం, సంక్షేమ పథకాలు చాలా వెనకబడి ఉన్నారని, వీటన్నిటినీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ మాట్లాడుతూ సునీత మహేందర్‌రెడ్డి తప్పకుండా గెలిపించుకోవాలని, ఆమె గెలిపిస్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేం దర్‌రెడ్డి మాజీ ఆర్టీసీ చైర్మెన్ సంజీవరెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకుడు, అయూబ్ ఖాన్ బల్వంత్ రెడ్డి కాస్ తదితరులు మాట్లాడారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

పనికిరాని వ్యర్థాలకు నిప్పు పెట్టిన వ్యక్తులు



భారీ స్థాయిలో చెలరేగిన మంటలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజరాహిల్స్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో శుక్రవారం వ్యర్థాలకు గుర్తు తెలియన వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో ఆ పరిధిలో నిప్పు భారీ స్థాయిలో పెరిగిపోవడంతో స్థానిక ప్రజలు కొద్దిసేపు భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఫైర్స్ సిబ్బందికి సమాచారమివ్వగా ఘటనాస్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. మంటలకు కారకులైన వారిపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ శానిటైజేషన్ అధికారులు సిబ్బంది వ్యర్థాలకు నిప్పంటించే ప్రక్రియను అత్యధికంగా పారిశుధ్య కార్మికులే ఉంటారని స్థానికులు తెలపడంతో వారిని కూడా విచారించాలని అధికారులకు తెలిపారు. వేసవి కాలం కావడంతో ఇటువంటి సంఘటనలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సోమాజిగూడ డివిజన్ మూడు చోట్ల శుక్రవారం వివిధ రకాల అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఓటింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : డా.పల్లాటి.నరేష్



నవతెలంగాణ-ఓయూ

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగిం చు కోవాలని నెక్లెస్ రోడ్డులో సైఫాబాద్ ఎన్సీసి క్యాడేట్ల అవగాహన నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్సీసి ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్ కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతీ భారతీయుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ సైఫాబాద్ సైన్స్ కాలేజీ ఎన్సీసి క్యాడెట్లు ర్యాలీ నిర్వహించి నెక్లెస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశ్వనగరమైన హైదరాబాదులో పోలింగ్ శాతం పెంచాల్సిన అవసరం నగర పౌరుల పైన వుందని విజ్ఞప్తి చేశారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ చాలా శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. సామాజిక బాధ్యతతో కార్యక్రమం నిర్వహించిన ఎన్‌సీసీ ఆఫీసర్‌ను, క్యాడేట్లను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్ అభినందించారు.

'అవివేకంతో మాట్లాడుతున్న నరేంద్ర మోడీ'



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తామనడం హేయమైన చర్యని జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ అభివర్ణించారు. శనివారం గాంధీభవన్‌లో నాగరి ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ రక్షణ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగం వైపు చూస్తుంటే మోదీ మాత్రం అవివేకంతో మాట్లాడుతున్నారని, భారత రాజ్యాంగం ద్వారానే ఒక బీసీ అయినా నీకు అవకాశం దొరికిందన్న విషయాన్ని మర్చిపోయావా అని ప్రశ్నించారు. దేశ ప్రజల మద్దతుతో పాలన సాగించాలని, నియంత పాలన మానుకొనుకోవాలని హితవు పలికారు. అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు జయంతి సందర్భంగా గాంధీ భవంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ జనరల్ సెక్రెటరీ శ్యామ్ నాయుడు, ఏ-బ్లాక్ అధ్యక్షులు బబ్లు, భవాని రమేష్, దెయ్యాల దాసు, బోదాస్ నాగార్జున, ఆంజనేయులు, పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి



- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కారు గుర్తుకు ఓటు వేసి, రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా, మూసాపేట్ డివిజన్ బబ్బుగూడ, కబీర్ నగర్‌లలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణతో కలిసి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీ అధ్యక్షులు బోడ శ్రీనివాస్, జోసెఫ్ ,మాజీద్, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటి టౌన్షిప్‌లో నూతనంగా నిర్మించిన వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను నేడు సాయంత్రం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రముఖ వ్యాపారవేత్త అనుముల కొండల్ రెడ్డి, గౌరవ అతిథులుగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె. పి. వివేకానంద, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , స్థానిక కార్పొరేటర్ల హాజరుకానున్నారని పాఠశాల వన్ ఆఫ్ ది డైరెక్టర్ వనజా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రుల స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు.

జంట నగరాలకు అన్ని సౌకర్యాలు కల్పించింది కాంగ్రెస్సే



- దానంను గెలిపిస్తే కేంద్రమంత్రిని చేస్తా సీఎం రేవంత్ రెడ్డి
- కేటీఆర్ చరిత్ర అంత నావద్ద ఉంది : దానం

నవతెలంగాణ-ఓయూ

జంట నగరాలకు మొదట కృష్ణా జలాలు, ఆ తర్వాత గోదావరి జలాలు తరలించి నగర ప్రజల దాహార్తిని తీర్చిన పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్మండి వద్ద జరిగిన రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. ఫ్లైవర్స్, మెట్రో రైలు తీసుకొచ్చి నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలు తగ్గట్టుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పరిశ్రమలు తప్ప ఈ 10 సంవత్సరాలపాటు గత ప్రభుత్వం ఒక్క పరిశ్రమ తీసుకురాలేదని విమర్శించారు. నేడు కేటీఆర్ శిల్పారామం వద్ద సెల్ఫీలు తీసుకుంటున్నారని.. ఆ శిల్పారామం నిర్మించింది కాంగ్రెస్సేనని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్‌ను గెలిపిస్తే కేంద్రమంత్రిని చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 2021లో వరదలు వస్తే కిషన్ రెడ్డి పది పైసలు కూడా తేలేదన్నారు. త్వరలోనే ఓయూ వీసీతో మాణికేశ్వరి నగర్ వాసులను కూర్చోబెట్టి సమస్య పరిష్కరించి ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సీఎం హామీ ఇచ్చారు.

దానం నాగేందర్ మాట్లాడుతూ కేటీఆర్ చరిత్ర అంతా తన వద్ద ఉందని, త్వరలో సీఎంకు అంతా చెబుతానని హెచ్చరించారు. కిషన్ రెడ్డి తిరుపతికి , హజ్‌కు వెళ్లే వారికి కూడా లెటర్ ఇవ్వడని, ఇలాంటి మంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాం సంతోష్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, కోట నీలిమ, మోతె శోభన్ రెడ్డి, ఉమాదేవి సజన్ , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్య క్రమశిక్షణతో 10 తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించినమని సెయింట్ హన్నాస్ స్కూల్ చైర్మెన్ ఎం.సాల్మన్ రాజ్ అన్నారు. శనివారం తిలక్ నగర్ సెయింట్ హన్నాస్ స్కూల్లో ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సునీల్ దేవిడ్, రెక్టర్ ఆర్య చైర్మెన్ సాల్మన్ రాజ్ ప్రిన్సిపాల్ బబ్లు తదితరులు పాల్గొని విద్యార్థులను సన్మానించారు. పదికి పది ర్యాంకు తెచ్చుకున్న నక్షత్రాన్ని, ఇతర విద్యార్థులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

చిన్నారి కలశకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



- ప్రపంచంలో అతి పిన్న వయస్కురాలైన సమాజ సేవకురాలిగా గుర్తింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుతేజం చిన్నారి కలశకు గౌరవ డాక్టరేట్ వరించింది. ప్రపంచంలో అతి చిన్న వయస్కురాలైన సమాజ సేవకురాలిగా గుర్తింపు పొందారు. 'అక్షర కలశం' అనే జ్ఞాన జ్యోతిని వెలిగించి ఎందరో చిన్నారుల జీవితాల్లో వెలుగులు పంచుతుంది. విభిన్న రంగాల్లోని విశిష్ట సేవలు అందించిన మహిళా మూర్తులను గుర్తిస్తూ, వారిని గౌరవిస్తూ 'మార్వలెస్ ఉమెన్' పురస్కారాలతో సత్కరిస్తుంది. 'గ్రీన్ రన్' పేరిట పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో లోతైన అవగాహన కోసం పాటుపడుతుంది. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తుంది. చిన్నారి కలశ తన సేవలను దేశ సరిహద్దులు దాటి విస్తరించింది. ఎన్నో దేశాల అవార్డులు, రివార్డులు తనను వరించాయి. అవన్నీ ఒక ఎత్తు, ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ అందించిన గౌరవ డాక్టరేట్ మరో ఎత్తు. సామాజిక సేవా రంగంలో ఆ చిన్నారి చేసిన సేవను గుర్తించి లండన్ పార్లమెంటు భవనంలో.. చిన్నారి కలశ నాయుడు 'ప్రపంచవ్యాప్తంగా అతిచిన్న వయస్కురాలైన సమాజ సేవకురాలు'గా అరుదైన గుర్తింపు సొంతం చేసుకుంది. పలు దేశాల్లో చిన్నారి కలశ అందించిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ పురస్కారం, గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. బ్రిటీష్ పార్లమెంట్, గౌరవ పార్లమెంటు సభ్యులు, గ్రేట్ బ్రిటన్‌లోని ఇండియన్ హైకమిషనర్, అనేకమంది ప్రముఖులను ఉద్దేశించి చిన్నారి కలశ రెండు నిమిషాల పాటు అద్భుతంగా ప్రసంగించారు. కలశ నాయుడు గురించి లండన్ పార్లమెంట్లో రెండు నిమిషాల నిడివి గలిగిన ఆడియో విజువల్ ప్లే చేశారు. అతి ముఖ్యమైన పార్లమెంటు క్వశ్చన్ అవర్‌లో భాగం కావాల్సి వచ్చినందున గ్రేట్ బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఈ కార్యక్రమంలో భాగం కాలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. అంతేకాక చిన్నారి కలశ నాయుడు కఠోర శ్రమ, నిబద్ధతను గుర్తించి, గౌరవించుకోవడం ఒక సదవకాశం అని, ఇంత చిన్న వయసులో తను అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని, ఈ పురస్కారం తనకు మేం అందించే గౌరవం, విశ్వ మానవ సేవలో ఈ చిన్నారి అత్యుత్తమ శిఖరాలు అందుకోవాలని ఆశిస్తున్నాను అని అన్నారు. చిన్నారి కలశ నాయుడిని తనతో కలిసి ఒక ప్రత్యేక హై-టీ పంచుకోవాల్సిందిగా ఆహ్వానం పలుకుతూ, తన అత్యద్భుత సేవలు, ఈ వ్యక్తిగత విజయానికి ప్రతిగా ప్రతిష్టాత్మకమైన లండన్ పార్లమెంట్ సందర్శించాల్సిందిగా వ్యక్తిగత ఆహ్వానం అందించారు.

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్, బృందావనం కాలనీలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలన్నారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందన్నారు.ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయలేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్‌దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశంలో గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పాస్టర్లతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి పూర్తి స్థాయి మద్దతు తెలియచేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాననీ తెలియజేసారు. క్రైస్తవ సమాజం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారనీ, క్రైస్తవుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుద్దారని, క్రిస్మస్ వేడుకలలో భాగంగా దుస్తుల పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు. అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటు రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఒక తండ్రిగా ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచేవారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE CUM FAMILY COURT : R.R.DISTRICT COURTS, AT: KUKATPALLY
F.C.O.P. No. 152 OF 2023

Between:-
Smt.Roopa ... Petitioner
AND
Mr. V.Beemudu ...Respondent

To,
Mr.V.Beemudu, S/o.V.Manyam, R/o.2-40, Thimmapalli Village, Opposite Bus Stop, Keesara Mandal, R.R.District, Telangana 501301.

Take notice that, the above mentioned petitioner has filed a petition against you for divorce. Take notice that, the matter is posted on **16-05-2024** for your appearance. You are hereby informed to appear in the court at 10.30AM on that day either in person or through your counsel, failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

//BY ORDER OF THE COURT//
Sd/- **B.V.N.L.LATHA,**
Advocate,
Office at Flat No.204, Prameela Enclave, Sangeet Nagar, Kukatpally, Hyderabad, Telangana.
Mobile No. 8008369818

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVILJUDGE, CITY CIVIL COURT, AT:: HYDERABAD
O.S. No.117of 2024

Between:
Sri. A. H. Rama Krishna Rao, **...Plaintiff**
AND
Sri. Paravasthu Krishna **...Defendant**

To,
Sri. Paravasthu Krishna, S/o.Not Known to the Plaintiff, Age: Major, Occ: Advocate, R/o. Flat No. 201, Vaishnavi Apartments, Lakdikapul, Hyderabad-500 004.
...Respondent/Defendant

Please take notice that the above suit is filed by the plaintiff for recovery of money **Rs.17,15,333/-** and subsequent interest on the aforesaid amount @ 24% p. a. from the date of filing of the suit and the case is posted to 14-06-2024 for your appearance. If you fail to appear in the above said Court on the above said day at 10:30 A.M., in person or thorough Advocate, the case will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT//
(VAMARAJU SRI KRISHNUDU)
Advocate
Flat No.F2, Block-34, H.No.2-1-593, Station Road, Vidyanagar, Hyderabad-500 044,
Phone: 9848058836
Date:02-05-2024, Place:Hyderabad

PUBLIC NOTICE

To
Sri.Thummalapally Vijaya Vardhan Reddy,S/o. T.Vishnuvardhan, H.No.8-4-12/A/7P,Anjireddy Colony, Karmanghat, Almasguda,Ranga Reddy Dist, Hyderabad-500 079.
Sir,
Under the Instructions of my client Sri D.Vikas S/o D.DurgaPrasad,you both have entered into Regd Agreement of sale cum GPA (Registered,at SRO,Kukatpally) dated on: **10.02.2016** to purchase **plot No. 844, admeasuring 300 Sq.Yards, Situated at TNGO's Colony,Mailardevpally, Rajendra nagar, Hyderabad.** The balance sale consideration of Rs.11,00,000/- and to get the sale deed executed and registered. But inspite of repeated reminders you did not turn up to pay the balance sale consideration and the time fixed for completion of contract of amount payment of balance sale consideration is already lapsed, after 3 years from the date of agreement as per terms of the agreement of sale cum GPA dated on: 10-02-2016. There after there is no Agreement in force between My client and you.
My Client states that he is canceling the Agreement of Sale cum GPA under this Notice and the advance amount of Rs.1,00,000/- (Rupees One Lakh only), which is paid by you, is hereby forfeited, as you failed to perform your part of contract with in the stipulated time.
My client states that there is **no agreement of sale cum GPA inforce in between my client and you after 11-02-2019** and my clientis at liberty to deal with his plot as per his wish.

Sd/-N.K.PRAKASH (Advocate)
off:H.No.1-9-1113/25,Vidyanagar ,Hyderabad-500044, Cell:93999 33374

PUBLIC NOTICE

MINOR PROPERTY SALES BUYER ISGARDIAN CUM MINOR DAUGHTER FATHER IS A SELLER NAMED KURESH YAKUBBHAI DHARIWALA R/O 9-7-99/4 SAI SAGAR ENCLAVE,TIRUMALAGIRI, HYDERABAD. REGISTERED SALE DEED NO1180/2020, SRO-SECUNDERABAD, PROPERTY ON THE NAME OF **BABY INSIYA KURESH DHARIWALA D/O KURESH Y DHARIWALA. BUYER 1. Mohammed jallel s/o Mohammed chote miya2. Nusarath Begum W/o Mohammed jallel.**
Both are resident of 2-3-151/T1 Nallagutta, Secunderabad. , HYD IS READY TO PURCHASE THE PROPERTY . CELL NO. 8096806136. FURTHER ANY ISSUES BUYER AND SELLOR ARE RESPONSIBLE.

IN THE COURT OF THE HON'BLE XIV JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
I.A.No: 849 of 2023
IN
OS.NO.843 OF 2023

Between:
Malakapuram Thirumalesha ...Petitioner/Plaintiff
AND
S.Raghava Reddy & 2 others ...Respondents/Defendants

To,
Respondents No:1] S.Raghava Reddy, S/o.Late S.Narasimha Reddy, Aged about 43 yrs, Occ: Business, R/o.Flat No.302, Dhyanish Tower, Plot No.140, Sardar Patel Nagar, Kukatpaly, Hyderabad-500 072.
2]Vempati Kranthi Kumar, S/o. V.Srinivas, Aged about 35 yrs, Occ: Business, R/o.H.No.4-3-150/P4, Hayathnagar Village and Mandal, Ranga Reddy District.
3]B.Anji Reddy, S/o.Not Known to the Plaintiff Aged about Major, Occ: Business, R/o.H.No.2-3-280, Sai Nagar Colony, Nagole, Ranga Reddy District.
The above mentioned Plaintiff has filed the present suit for Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in newspaper to the Respondents No:1]S.Raghava Reddy, S/o.LateS.Narasimha Reddy, 2] Vempati Kranthi Kumar, S/o.V.Srinivas, 3]B.Anji Reddy, S/o.Not Known to the Petitioner in the above Petition. Hence You are hereby required to appear before this Hon'ble court **on 15-06-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//By order of the Court//
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,
Alakapuri Colony, HYDERABAD

N THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM- XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, CYBERABAD AT: RAJENDRANAGAR.
O.S.NO.198 OF 2024

Between:
1.Smt.NallagondaVenkata Naga Lakshmi, W/o.Late Vajreswara Sharma Yabaluri, Aged about; 65yrs, Occ; Housewife,
2.Smt.RanishanthaTejeswini, D/o.Late Vajreswara Sharma Yabaluri, W/o.Konuru Santosh Lakshmikanth, Aged: 31 yrs, Occ; Housewife,
Both are presently R/o.5-17, Behind ZPH School,Manikonda Gardens,Manokonda Puppala guda-500075, Rangareddy Dist. Telangana
...Plaintiffs
AND
1.The Tahsildar,
2.All Concerned.
...Defendants

NOTICE

The Defendants are hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Plaintiffs as the legal heirs of Late Vajreswara Sharma Yabaluri, who died **on 15.07.2020.** The above Hon'ble Court ordered for taking out publication against the Defendants and posted said suit **on 28.06.2024** for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble Court **at 10.30 A.M.** either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble Court will proceed and dispose of suit hearing the other parties to suit .

(BY ORDER OF THE COURT)
Sd/-
BHIKSHESHWAR PIPPALAPALLI,
Advocate
1-7-392/10/A, Bakaram, Musheerabad, Hyderabad-500 020, Ph : 9848011859

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT:HAYATHNAGAR
O.S.No: 548 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & Others ...Plaintiffs
And
P.Laxmaiah & Others ...Defendants

To,
Defendant No: 2] S.pandu S/o.S.Venkaiah, Aged 71yrs, Occ: Retd.Employee, R/o.H.No:11-8, New Gaddiannaram,Dilsukhnagar, Hyderabad-60.
The above mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered sale Deeds which are void and not binding on the plaintiffs and Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in newspaper to the Defendant No:2] S.Pandu in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **05-06-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//By order of the Court//
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,
Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE XIV JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO.843 OF 2023

Between:
Malakapuram Thirumalesha ...Plaintiff
AND
S.Raghava Reddy & 2 others ...Defendants

To,
Defendant No: 1] S.Raghava Reddy, S/o.Late S.Narasimha Reddy, Aged about 43 yrs, Occ: Business, R/o.Flat No.302, Dhyanish Tower, Plot No.140, Sardar Patel Nagar, Kukatpaly, Hyderabad-500 072.
2]Vempati Kranthi Kumar, S/o. V.Srinivas, Aged about 35 yrs, Occ: Business, R/o.H.No.4-3-150/P4, Hayathnagar Village and Mandal, Ranga Reddy District.
3]B.Anji Reddy, S/o.Not Known to the Plaintiff Aged about Major, Occ: Business, R/o.H.No.2-3-280, Sai Nagar Colony, Nagole, Ranga Reddy District.
The above mentioned Plaintiff has filed the present suit for Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in newspaper to the Defendant No:1]S.Raghava Reddy, S/o.Late.S.Narasimha Reddy,2]Vempati Kranthi Kumar, S/o.V.Srinivas, 3]B.Anji Reddy, S/o.Not Known to the Plaintiff in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 15-06-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//By order of the Court//
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,
Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

PUBLIC NOTICE

Notice is hereby given to the General Public that one Original Link Registered Agreement of Sale Cum General Power of Attorney No.5566 of 2013 dated 09-07-2013, and Parent Document Registered Sale Deed Doc No.6449 of 2013 dated 19-08-2013 registered at The Seal of Sub-Registrar Rajendra nagar Class-II, Haveli-10 executed in favour of **Smt.K.MALLAMMA W/o. Sri.K.Shankaraiah** which my Client **Mr.Mudavath Rekya Naik S/o.Takur Naik,** R/o.6-2-193/14/20/1/P, Sri Krishna Nagar, Shivarampally, Rajendra nagar, K.V.Rangareddy, Telangana-500052, Phone No.9959641988, with respect to the property mentioned in the Schedule are lost/misplaced in transit **on 17-11-2023** from my clients custody and the same are not traceable.
Any persons who has/have any claim, right, title and interest in the said documents and / or any persons coming into possession of the aforesaid documents is/are having knowledge of its whereabouts are hereby requested to intimate the undersigned forthwith about the same at the above address for examination and such further actions as may be advised.
Any persons receiving or dealing with the said documents would do so at their own risk and responsibility and my client will not be liable in any manner whatsoever for any loss incurred on account of any such dealing. In the event no information is received by the undersigned **within 7 days** from date hereof, the original Registered ASGPA No.5566 of 2013 dated 09-07-2013 and Sale Deed vide Doc No.6449 of 2013 dated 19-08-2013 shall be treated as irretrievably lost and request shall be made to The Seal of Joint Sub-Registrar Rajendranagar Hills Class-II, Haveli-10 for issuing a Certified True copy of the lost document, which will be treated as the original one for all the intent and purposes thereof.

Schedule of Property

All all that the House Bearing Municipal No.6-11-139, in Survey No.26, admeasuring 90 Sq.yards or 75.24 Sq.meters, with a Plinth area 200 Sq.feet (ACC), Situated at Shivarampally Paigha Village, Rajendranagar Municipality, Ranga Reddy District, with the following boundaries.

DHARMENDER PRASAD
Advocate
H No: 6-1-95/59 PLOT No: 59, Anitha Enclave, Near Foot Ball Ground, Yapral, Malkajgiri-MedchalDist, Hyderabad – 500004.
Ph: 9866572247 / 9866854967

IN THE COURT OF ADDL. JUNIOR CIVIL JUDGE, YADADRI-BHONGIR DISTRICT AT: BHONGIR
O.S.No.27 of 2020

Between:
Smt.A.Pushpa. ...Plaintiff.
AND
Smt.Rasala Pentamma and others. ...Defendants.

To
Sri.Kondal Reddy, S/o BaiReddy, aged 47yrs, Occ: Agriculture, R/o H.No:3-2-30, Kamalanagar, Hyd
Take notice that above named plaintiff has filed the above suit against you for perpetual injunction and other reliefs in respect of schedule property as mentioned in the suit. The above suit is posted **on 13-06-2024 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court. Therefore you are hereby directed to appear before the Hon'ble Court either in person or through your pleader on the said date and time, failing which matter will be heard and decided in your absence.

(PUBLISHED AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
T.P.Ravi Shanker
Shaik Mohin Pasha,
Advocates.
#1-9-277/35/2, Lalitha Nagar, Adikmet, Hyderabad
Cell:986689546

BEFORE THE MOTOR [ACCIDENTS CLAIM TRIBUNAL -CUM-ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P.No.225 of 2023

Between:
Mr.Chinthaluri Siva Surnandhir Nadh @ Ch.S.S.Nadh @ CH. Sumandhir @ S.S.Nadh @ CH. Siva Sumandhir Nadh ...Petitioner
AND
Mr.Kanhaiya Mandal & Others ...Respondents

To.
1.Mr.Kanhaiya Mandal S/o Krishnadev Mandal Aged about: 32 yrs, Occ: Driver of the crime Vehicle, R/o.Plot No.19, Viman Nagar Colony, HB Colony, Moula Ali, Hyderabad Medchal, M-GIRI, T.S-500040.
Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance **on 07-05-2024.**
You are advised to appear **on 07-05-2024 at about 10.30 a.m.** before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S.JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
I.A.No.347 of 2023
In
A.S.No.58 of 2016

Between:
Smt.Naheeda Moin ...Petitioner/Appellant
Vs
Md.Iqbal Ali & Others ...Respondents/Respondents

To,
1.Rizwana Begum W/o.Late. Md.Shabbir Ali, Age about 68 yrs, Occ: Household
2.Mohammed Ashraf Ali S/o. Late.Md.Shabbir Ali, Age about 44 yrs, Occ:Private Employee
3.Viquar Fatima D/o.Late. Md.Shabbir Ali, Age about 41 yrs, Occ: Housewife
4.Mohammed Majid Ali S/o.Late. Md.Shabbir Ali, Age about 39 yrs, Occ: Private Employee
5.Mohammed Shoaib Ali S./o Late.Md.Shabbir Ali, Age about 36yrs, Occ:Business
6.Airaj Fatima D/o.Late. Md.Shabbir Ali, Age about 34yrs, Occ: Housewife
7.Mohammed Kamran Ali S/o. Late.Md.Shabbir Ali, Age about 32yrs, Occ: Business
All are R/o.H.No.20-8-74, Syed Ali Chabutra, Hyderabad -500065, Presently residing at H.No.9-6-28, Near rear portion of Saida Function Hall, Champa pet, Nagarjuna Sagar Road, Hyderabad-500059.
...Respondents No.11 to 17
Whereas the above-named Petitioner/Appellant filed the above I.A.No.347 of 2023 Under Order 22 Rule 9 (2) of CPC to set aside the abatement to bring the L. R's of R-2 in A.S.No.58 of 2016 on the file of V Addl. District Judge: Ranga Reddy District at L.B. Nagar.
You are hereby wanted to appear in the court in person or through advocate duly instructed **on 14th day of June 2024 at 10.30.A.M,** failing which, said I.A will be heard and determined ex parte.

(By Order of the Court)
(B.Venkateshwara Reddy)
Advocate
At Villa No.12, Golden Leaves Villas, Sahadev Singh Nagar, Near Jaipuri Colony, Nagole, Hyderabad -500068.
Phone: 9848098052

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT:HAYATHNAGAR
O.S.No: 545 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & Others ...Plaintiffs
And
Akula Basavamma &Others ...Defendants

To,
Defendant No: 3] S.pandu S/o.S.Venkaiah, Aged 71 yrs, Occ: Retd.Employee, R/o.H.No: 11-8, New Gaddiannaram, Dilsukhnagar, Hyderabad-60.
The above mentioned Plaintiff has filed the present suit for Declaration of Title and Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in newspaper to the Defendant No:3] S.Pandu in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 08-05-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//By order of the Court//
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,
Alakapuri Colony, HYDERABAD
Cell: 984894463

TP RAVI SHANKER
Advocate B.Com., LL.B
1-9-277/35/2,
IN THE COURT OF ADDL. JUNIOR CIVIL JUDGE, YADADRI-BHONGIR DISTRICT AT: BHONGIR
O.S.No.62 of 2019

Between:
Sri.M.Samba Siva Rao. ...Plaintiff.
AND
Smt.Rasala Pentamma and others. ...Defendants

NOTICE

To
Sri.Kondal Reddy, S/o.BaiReddy, aged 47 yrs, Occ: Agriculture, R/o H.No: 3-2-30, Kamalanagar, Hyd
Take notice that above named plaintiff has filed the above suit against you for perpetual injunction and other reliefs in respect of schedule property as mentioned in the suit. The above suit is posted **on 08-05-2024 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court. Therefore you are hereby directed to appear before the Hon'ble Court either in person or through your pleader on the said date and time, failing which matter will be heard and decided in your absence.

(PUBLISHED AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
T.P.Ravi Shanker
Shaik Mohin Pasha,
Advocates.
#1-9-277/35/2, Lalitha Nagar, Adikmet, Hyderabad
Cell:986689546

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.No.348 of 2023
IN
A.S.No.58 of 2016

Between:
Smt.Naheeda Moin ...Petitioner/Appellant
Vs
Md.Iqbal Ali & Others ...Respondents/Respondents

To,
1.Rizwana Begum W/o.Late. Md.Shabbir Ali, Age about 68 yrs, Occ: Household
2.Mohammed Ashraf Ali S/o. Late.Md.Shabbir Ali, Age about 44 yrs, Occ: Private Employee
3.Viquar Fatima D./o.Late. Md.Shabbir Ali, Age about 41 yrs, Occ: Housewife
4.Mohammed Majid Ali S/o.Late. Md.Shabbir Ali, Age about 39 yrs, Occ: Private Employee
5.Mohammed Shoaib Ali S/o. Late.Md.Shabbir Ali, Age about 36yrs, Occ: Business
6.Airaj Fatima D/o.Late, Md. Shabbir Ali, Age about 34 yrs, Occ: Housewife
7.Mohammed Kamran Ali S/o. Late.Md.Shabbir Ali,Age about 32yrs, Occ: Business All are R/o.H.No.20-8-74, Syed Ali Chabutra, Hyderabad-500065, Presently residing at H.No.9-6-28, Near rear portion of Saida Function Hall, Champa pet, Nagarjuna Sagar Road, Hyderabad-500059,
...Respondents No.11 to 17
Whereas the above-named Petitioner/Appellant filed the above I.A.No.348 of 2023 under Order 22 Rule 4 of CPC R/w Rule 28 of C.R.P to bring the L.R's of R-2 & to carryout consequential amendments in A.S.No.58 of 2016 on the file of V Addl. District Judge: Ranga Reddy District at L.B. Nagar.
You are hereby wanted to appear in the court in person or through advocate duly instructed **on 14th day of June 2024 at 10.30.A.M,** failing which, said I.A will be heard and determined ex parte.

(By Order of the Court)
B.Venkateshwara Reddy
Advocate
At Villa No.12, Golden Leaves Villas, Sahadev Singh Nagar, Near Jaipuri Colony, Nagole, Hyderabad-500068.
Phone: 9848098052



ఎల్బీనగర్ నియోజక వర్గం చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దుర్గానగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నల్ల రఘు మారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

'రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం'

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న నక్షత్ర కాలనీ, బిన్ త్రిఫ్ కాలనీ, మినీసిటీ కాలనీ, రాయల్ కాలనీ, మెట్రో సిటీ తదితర కాలనీలలో డా.రంజిత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అహ్మద్బాహ్, నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన శ్రీనివాస్, జగదీష్ గౌడ్, జగన్ గౌడ్, అబు బిన్ అలీ, సల్మాన్, అక్సర్ ఖాన్ మహమ్మద్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాద వృత్తి చాలా గొప్పది



• న్యాయమూర్తి ఆర్. తిరుపతి

నవతెలంగాణ - ఎల్బీనగర్

అన్ని వృత్తులలో కెల్లా న్యాయవాద వృత్తి చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ ముఖ్య కార్యదర్శి న్యాయమూర్తి ఆర్ తిరుపతి అన్నారు. ఎల్బీనగర్‌లోని మహాత్మా గాంధీ నాయ కళాశాలలో న్యాయ వాద విద్యనభ్యసించిన విద్యార్థుల వార్షిక వీడ్కోల్ సభను శనివారం మహాత్మా గాంధీ న్యాయ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రతి న్యాయవాదికి కక్షి దారునికి, న్యాయమూర్తికి మధ్య వారధిగా నిలబడేది న్యాయవాది అని అన్నారు. వృత్తికి న్యాయం చేస్తూ ప్రతి పేదవానికి సత్వరం న్యాయం అందించాలని సూచించారు. కేవలం ధనార్జనే కాకుండా వృత్తిలో రాణించాలని కోరారు. ప్రతి న్యాయవాది నిత్య విద్యార్థి అని చెప్పారు. కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల అభివృద్ధిలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాత్ర ఎంతో ఉన్నదని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యం, అధ్యాపకులు డాక్టర్ లక్ష్మి, స్వాతి, డాక్టర్ మూర్తి, కుసుమ, విద్యార్థుల రూపేష్ జాన్వి, సాయి కృష్ణ బిల్ గేట్స్ రెడ్డి పాల్గొన్నారు.

'క్రిస్టియన్' సమావేశంలో సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశాన్ని చింతలకుంట పల్లవి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో క్రిస్టియన్ అసోసియేషన్ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో దేవానంద్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.కెవియస్ జాకబ్, ప్రధాన కార్యదర్శి బి.వి.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సొలొమోను రాజు, రాజేష్, సురేష్, జ్యోతిరాజు, ఏలియా, సైమన్, వెరోనికా, రమణి, దీపికా యువజన నాయకులు రెడ్డి, సన్నీ, నవీన్, జాన్, ఇస్సాకు, మోజెస్, ఆనంద్, కృపావరం, జాన్ శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



నవతెలంగాణ-తుర్కయంజాల్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొంతం వెంకట్ రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రహ్మణపల్లిలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తరపున కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్‌తో కలిసి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరిలో కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయిమైందని.. మెజార్టీకి మాత్రమే ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, మాజీ ఎంపీటీసీ దంపల్ రెడ్డి, బ్యాంక డైరెక్టర్ చేపల యాదగిరి, ఎలిమినేటి మల్లారెడ్డి, ఎడ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల బాల్ రెడ్డి, ఎలిమినేటి తిరుమల రెడ్డి, కొండ్రు బల్ రాజ్, కొండ్రు దానయ్య, కె శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని స్థానిక సీనియర్ నాయకులు వింజమూరి రాఘవచారి అన్నారు. మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ పరిధిలోని స్థానిక కార్యకర్తలు, నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ఉమామహేశ్వర్, చందు యాదవ్, లక్ష్మణ్, సర్బుద్దీన్, కవిత, చెన్ను, అంబిక, రామా దేవి, లలిత, ఉష, బాంబే స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్‌లో మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఐ.ఎస్.సదన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ రాజిరెడ్డినగర్ ప్రాంతానికి చెందిన గోపికృష్ణ మద్యం బాటిళ్ల (40 క్వార్టర్ చీప్ లిక్కర్)ను గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని గోపికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా..సంతోష్ నగర్ పీఎస్ పరిధిలో ఉండే సంజీవ్ కుమార్‌కు మద్యం బాటిళ్లను అందజేస్తున్నట్లు చెప్పాడు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

నగరంలోకి టిమ్ హార్టన్స్ ప్రవేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంతో ప్రియమైన కాఫీ చెయిన్ టిమ్ హార్టన్స్ తన సరికొత్త లొకేషన్‌తో హైదరాబాదులోకి ప్రవేశించింది. ఇది దేశంలో టిమ్ హార్టన్స్ బ్రాండ్‌కు 30వ స్టోర్. ఇనార్బిట్ మాల్‌లో సరికొత్త స్టోర్‌ను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా టిమ్ హార్టన్స్ ఇండియా సీఈఓ తరుణ్ మాట్లాడుతూ "హైదరాబాద్ గొప్ప వారసత్వం, వెచ్చని ఆతిథ్యం మా బ్రాండ్ విలువలతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. ఈ నగరం వివేచనాత్మక రుచుల ప్రియులకు మా సిగ్నేచర్ బ్లెండ్స్, రుచికరమైన ట్రీట్స్‌ను పరిచయం చేసేందుకు మేం సంతోషిస్తున్నాం. హైదరాబాద్‌లో మా తలుపుల గుండా నడిచే ప్రతి అతిథితో చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించేందుకు, శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడానికి మేం ఎదురు చూస్తున్నాం" అని అన్నారు.

ఘనంగా అందెల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్ గ్రామం లోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసిన తర్వాత ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేనా, తోట శ్రీధర్ రెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, దడిగె శంకర్, అనితా ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, బ్యాంక్ డైరెక్టర్ తోటప్రతాప్, సీనియర్ నాయకులు మంత్రి మహేష్ ముదిరాజ్ నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, తోట అరేందర్ రెడ్డి, చేగురి అమరేందర్ రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, మద్రి అంజిరెడ్డి, పాలుబాయ్ శ్రీనివాస్ పాలబాయ్ లక్ష్మణ్, గూడూరు శేఖర్ రెడ్డి, యాలాల ధనపాల్ రెడ్డి, తోట యాదిరెడ్డి, లాలం మహేందర్ యాదవ్, మంత్రి కృష్ణ, మంత్రి శ్రీధర్ మురాజ్, బొద్రమోని భాస్కర్ ముదిరాజ్, జనిగే శ్రీశైలం యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్, తోట సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ సంతృప్తినిస్తుంది



రోజురోజుకూ బంగారం రేట్లు పెరిగిపోతున్నా మంగళసూత్రాలు అందజేత.. కులమతాలకు అతీతంగా అక్కున చేర్చుకుంటారు..



ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ -నాగోల్

సమాజంలో పేదరికంతో అల్లాడుతూ ఒక వైపు వైద్యం, మరోవైపు విద్య అందుకోలేని వారు, చాలీచాలని ఆర్థిక వనరులతో తమ ఆడబిడ్డల వివాహాలను చేయడం కోసం ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి తనకు తోచిన సహాయ సహకారాలను అందించి ఆదుకోవడం తనకెంతో సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు.

ఆయనకు ఆయననే సాటి..

కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సహాయం కోసం తలుపు తట్టి ఆయన వద్దకు వచ్చిన వారికి లేదు, కాదనకుండా అక్కున చేర్చుకుని వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని.. వారికి కావాల్సిన వనరులను తనకు తోచిన విధంగా సమకూర్చి వారి సంతోషాన్ని చూడడంలో ఆయనకు ఆయననే సాటిగా చెప్పుకోవచ్చు. రోజురోజుకూ బంగారం రేట్లు పెరిగిపోతున్నా ఆయన ఏమాత్రం వెనకంజ వేయకుండా ఆశించి తన దగ్గరికి వచ్చిన వారికి కాదనకుండా ఎంతో మంది నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు మంగళసూత్రం, మెట్టెలు, గాజులు, చీరలను విరాళంగా అందించి వారికి అండగా నిలుస్తున్నారు.

నిరంతరం సమాజ సేవే తన తపన..

ఒకవైపు వ్యాపారంలో, మరోవైపు రాజకీయంలో రాణిస్తూనే సమాజ సేవలు, ఆయన సామాజిక వర్గం అయిన వైశ్యులకు ముందుండి సేవలను అందిస్తున్నారు. నిరంతరం సమాజ సేవనే తన తపనగా ఉన్న నేతలను చట్టసభల్లోకి పంపితే పేదలు, బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంలో మరింత అండగా నిలుస్తారు. నిత్యం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్న నాయకులను ఆయా రాజకీయ పార్టీలు కూడా ఆలోచించి వారికి పార్టీలలో గాని, సీట్ల కేటాయింపులో గాని ప్రాధాన్యత కల్పిస్తే.. ఆ పార్టీలు మనుగడకు ఎంతో ఉపయోగపడుతుంది.

ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా నవతెలంగాణ సంప్రదించగా.. ఉప్పల శ్రీనివాసగుప్త మాట్లాడుతూ ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న వైశ్య కార్పొరేషన్ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం, వెంటనే కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.

ఆర్యవైశ్యుల్లోనూ నిరుపేదలున్నారు..

అన్ని వర్గాలలో ఉన్న మాదిరిగానే ఆర్య వైశ్యులలో కూడా నిరుపేదలు ఉన్నారని అన్నారు. కేవలం వ్యాపారాన్నే కులవృత్తిగా నమ్ముకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. కానీ కాలానుగుణంగా అన్ని కులాల వారు వ్యాపారాల వైపు వెళ్లగా..దీంతో వ్యాపారాన్ని నమ్ముకున్న వైశ్యులకు ఒకవైపు వ్యాపారాలు సక్రమంగా నడవక ఇతర పనులుపై అవగాహన లేకపోవడంతో రోజురోజుకూ పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వైశ్య కార్పొరేషన్ ఎంతో అండగా నిలుస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆర్యవైశ్యులకు రుణాలు అందించాలి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా గాని, వైశ్య కార్పొరేషన్ ద్వారా గాని ప్రత్యేక నిధులను కేటాయించి ఆర్యవైశ్యులకు వ్యాపారాలలో నిలదొక్కునేందుకుగాను రుణాలను అందించాలని, అదేవిధంగా పేదరికంతో చదువులకు దూరం అవుతున్నటువంటి వైశ్యుల పిల్లలకు ఆర్థికంగా స్కాలర్‌షిప్‌లను అందించి వారి ఉన్నత చదువులకు ఎదిగే విధంగా కృషి చేయాలని ఉప్పల శ్రీనివాస గుప్త కోరారు. ఆర్యవైశ్యులు కూడా కేవలం వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజికంగా, రాజకీయంగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నాం..

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో వైశ్య కార్పొరేషన్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పూర్తి విశ్వాసంగా ఉన్నామని, దీంతో ఆర్యవైశ్యుల ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా అండగా నిలుస్తూ.. జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఉప్పల శ్రీనివాస గుప్త హామీ ఇచ్చారు.

33 జిల్లాల్లో పర్యటించి..కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం..

కాంగ్రెస్ పార్టీ నాయకునిగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటించి.. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు అమలు పరుస్తున్న 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారిని చైతన్య పరిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఇంకా అన్ని వర్గాల ప్రజలను, యువతను కలుపుకొని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ ఎంపీల గెలుపు కోసం పని చేస్తానని అన్నారు.

దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ స్వచ్ఛమైన ప్రజా పాలన అందిస్తూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని కొనియాడారు. మనకోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాధించుకుందామని ఉప్పల శ్రీనివాస గుప్త రాష్ట్ర ప్రజలకు ఆయన పుట్టిన రోజు సందర్భంగా పిలుపునిచ్చారు.



దిల్‌సుఖ్‌నగర్ 'మలబార్'లో వజ్రాభరణాల ప్రదర్శన

నవతెలంగాణ - ఎల్బీనగర్

దిల్‌సుఖ్ నగర్‌లోని మలబార్ గోల్డ్ షో రూమ్‌లో మే 4 నుండి 12 వరకు డైమండ్స్ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్నట్లు దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ స్టోర్ హెడ్ రదీష్ తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద జ్యువెలరీ సంస్థలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దిల్ సుఖ్ నగర్ షోరూంలో శనివారం కస్టమర్స్ డైమండ్స్ షోను ప్రారంభినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులు వజ్ర ఆభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డైమండ్ షోలో రోజు ధరించే నగలతో పాటు వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలు, నూతన డిజైన్లను ప్రదర్శనలో ఉంచుతున్నట్లు తెలిపారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతతో వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్లతో విలువలతో కూడిన పారదర్శక ధరలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆభరణాలకు జీవితకాలం ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలు తిరిగించేటప్పుడు బంగారానికి 100% విలువ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు స్వచ్ఛమైన హెచ్‌యుఐడి బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్లు నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ మరియు జీఐఎ ధ్రువీకరించిన వజ్ర ఆభరణాలు గ్యారెంటీ నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ అనలైజర్ జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానం తమ సంస్థ అందిస్తున్నట్లు తెలిపారు. ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా-ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, సింగపూర్, మలేషియా, ఓమన్, కువైట్, దుబాయ్, ఇతర దేశాల్లో 350 బ్రాంచ్‌లను విస్తరించుకొని ముందుకు సాగుతుందని స్టోర్ హెడ్ రదీష్ వివరించారు.



'పట్నం సునీతను గెలిపించండి'



నవతెలంగాణ - హస్తినాపురం

మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ ఓటర్లను అభ్యర్థించారు. హస్తినాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని కస్తూరి కాలనీ, భాగ్యనగర్ ఫేస్ 2, సాయి తిరుమల ఎంక్లేవ్ కాలనీ, హస్తినాపురం నార్త్ కాలనీ, గోకుల్ ఎంక్లేవ్, ఇంద్ర కాలనీ ఫేస్ 1, ఫేస్ 2 కాలనీలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హార్డ్ వర్క్ కంటే.. స్మార్ట్ వర్క్ చేయాలి..

ఐఏఎస్, ఐపీఎస్ కావాలని అందరూ కలలు కంటారు... కానీ ఆ కలని కొందరు మాత్రమే నిజం చేసుకుంటారు. ఇలా తన కలను నిజం చేసుకుంది పాలమూరు ఆడబిడ్డ **దోనూరు అనన్య రెడ్డి.** సివిల్ సర్విసెస్ 2023 ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతంగా ప్రిపేర్ అయి మొదటి ప్రయత్నంలోనే ఇంత గొప్ప ర్యాంక్ తెచ్చుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన ఆమెతో మానవి సంభాషణ...





మీ బాల్యం, విద్యాభ్యాసం గురించి చెప్పండి...

అడ్డాకుల మండలం, పొన్నకల్ గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా మాది. చిన్నతనమంతా అక్కడే గడిచింది. స్కూలింగ్ కూడా అక్కడే. పదో తరగతి మాత్రం గీతమ్ హైస్కూల్లో పూర్తి చేశాను. నాన్న సురేష్ రెడ్డి, ఊళ్ళో వ్యవసాయం చేయిస్తూ, సొంతంగా వ్యాపారం కూడా చేస్తారు. అమ్మ మంజుల, గృహిణి. నాకు ఓ చెల్లెలు వుంది. తన పేరు చరణ, ఇంటర్ చదువుతుంది. కలక్టర్ అయితే ప్రజలకు సేవ చేయొచ్చని నా చిన్నతనంలో మా తాతయ్య ఎప్పుడూ అంటుండేవారు. అది నా మనసులో బాగా ఉండిపోయింది. అంతే కాక మొదటి నుండి ఆర్ట్స్ కోర్సులంటే బాగా ఇష్టం. అందుకే పదో తరగతి తర్వాత ఇంటర్‌లో ఆర్ట్స్ తీసుకున్నా. హిస్టరీ, జాగ్రఫీ, సివిక్స్ నా సబ్జెక్ట్.

అందరూ ఇంజనీరింగ్, మెడిసిన్ అంటున్న రోజుల్లో మీరు ఈ కోర్సు తీసుకుంటే ఇంట్లో ఏమీ అనలేదా?

ఒకసారి ఆలోచించుకో అన్నారు. అయితే చిన్నప్పటి నుండి అన్ని సబ్జెక్ట్స్‌లో బెస్ట్‌గా ఉండేదాన్ని. అయితే నా ఇష్టాన్ని ఇంట్లో వాళ్ళు కాదనలేదు. కాబట్టి ఈ కోర్సు తీసుకున్నాను. ఇంటర్ తర్వాత ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌస్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. అయితే అప్పటి వరకు సివిల్స్ రాయాలా వద్దా అనేది కచ్చితంగా నిర్ణయించుకోలేదు. డిగ్రీ ఫైనల్ ఇయర్ అప్పుడు సివిల్స్‌పై సీరియస్‌గా దృష్టి పెట్టాను. ఇంటర్‌లో ఉన్నప్పుడే సివిల్స్ గురించి కొన్ని బేసిక్స్ నేర్పించారు. సివిల్స్‌కి ప్రిపేర్ కావాలి అనుకున్నపన్పుడు ఆంత్రోపాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. రెండేండ్లు దీనిపై కూర్చున్నాను. సెలక్ట్ అవుతానని అనుకున్నాను కానీ మూడో ర్యాంకు వస్తుందని ఊహించలేదు.

మీ ప్రిపరేషన్ ఎలా సాగింది..?

ఇంటర్ నుండే పేపర్ చదవడం అలవాటయింది. డిగ్రీకి వెళ్ళిన తర్వాత కరెంట్ అఫైర్స్ రెగ్యులర్‌గా ఫాలో అయ్యేదాన్ని. అలాగే క్లాస్ పుస్తకాలతో పాటు ఫిక్షన్, నాన్‌ఫిక్షన్ బుక్స్ బాగా చదువుతుండేదాన్ని. దాంతో చదివే అలవాటు పెరిగింది. మూడు రోజులకు ఒక బుక్ పూర్తి చేసేదాన్ని. డిగ్రీ ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు కరోనా రావడంతో ఢిల్లీ నుండి ఇంటికి వచ్చేశాను. అప్పుడు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. 2021లో నా అసలు ప్రిపరేషన్ మొదలుపెట్టాను. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఉన్నప్పుడు ఆంత్రోపాలజీ సబ్జెక్ట్‌కు మూడు నెలలు ఆన్‌లైన్ కోచింగ్ తీసుకున్నాను. కానీ ఫుల్ టైం ప్రిపరేషన్ మాత్రం జూన్ 2021 నుండి మొదలుపెట్టాను.

సివిల్స్‌కి ప్రిపేరయ్యే వారికి మీరిచ్చే సూచనలు..?

డిగ్రీలో ఉన్నప్పుడే చదవడం, రాయడం మొదలుపెట్టాలి. ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. పరీక్షలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలి. ఈ ఎగ్జామ్ ఓ లాంగ్ జర్నీ లాంటిది. ప్రిపేరయ్యేటప్పుడు ఎన్నో అనుమానాలు వస్తుంటాయి. అయితే దీన్ని మనం ఎందుకు ఎంపిక చేసుకున్నాం అనే విషయంలో ఓ స్పష్టత వుంటే కచ్చితంగా సాధిస్తాం. ఒక్కసారి ఫెయిల్ అయినా కుంగిపోవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ పరీక్షల్లో అది చాలా సహజం. మరింత పట్టుదలతో ప్రిపేర్ అవ్వాలి.



మొదటి సారే మూడో ర్యాంక్... ఎలా సాధ్యమయిందను కుంటున్నారు?

మొదట నేను ఈ ఎగ్జామ్స్ గురించి బాగా విశ్లేషణ చేశాను. ఏడాదిన్నర దీని కోసం కేటాయిస్తే సరిపోతుందనిపించింది. అయితే ఎంత టైం కేటాయిస్తున్నాం అనేది కాదు ఎంత క్వాలిటీ టైం కేటాయిస్తున్నామనేది దీనిలో ముఖ్యం. ప్రిలిమ్స్‌కి ప్రిపేరయ్యేటప్పుడు ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారు, ఏ సబ్జెక్ట్ నుండి ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయి, దానికి తగ్గట్టు నోట్స్ ఎలా తయారు చేసుకోవాలి, ప్రాక్టీస్ ఎలా చేయాలి, ఎగ్జామ్ హాల్లో టెన్షన్ లేకుండా రాయాలంటే ఎలా ప్రిపేరవ్వాలి వీటిపై దృష్టి పెట్టాను. అలాగే మెయిన్స్‌కి కూడా ఇలాంటి జాగ్రత్తలే తీసుకున్నాను. అన్నిటికంటే ముఖ్యంగా గతంలో టాప్ ర్యాంకర్లు వచ్చిన వారు ఎలా రాశారు, ఇంటర్వ్యూలో ఎలా మాట్లాడారు ఇలాంటి వీడియోలు బాగా చూసేదాన్ని. చదవడంతో పాటు వాటి విశ్లేషణకు టైం బాగా కేటాయించేదాన్ని. ఈ విశ్లేషణ నాకు ప్లెస్ పాయింట్ అయిందనుకోవచ్చు. గత టాపర్స్ నుండి నేను నేర్చుకున్నది ఏమిటంటే ఒకరు చెప్పింది విని దాన్ని ఫాలో అవ్వడం కాదు. మన ప్లానింగ్ మనకు తగినట్టు ఉండాలి. మరో విషయం బ్లయిండ్‌గా వెళ్ళొద్దు. అంటే ఏదైనా ఒక పుస్తకం చదువుతున్నామంటే దాని నుండి మనం ఏం నేర్చుకున్నామో ఓ స్పష్టత ఉండాలి. ఏదో చదివామంటే చదివామని కాదు. ప్రతి దాంట్లో మనకు ఉపయోగపడే అంశం ఏముందో దాన్ని అవగాహన చేసుకుంటే అప్పుడు చదివినా, రాసినా ఫలితం ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే చిన్న పని చేసినా సూక్ష్మంగా ఆలోచించాలి.

పోస్టింగ్ వచ్చిన తర్వాత మీ పని ఎలా ఉండాలని కోరుకుంటున్నారు?

మాకు ఇచ్చే జిల్లాను బట్టి అక్కడ అవరాలు, పరిస్థితులను బట్టి కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వస్తుంది. అయితే మొత్తంగా చూసినప్పుడు ప్రజలకు అర్థమయ్యే పాలన అందించాలని నా కోరిక. ఎందుకంటే ఇప్పటికీ చాలా మంది అధికారులు, పోలీసులను కలవాలంటే భయపడుతున్నారు. అలాంటి ఫీలింగ్ పోగొట్టాలి. అప్పుడు వారి సమస్యలను పరిష్కరించగలుగుతాం. మా పని కూడా సక్రమంగా చేశామనే తృప్తి ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలు కేంద్రంగా ఉండాలి. అలాగే విద్యపై కూడా దృష్టి పెట్టాలనుకుంటున్నాను. ఎందుకంటే దేశం అభివృద్ధి చెందాలంటే విద్య చాలా అవసరం. ఒక ఇంట్లో ఒక జనరేషన్ చదువుకుని ఉంటే వారు ఆలోచించే విధానం, జీవన పద్ధతి మారిపోతుంది. కాబట్టి విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నాను.



మీ హాబీలు..?

క్రికెట్ బాగా చూస్తాను. ఎంత ఇష్టమంటే టెస్ట్ మ్యాచ్‌లు కూడా వదలకుండా చూస్తాను. అయితే చూసి వదిలేయను, క్విన్‌గా విశ్లేషణ చేస్తాను. ఎగ్జామ్స్ టైంలో మాత్రం కాస్త తగ్గించాను. అలాగే నవలలు బాగా చదువుతాను. డిగ్రీ చదివేటప్పుడైతే మూడు రోజులకు ఒక బుక్ పూర్తి చేసేదాన్ని. ప్రిపేరేషన్ అప్పుడు కాస్త తగ్గింది. మళ్ళీ మొదలుపెడతాను. అలాగే మ్యూజిక్ కూడా బాగా వింటాను.

అమ్మాయిల అభివృద్ధికి మీరిచ్చే సూచన..?

చదువు చాలా అవసరం. ఆ చదువు వల్లనే మనపై కాన్ఫిడెన్స్ వస్తుంది. ఒకరిపై ఆధారపడకుండా సొంత నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మేమూ ఎందులోనూ తక్కువకాదు, ఏమైనా సాధించగలం అనే నమ్మకం వస్తుంది. అప్పుడు ఎవరికీ భయపకుండా ధైర్యంగా ముందుకు వెళ్ళగలుగుతారు. అప్పుడప్పుడు సమస్యలు ఎదురవుతాయి. అయితే మన ముందు ఎంతో మంది స్ఫూర్తిదాయక మహిళలు ఉన్నారు. వారి జీవితాలను చూసి మన స్థాయిలో మనం ఏం చేయగలమో ఆలోచించాలి. అప్పుడు అమ్మాయిల కెరీర్ అద్భుతంగా ఉంటుంది.

మూడో ర్యాంక్ సాధించారు ఎలా ఫీలవుతున్నారు..?

చాలా హ్యాపీగా ఉంది. నేనే కాదు మా ఇంట్లో, ఊళ్లో అందరూ చాలా సంతోషంగా ఉన్నారు. మహబూబ్‌నగర్ అంటే ఇప్పటికీ వెనకబడిన జిల్లానే. విద్యలో, అందునా మహిళా విద్యలో వెనకబడి ఉంది. ఇప్పుడు నాపై బాధ్యత పెరిగింది అనుకుంటున్నాను. ర్యాంక్ వచ్చింది సరే అది సమాజానికి ఎలా ఉపయోగపడుతుంది, ప్రజలకు

ఇంటర్వ్యూ : సలీమ

ప్రజా సమస్యలపై అవగాహనేది?

(మొదటిపేజీ తరువాయి)

తనను గెలిపిస్తే గల్లీగల్లి తిరుగుతూ ప్రజల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానని అన్నారు. సమస్యలపై పోరాడలేని అసమర్థులకు ఓటు వేయొద్దని, పోరాడే వారికి ఓటు అనే ఆయుధాన్ని ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో గెలిచిన ఎంపీలు ఓట్లు వేయించుకొని ముఖం చాటేశారని, ఏనాడూ తమ గ్రామాలకు వచ్చి సమస్యలను అడగలేదని ప్రచారంలో అనేక గ్రామాల ప్రజలు తమకు తెలిపినట్టు చెప్పారు. ప్రభుత్వం మూసీ నదిని ప్రక్షాళన చేసి కాలుష్యం కోరల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. బస్వాపురం కాలువను నెమలి కాల్వకు అనుసంధానం చేసి గోదావరి జలాలను మళ్లించాల న్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి దొరల పెత్తందారీ విధానాన్ని ఇంకా పాటిస్తున్నారని, ఆయన గురించి నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అన్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కల్లుగీత కార్మికులపై కపట ప్రేమ చూపిస్తున్నారని, ఏనాడూ వారి కోసం పాటుపడలేదని విమర్శించారు. వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల మోడీ పాలనలో ధరల పెరుగుదల, నిరుద్యోగంతో పేదరికం తీవ్రంగా పెరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ దేశ సంపదను లూటీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపు తున్నారని విమర్శించారు. అంతకుముందు ఈదులూరు గ్రామంలో అభ్యర్థి జహంగీర్‌కు ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కోలాటాలు, డప్పు కళాకారులతో విన్యాసాలు నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ, నాయకులు గంజి మురళి, చినపాక లక్ష్మీనారాయణ, దండంపెల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మురారి మోహన్, పున్న ఆగయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, జాల రమేష్, జాల ఆంజనేయులు, ఊట్కూరి యాదయ్య మాద సైదులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల కోసమే తప్పుడు నివేదిక

(మొదటిపేజీ తరువాయి)

కులంపై జిల్లా కలెక్టర్ తన నిర్ణయాన్ని ప్రకటించకముందే రాష్ట్ర పోలీసులు హడావుడిగా అత్యుత్సాహంతో తప్పుడు నివేదికను హైకోర్టుకు సమర్పించడం వెనుక నిందితులుగా ఉన్న బీజేపీ నేతలు, హెచ్‌సీయూ వైస్ చాన్సలర్‌పై ఉన్న కేసులను ఎత్తేయించడానికేనని విమర్శించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నివేదిక ఆధారంగా కేసును మూసేస్తున్నట్టు హైకోర్టు ప్రకటించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కేసును పునర్విచారణ చేపడుతున్నట్టు రాష్ట్ర డీజీపీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రోహిత్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామంటూ ఆయన తల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. ఈ కేసును రాజకీయ అంశంగా చూడకుండా సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలనీ, ఇలాంటి ఘటనలు ఏ విశ్వవిద్యాలయంలోనూ పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి తమ్మినేని విజ్ఞప్తి చేశారు.

నిందితులకు అనుకూలంగా పోలీసుల నివేదిక

రోహిత్ వేముల కేసుపై పునర్విచారణ త్వరగా పూర్తి చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)లో పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల కేసులో పోలీసుల నివేదిక ఆధారంగా నిందితులకు క్లీన్‌చిట్ లభించడం విస్మయం కలిగిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో వీసీ, ఏబీవీపీ నాయకుల వేధింపుల కారణంగానే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నట్టు స్పష్టమైందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయినప్పటికీ నిందితులకు అనుకూలంగా పోలీసు నివేదిక ఉండడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. దాని ఆధారంగా హైకోర్టులో నిందితులకు విముక్తి కల్పించడం అసంతృప్తి కలిగిందని తెలిపారు.

బహిర్భూమికి వెళ్లిన దళిత బాలిక సజీవ దహనం

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కాలిన బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

వడదెబ్బకు నలుగురు మృతి

(మొదటిపేజీ తరువాయి)

స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హుస్నాబాద్ మండలంలోని బల్లునాయక్ తండాకు చెందిన లకావత్ రామన్న(45) అక్కన్నపేట మండలంలోని యాటకర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటిగా పని చేసేవారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఎలక్షన్ విధులకు వెళ్లారు. శుక్రవారం శిక్షణ సమయంలో రామన్నకు వడదెబ్బ తగిలింది. వెంటనే తోటి సిబ్బంది గజ్వేల్ పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఇంటికెళ్లాడు. రాత్రి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రామన్న శనివారం మృతి చెందాడు. అతనికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

చొప్పదండిలో ఎంఈఓ బత్తుల భూమయ్య మృతి

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన ఎంఈఓ బత్తుల భూమయ్య(57) జగిత్యాల జిల్లా వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి మండలాల్లో ఎంఈఓగా విధులు నిర్వహి స్తున్నారు. సర్పంచుల పదవీకాల ముగియడంతో ముత్తునూరు, కప్పారావుపేట, ముప్పారావు పల్లిలో ప్రత్యేక అధికారిగా కూడా విధులు నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఎండపల్లి చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో పాల్గొన్నారు. ఇంటికి వచ్చిన ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం తెల్లవారుజామున వాంతులు, విరోచనాలయ్యాయి. ఈ క్రమంలోనే గుండెపోటు వచ్చి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండికి వచ్చారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మరో ఇద్దరు మృతి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చెడలో వడదెబ్బతో ఆకుల భాస్కర్ (25), వృద్ధుడు బాదవత్ నరసింహ చనిపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ గ్రామానికెళ్లి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పులిచేరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ వీరన్న, రాజేందర్, చందర్, చిలుక రామక్క, ఒంటరి రాజు, రవి, శివ ,అశోక్, సురేష్, రాకేష్, రాజు, రమేష్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు రిజర్వేషన్లకు పోటు

(మొదటిపేజీ తరువాయి)

ద్రోహం చేసిన బీజేపీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో మెజార్టీ ఇవ్వాలని కోరారు. రైతులు, కార్మికుల హక్కులపై పోరాడిన చరిత్ర ఉమ్మడి ఖమ్మం జిల్లాదని.. ఆర్ఆర్ఆర్ గెలుపు ద్వారా దాన్ని చాటాలని అన్నారు.

8లోగా రైతుభరోసా...

ఈనెల 9వ తేదీలోగా ఆసరా పెన్షన్లు ఖాతాలో పడతాయని ముఖ్యమంత్రి తెలిపారు. భద్రాద్రి రాముని సాక్షిగా ఆగస్టు 15కల్లా రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామన్నారు. హరీశ్‌రావు సవాల్‌కు సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్థికమంత్రి భట్టి గట్టోడు కాబట్టి బీఆర్ఎస్ చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు సంబంధించి రూ.27వేల కోట్లు బ్యాంకులకు చెల్లించి కూడా ప్రతినెలా మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 69 లక్షల మందికి 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు వేశారన్నారు. ఈనెల 8వ తేదీలోగా ప్రతి చివరి రైతుకూ నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారు. 9వ తేదీ తర్వాత ఏ ఒక్క రైతుకైనా భరోసా బకాయి ఉంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రైతుభరోసా కింద పుల్ల బెడితే.. విద్యుత్ కోతల పేరుతో కోతలు కోస్తే ఓట్లొస్తయే మోనన్న దింపుడుకల్లం ఆశ కేసీఆర్‌కు ఉందన్నారు. కాలకూట విషం కల్వకుంట్ల చంద్రశేఖరరావును ముందే పసిగట్టి మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కో సీటు మాత్రమే బీఆర్ఎస్‌కు ఇచ్చిన ఖమ్మం ప్రజలు ఎంతో చైతన్యవంతులని వ్యాఖ్యానించారు. ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రఘురాంరెడ్డి, మహబూబాబాద్ అభ్యర్థి బలరాంనాయక్‌ను మూడేసి లక్షల ఓట్ల మెజార్టీ చొప్పున గెలిపించాలని కోరారు.

రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం : డిప్యూటీ సీఎం

రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుతామన్నందుకే సీఎం రేవంత్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించారని.. ఇలాంటి వాటికి కాంగ్రెస్ నాయకత్వం భయపడదని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. పాల్వంచ స్పాంజ్ అండ్ ఐరన్ ఫ్యాక్టరీని తెరిపించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే ఐదేండ్లలో సంవత్సరానికి రూ.20వేల చొప్పున మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని డ్వాక్రా రుణాలిస్తామని హామీ ఇచ్చారు.

అరుణతో నాకు పేచీ లేదు

బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదు.. వరంగల్ రైల్వేకోచ్, ఐటీఆర్ కారిడార్, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గిరిజన యూనివర్సిటీ వంటి వాటికి అనుమతులు ఇవ్వని మోడీకి ఎందుకు ఓటేయాలని కోత్తకోట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ అక్రమ సంపాదన ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసన్నారు. ఆమెతో తనకు పేచీ లేదని, ఆమెపై తానెందుకు పగ పడతానని అన్నారు. దొంగలకు సద్ది మోసే ఆమెకు తనను విమర్శించే నైతికత లేదన్నారు. అధికారంలో వచ్చి 152 రోజులయ్యింది. అప్పడే సీఎం పదవి నుంచి దిగిపొమ్మని శాపనార్థాలు పెట్టడం చూస్తుంటే బీఆర్ఎస్, బీజేపీకి రేవంత్‌రెడ్డి అంటే మింగుడు పడటం లేదని తెలుస్తోందన్నారు. అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డిని, నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) నాయకుడు మురళీకృష్ణ మృతి

నవతెలంగాణ- ఖమ్మం రూరల్

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెరుకూరి మురళీకృష్ణ(59) మృతిచెందారు. ఏప్రిల్ 23న రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన ఖమ్మంలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం చనిపోయారు. మురళీకృష్ణ మృతదేహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సందర్శించి, ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. కామంచికల్లు గ్రామంలో పార్టీ అభ్యున్నతి కోసం చెరుకూరి రాఘవయ్య కుటుంబం చేసిన సేవ అనిర్వచనీయమైనదన్నారు. రాఘవయ్య కుటుంబం అనేక ఇబ్బందులు, నిర్బంధాలు, కేసులు, జైళ్లు ఎదుర్కొన్నా ఎర్రజెండాను వీడలేదని తెలిపారు. రాఘవయ్యకు ఇద్దరు కుమారులు మురళీకృష్ణ, రామకృష్ణ తండ్రి బాటలోనే పయనిస్తూ అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. మురళీకృష్ణ రోడ్డు ప్రమాదానికి గురవ్వడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

మృతునికి కుమార్తె హారిక ఉన్నారు. మురళీకృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, బండారు రమేష్, షేక్ బషీరుద్దీన్, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, సీపీఎం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, హనుమంతు శేషగిరి, భూక్య కృష్ణ, గండు లక్ష్మీనారాయణ, ఎస్.వీరయ్య, జక్కంపూడి కృష్ణ, సీపీఐ నాయకులు ఉన్నారు.

దేశానికి బీజేపీ ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

రేణుకాచౌదరి, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ॥ కోదాండరామ్, ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థులు రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, సీపీఐ నాయకులు సాబీర్‌పాషా, మాజీ ఎమ్మెల్యే పోడెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలల్లోనే తెలంగాణ ఆగమైంది

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తారో ఓటర్లు ఆలోచించాలని కోరారు. గిరిజనులు, మారుమూల ప్రాంతాల కోసం పాత ఆదిలాబాద్ జిల్లాలో మూడు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కానీ పార్లమెంటు ఎన్నికల తెల్లారే వాటిని రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అంటున్నాడని.. ఇప్పుడు మళ్లీ మనం ఆదిలాబాద్ దారి పట్టాలా? 100, 150 కిలోమీటర్లు నడవాలా? అని ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లా ఉండాలంటే కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని.. బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగు, తాగు నీరు, కరెంట్ కనపడతలేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుగాని ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు.

బస్సు ఫ్రీతో ఆడోళ్ల సిగలు పట్టుకుని కొట్టుకుంటున్నారని, ఆటో రిక్షా కార్మికుల బతుకులు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎక్కడికి పోయినా దేవుళ్ల మీద ఒట్టు పెట్టి హామీల వర్షం కురిపిస్తున్నారని, కానీ ఒక్క హామీ కూడా అమలు చేస్తలేరని తెలిపారు. మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఫండ్స్ లేక చెత్తగా తయారయ్యాయన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేశారన్నారు. స్ట్రీట్ లైట్లు పోతే రిపేర్లు చేసే పరిస్థితి లేదని, కేసీఆర్ కిట్టు, విదేశీ విద్య సాయం ఇలా అన్నీ బంద్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని అభివృద్ధి పనులనూ ఆపేశారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పోయి అదానీతో అగ్రిమెంట్ చేసుకున్నారని, బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తే సింగరేణిని ప్రయివేట్‌పరం చేస్తారని తెలిపారు. గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తామన్నా కూడా సీఎం ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. కేసులకు, జైళ్లకు కేసీఆర్ భయపడడని, ఎన్నో కేసులు ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ తీసుకొచ్చాడని తెలిపారు. తాను భయపడితే తెలంగాణ వచ్చేదా? ఒకసారి ప్రజలు గమనించాలని గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం జరిగితే తన ప్రాణాలను అడ్డుపెట్టి అయినా ప్రజల కోసం కొట్లాడుతానని అన్నారు.నరేంద్రమోడీది ఉత్త గ్యాస్ కంపెనీ అని, బీజేపీకి ఓటేసినా గోదావరిలో వేసినా ఒకటే అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బీజేపీ అసలు పోటీనే కాదని, కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు మధ్యనే పోటీ ఉందని తెలిపారు. కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో కొట్లాడి నిధులు తీసుకొస్తామని, సింగరేణిని కాపాడుతామని తెలిపారు. రోడ్ షోలో పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు.

డిపార్ట్‌మెంటల్ పరీక్షలు వాయిదా

జూన్ 12 నుంచి 20 వరకు తిరిగి నిర్వహణ : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని ఉద్యోగులకు నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 13, 14 తేదీల్లో డిపార్ట్‌మెంటల్ పరీక్షలను నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఉండడంతో డిపార్ట్‌మెంటల్ పరీక్షలను వాయిదా వేస్తున్నామని తెలిపారు. జూన్ 12 నుంచి 20వ తేదీ వరకు ఆ పరీక్షలను తిరిగి నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



అభివృద్ధిలో సబితమ్మకు సాటి రారెవ్వరూ..

- మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత..
- ఆపదలో ఉన్నవారికి ఆదుకునే మనసున్న నాయకురాలు
- బీఆర్ఎస్ 'మహేశ్వరం' ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

అభివృద్ధి పనులు చేయడంలో సబితా ఇంద్రారెడ్డి కు ఎవరూ సాటిరారని, మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం సిరిసిల్ల ,సిద్దిపేట పోటీలో దాదాపు 1300 కోట్ల రూపాయలు పై నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సంద ర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. దేశంలో మొట్టమొదటిసారిగా పురుషుల కంటే తామేం తక్కువ కాదంటూ మహిళ హోం శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నతమైన శాఖలకు బాధ్యతలు నిర్వర్తించి మహిళా లోకానికి వన్నె తీసుకువచ్చారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సైతం మొదటి మహిళా మంత్రిగా తానే బాధ్యతలు స్వీకరించి చరిత్రను సృష్టించారని, మన జీవితం సాటి మహిళలకు ఓ స్ఫూర్తిదాయకమన్నారు. 2000 సంవత్సరంలో అనూహ్యంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టి, వెనక్కి తిరిగి చూడకుండా రాజకీయ రంగంలో మడమతిప్పని మహారాణిలా రాణిస్తూ ఉన్నారని, విద్యాశాఖ మంత్రిగా పనిచేసే సమయంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో, పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంలో ప్రత్యేక చర్యలు చేపట్టారని చెప్పారు. మరుగుదొడ్లు మూత్ర శాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకొని విద్యార్థు లకు అన్ని సదుపా యాలు కల్పించినట్టు తెలిపారు. శత్రువైనా ఆపదలో ఉన్నప్పుడు సహాయం కోసం వస్తే సహాయం చేసే గొప్ప మనసున్న మహా నాయకు రాలు సబిత ఇంద్రారెడ్డి అని ఆయన కొనియాడారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు భారీ మెజార్టీ తీసుకువస్తామన్నారు.సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మనసున్న మహారాణి సబితమ్మ

- మహిళా లోకానికి ఆమె ఓ స్ఫూర్తి: డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళా రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

చేసే పనిలో మానవత్వం చూపిస్తూ రాజకీయంలోకి వచ్చింది సేవ చేయడానికి అని నిరూపించిన ఉక్కు మహిళ మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అని, మహిళ లోకానికి ఆమె ఒక స్ఫూర్తి అని చాటి చెప్పారని బీఆర్ఎస్ ఆర్కే డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి అన్నారు. ఆదివారం సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా నవతెలంగాణతో ఆమె మాట్లాడారు. సబితా ఇంద్రారెడ్డి తోనే మహేశ్వరం అభివృద్ధి జరుగుతుందని విశ్వసించి గత శాసనసభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహేశ్వరానికి వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఒకవైపు మౌలిక వసతులు అభివృద్ధితో పాటు ఉపాధి కల్పన ధ్యేయంగా పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాటు చేయించారని చెప్పారు. దూర దృష్టితో నియోజకవర్గంలో కొత్తగా జూనియర్, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, మెడికల్ కళాశాల గ్రంథాలయం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా అలవోకగా శ్రమించే మనస్తత్వం ఉన్న సబిత ఇంద్రారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

రాజకీయాల్లో సబితమ్మ ముద్ర

(రాందాస్ డీ)

మహిళా లోకానికి ఆమె ఓ స్ఫూర్తి

బాధ్యతలు చేపట్టిన శాఖలకే వన్నె తెచ్చిన వనిత

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..



ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఓ రైతు బిడ్డగా చిన్న నాటి నుంచి రాజకీయాలపై పెద్దగా ఆమెకు అవగాహన లేదు.. తన భర్త పటోళ్ల ఇంద్రారెడ్డి రాజకీయ రంగంలో రాణిస్తున్నప్పటికీ.. రాజకీయలు ఏమీ తనకు పట్టనట్టు వ్యవహరిస్తూ... ఇంటి బాధ్యతలకే పరిమితమైన సబితా.. తన భర్త మరణనంతరం 2000 సంవత్సరంలో అనుహ్యాంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టారు. అనంతరం వెనక్కి తిరిగి చూడకుండా రాజకీయ రంగంలో మడుమ తిప్పని మహారాణిల రాణించారు. సబితా ఇంద్రారెడ్డి. 2000 సంవత్సరంలో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారిగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత చేవెళ్ల నియోజవర్గం రిజర్వేషన్ ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2009లో ఆమె మహేశ్వరం స్థానం నుంచి పోటీ చేసి మూడోసారి విజయం సాధించారు. తర్వాత ఆమె దేశంలోనే మొదటి మహిళ హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తదనంతరం 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక ఒక్కరికే టిక్కెట్ అని నిబంధన పెట్టడంతో ఆమె కొడుకు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుండి పోటి చేయడంతో సబితా ఇంద్రారెడ్డి 2014 సంవత్సరం పోటీ చేయలేదు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 2018 సాధారణ ఎన్నికల్లో తిరిగి ఆమె మహేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో తొలి మహిళ మంత్రిగా బాధ్యతలు చేప్పట్టారు. తిరిగి 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె మహేశ్వరం నుంచి పోటీ చేసి గెలుపొందారు.

దివంగత ఉమడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆమె మహిళల రక్షణ కోసం అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకు వచ్చి మహిళా లోకానికి భరోసా కల్పించారు. వివిధ రంగాల్లో అణచివేతకు గురవుతున్న మహిళలను చూసి సాటి మహిళగా చలించి .. మహిళల రక్షణ చట్టాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దష్టికి తీసుకెళ్లి.. చట్టాల అమలు కోసం ఎంతో కృషిచేశారు.. అలాగే ప్రస్తుతం సీఎం కేసీఆర్ మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రి మహిళల విద్యావకాశాలను మెరుగు పర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. బాలికల గురుకుల విద్యాలయాల నిర్వహణ.. విద్యాలయాల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా, ఉన్నత విద్యావకాశాల కల్పనలో మెరుగైన ఫలితాలను సాధించడంలో కృషి చేశారు.

కరోనా మహమ్మారితో విద్యారంగం అంధకార్యణంలో కూరుకపోవడంతో.. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా అకడమిక్ ఇయర్ నష్టపోవద్దన్న ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించడాన్ని అమలుచేయడంలో విద్యాశాఖ మంత్రిగా సబితా విజయం సాధించించారు.. ప్రతీ పేద విద్యార్థికి డిజిటల్ క్లాసులు, వినడానికి వీలుగా యాదగిరి దూరదర్శన్, టీ శాట్‌లో శాటిలైన్ చానల్స్ ద్వార పాఠాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌కు మార్గం చూపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పర్చడంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. బడుల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణకు నిధుల లేమీతో కొంత అలస్యమవుతున్నప్పటికీ... ఈ సమస్య పరిష్కారానికి ప్రముఖ కంపెనీలు, సంస్థలను సంప్రదించి వాటి సహకారం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిల్టీ (సీఎస్ఆర్) కింద నిధులను పాఠశాలల కోసం ఖర్చుచేసేలా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లు కూడా దృష్టి సారించాల్సిన అవసరముందని వారికి అవగాహన కల్పించారు. రియల్టర్లు, బిల్డర్లు కొందరు పాఠశాలలను దత్తత తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఎంతో కొంత చేయాలన్న దక్పథం ప్రతిఒక్కరిలో కల్పించడంలో విజయం సాధించారు.

పైన బుగ్గ కారు.. లోన ఏసీ పెట్టుకొని రయ్‌మని వెళుంటారు కొందరు. రోడ్డుపై ఉన్నవారిని అలాంటి వారు పట్టించుకోవడం చాలా అరుదు. అయితే అలాంటి సందర్భాల్లో మంత్రి సబితా తమ మనసును చాటుకుంటారు. అలా చేవెళ్ల చెల్లమ్మ తన కండ్ల ముందు ఆపదలో ఉన్నవారి ఆదుకుని ఆదరస్తారు. రోడ్డు యాక్సిడెంట్‌లో ఎవరికి ఏ ప్రమాదం జరిగినా.. ఫోన్ వచ్చిందంటే ఏ రాత్రయినా స్పందించి ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తారు. వారికి ధైర్యం చెప్పి ఎన్నో కుటుంబాలకు చేయుతనిచ్చి మానవత్వం చాటుకున్న మహా నాయకురాలు.. మనసున్న మహారాణి చేవెళ్ల చెల్లమ్మ. ఆపదలో ఉన్న వారికి అండగా నిల్చి హక్కున చేర్చుకునే సహన గుణం సబితమ్మది.. నిరంతరం ప్రజల్లో ఉంటూ తమ సమస్యలు సబితమ్మతోనే పరిష్కారమవుతాయన్న అపారమైన నమ్మకాన్ని వారిలో కల్పించి.. పేద ప్రజల గుండెల్లో కొలువై పది కాలాల పాటు పదిలంగా గుడుకట్టుకున్న నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి.

సబితమ్మ చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరితో కలిసి సాగుతున్నారు. పేరు పెట్టి పిలిచి ఎలా ఉన్నారంటూ వాకబు చేయడంతో ప్రజలు, నాయకులు ఆమెను ప్రజల మనిషి అని, ఇంట్లో ఒకరిగా అనుకుంటారు.. అందుకే ఆమె ప్రజల మనిషి.. ప్రజల నాయకురాలిగా ఆమెను చిరకాలం గుర్తుంచుకుంటున్నారు. ప్రజల అభివద్ధే తనకు ముఖ్యం అంటూ ముందుకెళ్తున్న సబితా ఇంద్రారెడ్డి ప్రజా సేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని 'నవతెలంగాణ' కోరుకుంటోంది.















Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎన్నికల వేళ ఉల్లి స్టంట్

- ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేత



న్యూఢిల్లీ : దేశంలో ఉల్లి ఎగుమతులపై విధించిన ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ల్లిపాయల ఎగుమతి విధానాన్ని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని తెలిపింది. ఎన్నికల వేళ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మహారాష్ట్రలో ఉల్లి రైతుల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయికి చేరింది. ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేయాలని చాలా రోజుల నుంచి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల నుంచి తీవ్ర నష్టం జరగొచ్చని బీజేపి సర్కార్ భావించినట్లుంది. ఉల్లి ఎగుమతులపై 2023 డిసెంబర్ 8 నుంచి నిషేధం ఉంది. మార్చి 31 వరకు ఈ ఆదేశాలు అమలవుతాయని తొలుత ప్రభుత్వం పేర్కొంది. ఆ గడువును మళ్లీ పొడిగించగా.. తాజాగా ఎత్తివేసింది. ఇప్పటికిప్పుడు వాణిజ్య శాఖ దీన్ని ఎత్తివేయడంతో ఇది ఎన్నికల స్టంట్‌గా నిపుణులు భావిస్తున్నారు. మహారాష్ట్రలో తదుపరి దశ పోలింగ్ జరగనున్న వేళ వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మెట్రిక్ టన్నుకు కనీస ఎగుమతి ధరను 550 డాలర్లు (రూ.45,860)గా నిర్ణయించింది. ఇందుకోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజీఎఫ్‌టి) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉల్లిపై ప్రభుత్వం 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. ఆరు నెలలుగా ఉల్లి ఎగుమతులపై నిషేధం ఉంది. కాగా.. యుఎఇ, బంగ్లాదేశ్‌లకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు కేంద్రం అనుమతించింది. తాజా నిర్ణయంతో ఇకపై ప్రపంచంలోనే ఏ దేశానికి అయినా ఎగుమతి చేసుకోవడానికి వీలు కలిగింది.

తగ్గిన ఐడీబీఐ బ్యాంక్ ఎన్‌పీఏలు

- క్యూ4 లాభాల్లో 44శాతం వృద్ధి

IDBI BANK

న్యూఢిల్లీ : ఐడీబీఐ బ్యాంక్ మొండి బాకీలు తగ్గడంతో పాటుగా లాభాల్లో వృద్ధిని ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 44 శాతం వృద్ధితో రూ.1,628.46 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,133.4 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో ఈ ప్రయివేటు రంగ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 12 శాతం పెరిగి రూ.3,688 కోట్లుగా చోటు చేసుకుంది. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.53 శాతానికి తగ్గాయి. 2022-23 ఇదే మార్చి ముగింపు నాటికి 6.38 శాతం స్థూల ఎన్‌పిఎలు నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 0.92 శాతం నుంచి 0.34 శాతానికి తగ్గాయి. 2023-24 తుది డివిడెండ్ కింద ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్ చెల్లించడానికి బ్యాంక్ బోర్డు ఆమోదం తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ మొత్తం నికర లాభాలు 55 శాతం పెరిగి రూ.5,634 కోట్ల ఆల్‌టైం గరిష్టానికి చేరాయి.

ఆస్పత్రుల్లో అదనంగా ఒక్క రోజు


- వైద్య బీమా పరిష్కారాల్లో ఆలస్యం
- 43 శాతం మంది ఆందోళన
- లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : వైద్య బీమా పరిష్కారాల్లో ఆసుపత్రులు, బీమా కంపెనీలు పాలసీదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. సకాలంలో క్లెయింలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయి. దీంతో పాలసీదారులపై భారం పడుతోంది. క్లెయిం సెటిల్‌మెంట్‌ను ఆలస్యం చేస్తూ ఆసుపత్రుల్లో అదనంగా ఒక్క రోజు ఉండేలా చేస్తున్నారని 43 శాతం మంది పాలసీదారులు ఆందోళన వ్యక్తం చేశారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఓసర్వేలో ఇది వెల్లడయ్యింది. బీమా క్లెయింల పట్ల లోకల్ సర్కిల్స్ 302 జిల్లాల్లోని 39,000 మంది అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 67 శాతం మంది పురుషులు, 33 శాతం మంది మహిళలు ఉన్నారు. దేశంలో సాధారణ బీమా పాలసీలను కలిగి ఉన్న భారతీయులలో మోటారు, ఆరోగ్య బీమాలు జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. తరువాత గృహ బీమా ఉంది. వైద్య బీమా క్లెయింలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మెజారిటీ ప్రజలు తెలిపారు. బీమా రెగ్యూలేటరీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) నిబంధనల ప్రకారం.. బీమా కంపెనీలకు అందిన క్లెయిమ్స్‌ల్లో తిరస్కరించినవి, పరిష్కరించినవి తమ వెబ్‌సైట్‌లో పెట్టాలని 93 శాతం మంది పౌరులు డిమాండ్ చేశారు. బీమా కంపెనీలు క్లెయిమ్‌లను తిరస్కరించడం లేదా పాక్షిక మొత్తాన్ని మాత్రమే ఆమోదించడాన్ని ఎక్కువ మంది తప్పుబట్టారు. క్లెయిమ్ ఆమోదించబడే సమయానికి, రోగి చాలా అలసిపోతున్నారని వాపోయా రు. అప్పటికీ బీమా కంపెనీ ఆమోదించని ఖర్చుల కోసం పోరాడే శక్తి వారికి ఉండదు.

అలా చేయడానికి వారు మరో రోజు ఆసుపత్రిలో తిరిగితే, ఆ అదనపు రాత్రి బస ఖర్చు వారే భరించాలి. వినియోగదారుల వ్యవహారాల శాఖకు అందిన మొత్తం 5.5 లక్షల పెండింగ్ వినియోగదారుల ఫిర్యాదులలో దాదాపు మూడింట ఒక వంతు లేదా 1.6 లక్షల కేసులు బీమా రంగానికి చెందినవే కావడం గమనార్హం.

డిమార్ట్‌కు రూ.563 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో డిమార్ట్ మాతృసంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ నికర లాభాలు 22 శాతం పెరిగి రూ.563..1 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.460.1 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదేసమయంలో రూ.10,594 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ4లో 20 శాతం పెరిగి రూ.12,726 కోట్లకు చేరింది.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

నవతెలంగాణ - రామడుగు

కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో కౌలురైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశరాజుపల్లి గ్రామానికి చెందిన కంకణాల రమేష్ అలియాస్ రవి(40) రెండెకరాల భూమి కౌలుకు తీసుకొని వరి సాగు చేశాడు. సాగు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేకపోయాడు. దీంతో శుక్రవారం గ్రామ శివారు లో పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించి శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. రైతు భార్య కంకణాల సమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

చదువులమ్మ ఒడిలో అకృత్యాలు



- 90 శాతం ర్యాగింగ్ కేసులు పరిష్కారమన్న యూజీసీ
- వాస్తవం కాదంటున్న విద్యార్థి సంఘాలు

చదువులమ్మ ఒడిలో లింగ వివక్ష, వేధింపులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. బాధితులను బెదిరించో..లేక ఇబ్బందులకు గురి చేసో ర్యాగింగ్ విషయాన్ని బయటకు పొక్కకుండా యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. ఈ బాధల్ని తట్టుకోలేక పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొంత మంది ఆ విద్యాసంస్థల నుంచి నిష్క్రమిస్తున్నారు. మరోపక్క తాము 90 శాతం ర్యాగింగ్ కేసుల్ని పరిష్కరించామని యూజీసీ చెబుతుండగా.. వాస్తవం కాదని విద్యార్థి సంఘాలు ఖండిస్తున్నాయి.

న్యూఢిల్లీ : ఎన్నో ఆశలతో డిగ్రీలను చేతబట్టుకుని ఉన్నత విద్యా సంస్థలలో (హెచ్‌ఈఐ) చేరాలనుకునే విద్యార్థుల ఉత్సాహం నీరుగారుతోంది. ఉన్నత చదువులతో మంచి ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లో చేరుతున్నారు. కానీ అక్కడ వేధింపులను, లింగ వివక్షను తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ర్యాగింగ్ కేసులు తగ్గాయని ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. ర్యాగింగ్ కేసుల గురించి...

ఉన్నత విద్యా సంస్థలలో (హెచ్‌ఈఐ) ర్యాగింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి యూజీసీ దాదాపు 90 శాతం ర్యాగింగ్ కేసులు పరిష్కారమయ్యాయని వివరించింది. గతేడాది హెచ్‌ఈఐలలో 1,240 ర్యాగింగ్ సంఘటనలు నమోదు కాగా.. వీటిలో 1,113 కేసులు(89.76 శాతం) పరిష్కరించినట్టు తెలిపింది. గతేడాది జనవరి 1 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 28 వరకు జరిగిన ర్యాగింగ్ ఘటనల్లో అత్యధికంగా 82 శాతానికి పైగా పురుషుల నుంచే నమోదయ్యాయని యూజీసీ చైర్మెన్ ప్రొఫెసర్ ఎం. జగదీశ్ కుమార్ చెప్పారు. "దాదాపు 90 శాతం ర్యాగింగ్ కేసులు పరిష్కరించినట్టు వివరించారు. ర్యాగింగ్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించటానికి, భారత్ అంతటా విశ్వవిద్యాలయాలు, కళాశాలలోని విద్యార్థులందరికీ సురక్షితమైన, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని అందించటంలో యూజీసీ, సంస్థల నిబద్ధతను హైలైట్ చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. ప్రస్తుతం, 127 యాక్టివ్ ఫిర్యాదులు(10.24 శాతం) పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని త్వరలో పరిష్కరించాలని యూజీసీ యోచిస్తున్నది.

డేటా ప్రకారం.. 82.18 శాతం మంది పురుషులు, 17.74 శాతం మంది స్త్రీలు, 0.08 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు ర్యాగింగ్ ఘటనలను నివేదించారు. ఈ ఫిర్యాదుల కోసం ఉన్న టోల్-ఫ్రీ యాంటీ-ర్యాగింగ్ హెల్ప్‌లైన్ నంబర్ (1800-180-5522)లో, యూజీసీలోని యాంటీ-ర్యాగింగ్ సెల్‌లో కూడా నివేదించాయి. ఇటీవల, యూజీసీ 2009లో తన తీర్పులో సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా హెచ్‌ఈఐ లలో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి జిల్లా స్థాయి ప్యానెల్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలను కోరింది. ఈ కమిటీలలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, విశ్వవిద్యాలయ అధిపతి, పోలీసు సూపరింటెండెంట్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్, స్థానిక మీడియా ప్రతినిధి, విద్యార్థి సంస్థలు, ఇతరులు ఉంటారు. ర్యాగింగ్ సంఘటనలను ముందస్తుగా నిరోధించటం, ఫిర్యాదులు వచ్చినప్పుడు త్వరితగతిన చర్యలు తీసుకోవటం ఈ జిల్లా కమిటీల వెనుక ఉన్న ఆలోచన. "విభిన్న వాటాదారులను ఏకతాటిపైకి తీసుకురావటం విద్యా సంస్థలు, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌ల మధ్య మెరుగైన కమ్యూనికేషన్, సమన్వయ ప్రయత్నాలను రూపొందించడంలో సహాయపడుతుంది" అని ప్రొఫెసర్ కుమార్ చెప్పారు. వాస్తవానికి విరుద్ధంగా యూజీసీ చెబుతోందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మోడీ సర్కార్ యూజీసీని కాషాయీకరణగా మార్చాక.. పేదలకు చదువు దూరమవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు లైంగిక వేధింపులు, వివక్ష తట్టుకోలేక పలువురు విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఆ వివరాలను బయటపెట్టకుండా.. యాజమాన్యాలు వాస్తవాలను బయటపెట్టడంలేదని విమర్శలు చేస్తున్నారు.

మరోసారి టీడీపీ మౌనం..!?

- లోక్‌సభ ఎన్నికల్లోనూ పోటీకి దూరం
- పాత విధానమే కొనసాగింపు
- తెలంగాణ పార్టీ పట్టని చంద్రబాబు
- అసంతృప్తిలో పార్టీ శ్రేణులు
- కాంగ్రెస్ వైపే మొగ్గు ?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం మరోసారి ఎన్నికలకు దూరంగా ఉంటున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన విధానమే లోక్‌సభకూ అమలుచేస్తున్నది. కాగా పార్టీ అధినాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై అంతర్గతంగా తీవ్ర సంతృప్తి నెలకొన్నది. తెలంగాణ పార్టీని చంద్రబాబు పట్టించుకోవడం లేదనీ, తన వ్యక్తిగత అవసరాలకు ఆ పార్టీని తాకట్టు పెట్టారనే విమర్శలు శ్రేణుల నుంచే వస్తున్నాయి. ఏపీలో జగన్ సర్కారు దాఖలు చేసిన స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లినప్పటి నుంచి తెలుగుదేశం తెలంగాణ శాఖ ఇబ్బందుల్లో కూరుకుపోయింది. నామమాత్రపు కార్యక్రమాలు తప్ప, ప్రత్యేక ప్రణాళిక అంటూ లేకుండాపోయింది. తెలంగాణ పార్టీ చేసే నిర్ణయాలు చెల్లుబాటు కావడం లేదు. అమరావతి నుంచి వచ్చే ఆదేశాలను పాటించడం మినహా ఇక్కడి పార్టీ చేసే తీర్మానాలకు విలువ లేకుండాపోతున్నది. గత్యంతరంలేని పరిస్థితులను ఏపీ నాయకత్వం తెలంగాణ పార్టీకి కల్పించిందనే ఆందోళనా వ్యక్తమవుతున్నది. ఏకంగా గత ఆరు నెలలుగా తెలంగాణ పార్టీకి అధ్యక్షుడు లేకున్నా అధినాయకత్వానికి పట్టడం లేదని తెలంగాణ శ్రేణులు ఆందోళన, ఆవేదన చెందుతున్నాయని ఆపార్టీకి చెందిన ఒక ప్రధాన నాయకుడు అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తామంటూ తెలంగాణ టీడీపీ తీర్మాణం చేసినా, ఆ పార్టీ జాతీయ నాయకత్వం స్పందించలేదని అంటున్నారు. చివరి నిమిషం వరకు నానబెట్టి పోటీ వద్దంటూ చావు కబురు చల్లగా చెప్పారనే ఆగ్రహంతో శ్రేణులు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీకి అనుమతించని నేపథ్యంలోనే అప్పటి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీకి రాజీనామా చేసి, బీఆర్‌ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచీ ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ఇప్పటికీ తాత్కాలిక బాధ్యతలు సైతం ఎవరికీ అప్పగించకుండా పెండింగ్‌లో పెట్టారు. దీంతో పార్టీ స్థానిక నాయకత్వం నిస్తేజంలో మగ్గుతున్నది పొలిట్‌బ్యూరో సభ్యుల్లో ఎవరో ఒకరిని ఇన్‌ఛార్జీగా నియమించి పార్టీని ముందుకు నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడాన్ని ఆ పార్టీ నేతలు తప్పుబడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో కూడా ఇప్పటివరకూ చెప్పలేదని అంటున్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా కొందరు, పరోక్షంగా మరికొందరు రేవంత్ విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. ఇప్పుడూ అదే పరిస్థితి ఉన్నట్టు సమాచారం. ఎక్కడికక్కడ కాంగ్రెస్‌తో కలిసిపోతున్నట్టు తెలుస్తోంది. పార్టీ జాతీయ నాయకత్వం సైతం ఇదే కోరుకుంటున్నట్టు తెలిసింది. కర్ర విరగొద్దు, పాము చావొద్దు అనే తరహాలో చంద్రబాబు వ్యూహరచన ఉందంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్‌కు మద్దతుగా బహిరంగ ప్రకటన చేయకుండానే, అంతర్గతంగా మద్దతు ఇవ్వడమే అసలు పరమార్థమని చెప్పకనే చెప్పినట్టు కనిపిస్తున్నది.

కరెంటు డిమాండ్ పెరుగుతుంది

- మరింత అప్రమత్తంగా ఉండండి
- టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఎండల తీవ్రతతో కరెంటు డిమాండ్ బాగా పెరుగుతున్నదనీ, ఈ సమయంలో విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని దక్షిణ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ కోరారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారంనాడిక్కడి సంస్థ ప్రధాన కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలపాయన మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఈ సీజన్లో ఏప్రిల్ 30 నాడు 4,214 మెగావాట్ల అత్యధిక డిమాండ్ నమోదయ్యిందని తెలిపారు. మే 3వ తేదీ 89.71 మిలియన్ యూనిట్ల అత్యధిక వినియోగం నమోదుకాగా, గతేడాది ఇదే రోజున 58.34 మిలియన్ యూనిట్ల వినియోగం మాత్రమే జరిగిందన్నారు. గతేడాదితో పోలిస్తే ఇప్పుడు 53.7 శాతం అధిక విద్యుత్ వినియోగం నమోదైందని వివరించారు. శనివారం 4,209 మెగావాట్ల డిమాండ్ నమోదు కాగా, 90 మిలియన్ యూనిట్లకు మించి వినియోగం జరిగిందన్నారు. ఈ నెలాఖరు వరకు ఇదే తరహాలో కరెంటు డిమాండ్ పెరుగుతుందనీ, ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవల్ని అందించాలని ఆదేశించారు. ప్రస్తుత సీజన్ ముగిసే వరకు ప్రతి 11 కేవీ ఫీడర్‌కు ఇంచార్జిగా ఒక ఇంజినీర్‌ను షిఫ్టుల వారీగా నియమించాలని చెప్పారు. దీనికి సంబంధించి సంస్థ ప్రధాన కార్యాలయంలో, ఇతర సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో పని చేస్తున్న దాదాపు 300 ఇంజినీర్లను సైతం ఆపరేషన్ విధుల్లో నియమించారు. సర్కిల్ కార్యాలయాల్లో పని చేసే అకౌంటింగ్ సిబ్బందికి సైతం ఆపరేషన్ విధులు అప్పగించాల్సిందిగా సీఎండీ ఆదేశించారు. ఈ మేరకు ఫీడర్ల వారీగా ఇంజినీర్లను నియమిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుత వేసవి డిమాండ్ నేపథ్యంలో ఇప్పటికే 4,353 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు (డీటీఆర్) అదనంగా ఏర్పాటు చేశామనీ, వీటికి అదనంగా మరో 250 డీటీఆర్‌లు క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అవసరమైన చోట విద్యుత్ సిబ్బంది వాటిని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జి డైరెక్టర్‌లు కే రాములు, ఎన్ నర్సింహులు, నందకుమార్, శ్రీమతి సుధా మాధురి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం భయంతో జీవిస్తున్నాం

- ప్రజ్వల్ రేవణ్ణ వీడియో లీక్‌లతో హస్సన్ నియోజకవర్గ మహిళల్లో భయాందోళనలు
- ఆత్మహత్య చేసుకుంటామంటున్నారు
- ఇప్పటికే ముగ్గురు బలవన్మరణానికి యత్నించారు : రచయిత్రి, హక్కుల కార్యకర్త రూపా హసన్


(ఫైల్)

బెంగళూరు : కర్నాటకలో బీజేపీ మిత్రపక్షం జేడీ(ఎస్) బహిష్కృత నాయకుడు ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దౌర్జన్యం కేసు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసులో కర్నాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. తన దర్యాప్తును వేగవంతం చేసింది. కాగా, ప్రజ్వల్‌పై రెండోసారి లుకౌట్ నోటీసు జారీ చేసినట్టు రాష్ట్ర హెూం మంత్రి పరమేశ్వర ఇప్పటికే వెల్లడించారు. అయితే, ప్రజ్వల్ సాగించినట్టుగా చెప్తున్న లైంగిక దౌర్జన్యానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. బాధిత మహిళలు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. ఆయనపై ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో ప్రజ్వల్‌పై కర్నాటకలో లైంగికదాడి, కిడ్నాప్ కేసు నమోదైంది. అయితే, ప్రజ్వల్ విషయంలో హస్సన్ లోక్‌సభ పరిధిలో ఉన్న పలువురు బాధిత మహిళలు తీవ్ర భయాందోళనతో ఉన్నారు. దీనికి సంబంధించి 2,900 పైగా వీడియోలున్నాయని జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తల ద్వారా తెలిసిందని రచయిత్రి, స్త్రీలు, పిల్లల హక్కుల కార్యకర్త రూపా హసన్ తెలిపారు. హసన్, ఆమె సహోద్యోగులు వీడియోలలో చాలా మంది స్త్రీలు తమకు తెలిసిన వారేనని గ్రహించారు. "మహిళల హక్కుల కార్యకర్తలుగా, మేము ప్రతిరోజూ మహిళలను కలుస్తాం. ఈ వీడియోలలో చాలా మంది తెలిసిన ముఖాలను చూడటం ఆశ్చర్యంగా ఉన్నది" అని ఆమె చెప్పారు. ఆత్మహత్య చేసుకోవటం తప్ప తమకు వేరే మార్గం లేదని పలువురు మహిళలు నాకు ఫోన్‌లో విలపించారని తెలిపింది. "ఈ స్త్రీలలో ఎక్కువమంది వివాహితులు, పిల్లలు కలవారున్నారు. కొంతమంది మహిళలు తమ ముఖాలను వీడియోలుగా మార్ఫింగ్ చేశారని అంటున్నారు" అని ఆమె చెప్పారు. దాదాపు 300 మందికి పైగా మహిళలు వీడియోల్లో కనిపిస్తున్నారని రూపా హసన్ అంచనా వేశారు. మరిన్ని వీడియోలు బయటకు వస్తాయని ప్రజలు చెబుతున్నారనీ, మేమంతా శాశ్వత భయంతో జీవిస్తున్నామని తెలిపారు. అయితే, ఈ వీడియోలు, చిత్రాలు ఇప్పుడు హస్సన్ నియోజకవర్గంలోని ప్రజల కంప్యూటర్లు, ఫోన్లలో చక్కర్లు కొట్టం ఆందోళనకరమైన విషయమని సామాజిక కార్యకర్తలు అంటున్నారు. వీడియోలలో కనిపించిన వారిలో ముగ్గురు మహిళలు ఆత్మహత్యకు ప్రయత్నించారనీ, అయితే ప్రాణాలతో బయటపడ్డారని రూపా హసన్ చెప్పారు.

మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు అయిన ప్రజ్వల్ లైంగిక దౌర్జన్యం అంశంపై రాజకీయ దుమారం చెలరేగుతున్నది. ప్రజ్వల్ రేవణ్ణ పార్టీ జేడీ(ఎస్).. బీజేపీకి మిత్రపక్షం. గతనెల 14న మైసూరులో జరిగిన జేడీ(ఎస్) ర్యాలీలో స్వయంగా ప్రధాని మోడీ, రేవణ్ణలు ఒకే వేదికపై కనిపించారు. అదేనెల 27న రేవణ్ణ దౌత్య పాస్‌పోర్ట్‌పై జర్మనీకి పారిపోయాడని తెలిసింది. దీంతో, ప్రతిపక్ష నాయకులు మోడీ.. ప్రజ్వల్ ప్రయాణాన్ని సులభతరం చేశారని ఆరోపించారు.ఇలాంటి రాజకీయ వివాదాల నడుమ మహిళా కార్యకర్తగా, మహిళలకు మద్దతు అందించడమే తన ప్రాధాన్యత అని రూపా హసన్ నిర్ణయించుకున్నది. "మేము మరేదైనా చర్చించటానికి ముందు, వారు కఠినమైన చర్యలు తీసుకోకుండా కౌన్సెలింగ్ అందించడం నాకు ముఖ్యమని నేను గ్రహించాను. చాలామంది చాలా తప్పుగా ఫీల్ అవుతున్నారు. దీన్ని ఎలాగైనా తట్టుకునేలా వారికి బలాన్ని ఇవ్వటానికి నేను ఒక మార్గాన్ని కనుగొనవలసి వచ్చింది" అని ఆమె చెప్పారు. ఆమె మాట్లాడిన మహిళలు తమ భర్తలు వీడియోల్లో ఉన్నారని తెలుసుకుని ఆందోళన చెందుతున్నారని రూపా హసన్ చెప్పారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు ప్రధాన అనుమానితుడు

- కోర్టులో దర్యాప్తు అధికారులు మెమో దాఖలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కలకలం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు ప్రధాన అనుమానితుడని పేర్కొంటూ కేసు దర్యాప్తు జరుపుతున్న పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు నాంపల్లి కోర్టులో మెమోను దాఖలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసు వెలుగు చూసినప్పటి నుంచి నలుగురు అధికారులను నిందితులుగా పేర్కొంటూ స్పెషల్ టీం అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. వీరి విచారణలో తాము జరిపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలన్నీ కూడా అప్పటి ఎస్ఐబీ ఓఎస్డీగా వ్యవహరించిన ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే జరిగాయని అరెస్టయిన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావుల విచారణలో తేలిందని స్పెషల్ టీం అధికారులు వారి రిమాండ్ రిపోర్ట్‌లలో పేర్కొన్నారు. అలాగే, మరికొందరిని విచారించిన స్పెషల్ టీం అధికారులకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెనక ప్రభాకర్‌రావు హస్తముందనే సమాచారం లభించింది. ఈ మేరకు ప్రభాకర్‌రావును ప్రధాన అనుమానితుడిగా పేర్కొంటూ కోర్టుకు మెమో ద్వారా స్పెషల్ టీం అధికారులు సమాచారమందించినట్టు తెలిసింది. కాగా, ప్రస్తుతం ప్రభాకర్‌రావు అమెరికాలో క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతున్నట్టు పోలీసు వర్గాల్లో చర్చ సాగుతున్నది.

రాజస్థాన్‌లో దారుణం

- దౌసాలో గర్భిణీపై లైంగికదాడి.. హత్య
- నిందితుడిపై జనాగ్రహం.. ఇంటికి నిప్పు

జైపూర్ : రాజస్థాన్‌లో అమానవీయ ఘటన చోటు చేసుకున్నది. గర్భిణీపై ఓ దుండగుడు లైంగికదాడికి ఒడిగట్టాడు. ఆపై హత్య చేశాడు. ఈ ఘటన గురించి తెలుసుకున్న ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. నిందితుడి ఇంటికి నిప్పుపెట్టారు. వివరాళ్లోకెళ్తే.. రాజస్థాన్‌లోని దౌసాలో ఈ దారుణ ఘటన జరిగింది. గర్భిణీపై జాగ్రామ్ అనే వ్యక్తి దారుణానికి ఒడిగట్టాడు. బాధితురాలు వద్దని ఎంతవేడుకున్నా కనికరించకుండా అమానవీయ ఘటనకు దిగాడు. ఆ తర్వాత బాధితురాలిని హత్య చేశాడు. దీంతో రెచ్చి పోయిన అక్కడి ప్రజలు నిందితుడి ఇంటికి నిప్పుపెట్టి, వాహనాన్ని తగులబెట్టారు. కొన్ని ఇండ్లు ధ్వంసమయ్యాయి. మెహందీపూర్ బాలాజీ, దౌసాలోని నంద్రీ గ్రామంలో గురువారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగింది. కాగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి పోలీసులు రంగంలోకి దిగారు. కాల్పులు జరిపారు. సమాచారం అందుకున్న వెంటనే మన్‌పూర్, సికింద్రా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులు, ప్రజలకు మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్నది. అదనపు పోలీసు సూపరింటెండెంట్ దినేష్ అగర్వాల్, మన్పూర్ డిప్యూటీ ఎస్పీ దీపక్ మీనాతో సహా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను గ్రామంలో మోహరించారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడగా వారిని ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ ఘటనపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బీజేపీ ప్రభుత్వం నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. మహిళల భద్రత కోసం గస్తీని పెంచాలని తెలిపాయి.

ఎల్ఈడీ బల్బును మింగిన బాలుడు

బ్రోంకోస్కోపీ ద్వారా బయటకు తీసిన వైద్యులు

తమిళనాడు రాజధాని చెన్నైలో ఘటన

చెన్నై: ఒక బాలుడు ఎల్ఈడీ బల్బు మింగాడు. అది ఊపిరితిత్తుల్లో చిక్కుకోవడంతో తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. బ్రోంకోస్కోపీ ద్వారా వైద్యులు బాలుడి ఊపిరితిత్తులోంచి ఎల్ఈడీ బల్బును బయటకు తీశారు. ఈ ఘటన తమిళనాడు రాజధాని చెన్నైలో శనివారం జరిగింది. బాధిత బాలుడు తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం ... తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన బాలుడు (5) ప్రమాదవశాత్తు ఎల్ఈడీ బల్బు మింగాడు. దీంతో తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొన్నాడు.

దీంతో ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ బ్రోంకోస్కోపీ ద్వారా ఎల్ఈడీ బల్బును బయటకు తీసేందుకు ప్రయత్నించిన వైద్యులు విఫలమయ్యారు. దీంతో ఓపెన్ సర్జరీ చేయాలని బాలుడి తల్లిదండ్రులకు చెప్పారు. ఐదేండ్ల బాలుడికి ఓపెన్ సర్జరీ ప్రమాదంతో కూడుకున్నది కావడంతోపాటు కోలుకునేందుకు ఐసీయూలో ఉంచాల్సి ఉండటంతో బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఆ బాలుడ్ని చెన్నైలోని శ్రీరామచంద్రా హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు గత శుక్రవారం బాలుడ్ని పరీక్షించిన అక్కడి పిల్లల వైద్యులు సీటీ స్కాన్ చేశారు. ఎల్ఈడీ బల్బు బాలుడి ఊపిరితిత్తులోని శ్వాసనాళాల వద్ద ఉన్నట్టు గుర్తించారు.

బెంగళూరును ముంచెత్తిన వర్షం..

- హర్షం వ్యక్తం చేసిన నగరవాసులు
- నీరు వృథాకాకుండా ఇంకుడు గుంతల్లో నిల్వ

బెంగళూరు: గార్డెన్ సిటీగా పేరుగాంచిన బెంగళూరు నగరంలో ఇటీవల నీటి కొరతతో నగరవాసులు అల్లాడారు. ఇండ్లల్లో రోజువారీ అవసరాలు తీర్చుకొనేందుకు నీళ్లులేక నానా ఇబ్బందులు పడ్డారు. దీంతో కొందరు అపార్ట్‌మెంట్లను ఖాళీ చేయగా మరికొందరు సమీపంలోని మాల్స్‌కు వెళ్లి కాలకృత్యాలు తీర్చుకోవాల్సిన దుస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నడివేసవిలో ఒక్కసారిగా భారీ వర్షం నగరాన్ని ముంచెత్తింది. దాదాపు 5-6 నెలల తర్వాత బెంగళూరులో శనివారం తొలిసారి వర్షం కురిసింది. దీంతో బెంగళూరు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎండలు, ఉష్ణోగ్రతల నుంచి ఊరట లభించిందని తమ ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. వర్షం ఫొటోలు, వీడియోలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. మరికొందరేమో వర్షం నీటిని వృథా కానీయకుండా ఇంకుడు గుంతల్లోకి పంపుతున్న వీడియోలను పోస్ట్ చేశారు. 'దాదాపు ఆరు నెలల నిరీక్షణ తర్వాత బెంగళూరులో ఎట్టకేలకు వర్షం కురిసింది. దీంతో క్యాంపస్‌లోని మా వాలంటీర్లు ఆనందాన్ని పట్టలేకపోయారు. వర్షంలో కేరింతలు కొట్టారు. ప్రకృతి పునరుద్ధరణ సంకేతం ఎంతో ఊరటను, ఆశను కలిగిస్తోంది. ఇక చల్లని రోజులు వస్తాయనే హామీ ఇస్తోంది' అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది.

The technologies required for running submarines effectively are



Jagannadh Manne
senior lecturer for Science and Technology and Anthropology optional (UPSC)
8885399893

Prelims Questions S&T and Environment

1) Nano impact in nano technology is because of Statement 1) increase in the relative surface area offered by a material to react Statement 2) quantum effect
a) Nano impact is only because of statement 1
b) Nano impact is only because of statement 2
c) Nano impact is because of statements 1 & 2
d) None of the above

2) Consider the following statements
1) Lagrange orbits are halo orbits
2) Lagrangian points are points of equilibrium for small-mass objects under the gravitational influence of two massive orbiting bodies Which of the above statements are correct
a) statement 1 only b) statement 2 only
c) both 1&2 d) none of the above

3) Dark energy is
statement 1) a theoretical form of energy postulated to act in opposition to gravity and to occupy the entire universe, statement 2) dark energy accounting for most of the energy in the universe and causing its expansion to accelerate.
a) Statement 1 is right
b) Statement 2 is right
c) Statements 1&2 are right
d) None of the above

4) Statement 1) Specific heat of water is one of the reasons for violent weather.
Statement 2) specific heat of water is more than iron
a) Statement 1 is right
b) Statement 2 is right
c) Statements 1&2 are right
d) None of the above

5) Quantum computing is possible because of statement 1) Quantum state: where a particle can be in multiple states at once statement 2) Qubits are the smallest things in which we know how to store information in quantum computing.
A) Statement 1 is right
B) Statement 2 is right
C) Statements 1&2 are right
D) None of the above

6) The 5 th generation fighter flight has the following characteristics
1)Stealth
2)High manoeuvrability
3)supersonic cruise
4)Low radar signature
a) all the above b) only 1&3
c) 1,2&3 d) only 1&2

7) Statement 1) metaverse generally refers to the concept of a highly immersive virtual world where people gather to socialize, play, and work. Statement 2) Metaverse is a place where augmented and virtual reality, next-generation data networks, and decentralized financing and payment systems contribute to a more realistic and immersive digital world Which of the above statements are true regarding metaverse
a) 1&2 b) only 1
c) only 2 d) none of the above

8) Identify the herbivorous reptile/reptiles in following list 1)Iguana 2) Adult green turtles 3) garden lizards 4) Gecko
a) 1&2 b)only 2
c) all the above
d) only 2

9) Consider the following statements
1) about 70% of the oxygen in the atmosphere comes from marine plants and plant like organisms.
2) the dominant class releasing oxygen is phytoplankton
3) Phytoplankton includes cyanobacteria, green algae, diatoms, and dinoflagellates. Identify the correct statements
a) all the above b) only 1&3
c) 1, 2&3 d) only 1&2

10) Identify the right statements
1) Tejas Mk1A an indigenous 4.5 generation, all-weather and multi-role fighter aircraft for the Indian Air Force.
2) Tejas is only a 4 th generation air craft
3) Designed by the Aeronautical Development Agency (ADA) and manufactured by Hindustan Aeronautics Limited (HAL) for the Indian Air Force (IAF) and Indian Navy.
4) Tejas is only for air force
a) only 1&3 b) only 2&4
c) only 1 d) only 3

11) In the stages of nuclear reactors technology, there is difference between Indian reactors and rest of the world reactors. What are the reasons attributed for this difference?
1) India is isolated from NSG
2) India started using alternative fuels like plutonium and thorium
3) India's nuclear programme is running under the dearth of uranium
a) Only 1 b) only 2&3
c) All the above d) only 1&2

12) The technologies required for running submarines effectively are
1) Air Independent Propulsion (AIP)
2) High power batteries
3) Nuclear technology
a) Only 2 b) only 2&3
c) all the above d) 1&2

13) The main difficulties in conducting thermonuclear reaction are
1)Maintaining high density of the fuel
2)Maintaining high temperature
3)Tapping the energy released in very short span of time
How many of the above statements are true
a) Only 1 b) only 2
c) 1&2 d) all the above

14) Consider the following statements regarding Chandrayaan-3
1) (ChaSTE) - thermal conductivity and temperature
2) (ILSA) - for measuring the seismicity around the landing site
3) (LP) - to estimate the plasma density and its variations. Which one of the following are wrongly matched
a) Only 3 b) only 1
c) 1&2 d) non of them

15) Identify the flight less birds of the following
1) Cassowary 2) The kakapo 3) Rheas
4) lyrebird
a) All the above b) 1,2 &3
c) 3&4 d) only 1&2

16) Which of the following class of plants are called the amphibians of the plant kingdom.
a) Bryophytes b) Pteridophytes
c) Gymnosperm d) Angiosperms

17) The most widely recognized living fossil of the plant kingdom is/are
1) Ginkgo tree
2) Cycas
3) Dawn Redwood tree
4) Angiosperms
a) All the above b) non of the above
c) only a,b, &c d) only 1&2

18) Consider the statements regarding desertification
1) Desertification decreases the carrying capacity of an ecosystem
2) Soil Erosion is one of the reasons for desertification and desertification increases soil erosion
3) Desertification increases the carrying capacity of the ecosystem
4) Desertification can be checked by watershed management
Which of the above statements are true
a) All the above b) only 1,2&3
c) only 1,2&4 d) only 1&4

19) Climate change is because of
1) Anthropogenic factors
2) Natural factors
3) Variation in the sunspot activity
4) Changes in the circumference of the Earth's orbit since its origin
a) All the above b) only 1,2&3
c) only 1,2&4 d) only 1&4

20) Regarding BIOLOGICAL DIVERSITY ACT, 2002 Consider the following statements, which of the below are part of the act
(i) Conservation of biological diversity;
(ii) Sustainable use of its components; and
(iii) Fair and equitable sharing of the benefits arising from the utilization of genetic resources.
(iv) protecting exotic species
a) All the above b) only 1,2&3
c) only 1,2&4 d) only 1&4

ANSWERS

1. c	2. c	3. c	4. c	5. c
6. a	7. a	8. a	9. a	10. a
11. c	12. c	13. d	14. d	15. b
16. a	17. c	18. c	19. a	20. b

అది తెలంగాణ అయినా ఆంధ్రాలో అయినా రైతు గోస ఒక్కటే. అకాల వర్షాలకు పిందెలు, కాయలు రాలిపోయి చాలా చోట్ల ఇరవై కిలోల బాక్స్ మార్కెట్ ధర రూ.రెండు వేలు మార్కెట్ ధర పలుకుతోంది. సహజంగా ఇంట్లో మాగడానికి ఎక్కువ సమయం పడుతుంది, అలాగే ఎక్కువ కాయలు కుళ్లిపోతున్నాయి. సాధారణంగా మామిడి, అరటి, బొప్పాయి పండ్లను పూర్తిగా పండకుండానే చెట్ల నుండి కోసి, తర్వాత వాటిని మగ్గ బెడతారు. సహజసిద్ధంగా పండటానికి ఎక్కువ సమయం పడుతుంది. సాధారణంగా పండ్లను మగ్గ పెట్టడానికి ఎథ్రెల్ స్ప్రే చేయడం గానీ, వాటిని ఎథ్రెల్ ద్రవంలో ముంచడం గానీ చేస్తారు. అయితే అది శ్రమతో కూడిన పని. అదీకాక బయట అమ్మే ఎథ్రెల్‌లో కల్తీ రసాయనాలు ఉంటే సమస్యలు వస్తాయి.

ఆకాశాన్నంటుతున్న మామిడి ధరలు



డా. యం. సురేష్ బాబు

పండ్ల తోటల్లో మామిడి పంట చాలా ప్రముఖమైనది. అందుకే దీన్ని పండ్లలో రారాజు అని పిలుస్తారు. మన భారతదేశంలో చాలా రకాల మామిడి వంగడాలు / రకాలు వివిధ ప్రాంతాలలో సాగవుతున్నాయి. కొన్ని వందల సంవత్సరాల నుండి ఈ పంటను సాగుచేస్తున్నారు. ప్రపంచంలోనే మామిడిని పండించడంలో మన దేశం ప్రథమ స్థానంలో ఉంది. ప్రపంచం మొత్తంలో సగం వరకు మామిడి ఉత్పత్తి మన భారత దేశంలో జరుగుతుంది. మామిడి పండులో అధిక పోషకాలు, విటమిన్-ఎ, సి, అలాగే మంచి రుచి ఉండడం వలన, చాలా మంది ప్రజలు ఈ పండును ఇష్టపడతారు. అలాగే మామిడిలో కొన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. మామిడి పంటను చాలా మంది రైతులు ముఖ్యమైన ఉద్యాన వాణిజ్య పంటగా సాగుచేస్తున్నారు. మామిడిని మన ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రధానంగా కృష్ణా, ఖమ్మం, విజయనగరం, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, కరీంనగర్, విశాఖపట్నం, చిత్తూరు, కడప, అదిలాబాదు, నల్గొండ జిల్లాల్లో సాగుచేస్తున్నారు. మామిడిని పండించడానికి అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయి. కానీ లోతైన నేలల్లో వేర్లు బాగా వ్యాపించి, చెట్టు అభివృద్ధి చెంది చాలా కాలం ఫలాన్నిస్తాయి.

ఏడాది ఒకసారి వచ్చే మధురమైన పంట మామిడి పంట. వేసవిలో మామిడి పచ్చడి, ఊరగాయలు, మాగాయ, మామిడి పులిహోర మామిడి పండ్లు పండ్ల రసాలు తినడానికి ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఈ ఏడాది కాపు సంతృప్తికరంగా లేదు, డిసెంబర్ జనవరి నెలల నుండి విపరీతమైన ఎండలు ఉండడంతో పూత నిలవలేదు. కాపు పూర్తిగా పలుచగా ఉంది. కొన్ని చోట్ల కాపు లేదు. గత నెల రోజులుగా హోల్ సేల్ మార్కెట్లో ధర రూ.900 నుండి 1800 వరకు బాక్స్‌కు ఉండటంతో సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది. దళారులు నెలకిందట తక్కువ ధరకు చెట్లు కొని ఎక్కువ ధరకు మార్కెటు కు తరలిస్తున్నారు. వర్షాలు పడకపోవడంతో మామిడి పండు రుచి ఉండటం లేదు. మార్కెటుకు వచ్చిన మామిడి కృత్రిమ పద్ధతిలో మాగ పెడుతున్నారు. కార్బైడ్, స్ప్రే చేయడం, అసిటిలిన్ ద్రావణంలో అద్దడంతో పండు మాధుర్యం కోల్పోయింది. కొన్ని చోట్ల పంట దెబ్బతీసింది, కోయకుండా చెట్టుపైన ఉన్న కాయలకు ఉజీ ఈగ బెడద ఎక్కువగా ఉంది. నిండా కాపు ఉన్న చెట్టు కాయలు ఐదు వందల నుంచి ఏడు వందల వరకు వ్యాపారస్తులు పెడుతున్నారు. మూడు వందల చెట్లకు రెండు లక్షలు మించడం లేదు. సంవత్సర కాలం కంటికి రెప్పలా చూసుకున్న కాపలాదారుడు జీతానికి సరిపోయేటట్లు ఉంది. రైతులకు పెట్టుబడి లేక చెట్లు తీసివేసే ప్రమాదం ఉంది.

గత దశాబ్ద కాలంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్, ధాన్యం నిలువ చేసుకోవడానికి వేర్‌హౌస్‌లు లేక రైతులు తీవ్ర ఇబ్బందికి గురవు తున్నారు. ప్రతి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు కానీ ఎక్కడా మార్కెట్ సౌకర్యం, సరకు నిల్వ సౌకర్యం, గిట్టుబాటు ధర, రవాణా సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. వేరుశెనగ వేసుకుంటే గిట్టుబాటు లేదని పత్తికి మారితే దానికీ గిట్టుబాటు లేదని, టమోటా, మిర్చీ ఫల సంప్రదాయానికి మారినా నష్టాలు మిన్నంటుతున్నాయి. దేనికి మారినా తమ బతుకులు మారక అప్పుల ఊబిలో కొట్టుకుపోతున్నారు. అది తెలంగాణ అయినా ఆంధ్రాలో అయినా రైతు గోస ఒక్కటే. అకాల వర్షాలకు పిందెలు, కాయలు రాలిపోయి చాలా చోట్ల ఇరవై కిలోల బాక్స్ మార్కెట్ ధర రూ.రెండు వేలు మార్కెట్ ధర పలుకుతోంది. సహజంగా ఇంట్లో మాగడానికి ఎక్కువ సమయం పడుతుంది, అలాగే ఎక్కువ కాయలు కుళ్లిపోతున్నాయి. సాధారణంగా మామిడి, అరటి, బొప్పాయి పండ్లను పూర్తిగా పండకుండానే చెట్ల నుండి కోసి, తర్వాత వాటిని మగ్గ బెడతారు. సహజసిద్ధంగా పండటానికి ఎక్కువ సమయం పడుతుంది. సాధారణంగా పండ్లను మగ్గ పెట్టడానికి ఎథ్రెల్ స్ప్రే చేయడం గానీ, వాటిని ఎథ్రెల్ ద్రవంలో ముంచడం గానీ చేస్తారు. అయితే అది శ్రమతో కూడిన పని. అదీకాక బయట అమ్మే ఎథ్రెల్‌లో కల్తీ రసాయనాలు ఉంటే సమస్యలు వస్తాయి.

దీనికి ప్రత్యామ్నాయంగా, పండ్లను మగ్గబెట్టి గోదాములలో ఇథిలీన్ గ్యాస్ ఉపయోగిస్తారు. అయితే దీనికి ఎక్కువ పెట్టుబడి అవసరమవుతుంది. రైతులకు, చిన్న వ్యాపారులకు ఆర్థికంగా గిట్టుబాటు అవదు. కాబట్టి తక్కువ పెట్టుబడితో పండ్లను మగ్గించడానికి ప్లాస్టిక్ టెంట్లలో ఇథలీన్ గ్యాస్‌ను వదిలి పండ్లను పండబెట్టడం రూపొందించారు. ఇతర ఉద్యాన పంటలలో లాగానే, మామిడిని కూడా చాలా రకాల పురుగులు ఆశించి నష్టాన్ని కలిగిస్తాయి. వాటిలో ప్రధానమైనవి తేనెమంచు పురుగు, టెంక పురుగులు, వండు ఈగ, పిండిపురుగులు. ఈ ప్రధాన పురుగుల వలన కలిగే నష్టం అపారం. ఎన్ని ఎత్తులు వేసి మార్కెట్టుకు కాయలు తరలించినా ఆరుగాలం శ్రమించిన రైతుకు దక్కేది శూన్యం, దళారులకు భోజ్యం. తక్షణం రైతులను ఆదుకొని రెండు రాష్ట్రాల వ్యవసాయ శాఖల మంత్రులు నిర్దిష్ట ప్రణాళికతో సత్వరమే మార్కెటు, నిల్వ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు మంచి ఫలాన్ని ఇచ్చి వారి ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారు.

మంచినీరుకు ఇక్కట్లు.. మద్యపానానికి చప్పట్లు



రావుశ్రీ

కేంద్రానికి గత నెల ఏప్రిల్‌లో జీఎస్టీ 2 లక్షల 10వేల కోట్ల రూపాయలు రికార్డు స్థాయిలో వచ్చినట్టు సమాచారం. దీనిలో ప్రజల ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు ఛిద్రం చేస్తున్న మద్యపానంపై వచ్చిన సొమ్ములెంత...!?ఏయే ఇటువంటి సందర్భంలో కొన్ని విషయాలు పరిశీలన చేయుట సబబుగా ఉంటుంది కదా. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, అనేక పార్టీలు సుమారు 78 సంవత్సరాల పాటు పాలించినా దేశంలో అందరికీ మంచినీరు అందించటంలో విఫలం చెందాయి. కానీ దేశంలో అన్ని ప్రాంతాలకు మాత్రం మద్యపానం అందించటంలో సఫలం అయ్యాయి. దీనికి తోడు ధూమపానం, వివిధ రూపాల్లో మత్తు పదార్థాలు, పానీయాలు కూడా అన్ని చోట్లా లభ్యం అవుతున్నాయి. మరి సర్కారు వారు చేసిన చట్టాలు ఎంత బలహీనంగా అములు అవుతున్నాయో... అందరికీ తెలిసిందే. దీనికి ప్రధాన కారణం అమలులో చిత్తశుద్ధి లేదు. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలే అని గణాంకాలు చెబుతున్నాయి.

దేశంలో ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరు మద్యపానంపై వచ్చే రాబడే. ప్రభుత్వాలే అధికారంగా మద్యపాన వ్యాపారం ప్రోత్సాహం ఇస్తున్నాయి అని చెప్పవచ్చు..పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలు, యువత బతుకులు దుర్భరంగా మారడానికి కారణం మద్యపానమే... దీనికి ప్రధాన కారణం దాదాపు ప్రతీ గ్రామంలో బెల్ట్ షాపులు ద్వారా అక్రమ మద్యపాన వ్యాపారం జరుగుతోంది. దీనికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఇక పట్టణ, నగర ప్రాంతాలలో కొన్ని మేజర్ గ్రామాల్లో ప్రభుత్వాలే మద్యపాన వ్యాపారం, లైసెన్స్, టెండర్లు పిలిచి మరీ ప్రోత్సాహిస్తూ ఆదాయాన్ని సమూపార్జన చేస్తున్నాయి. కొత్త, కొత్త బ్రాండ్‌లతో స్వతహాగా తయారు చేసి మరీ అమ్మటం మరో గమ్మత్తైన విషయం... పైకి మాత్రం మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలుపుతూ, అదే సమయంలో అందరికీ అందుబాటులోకి తేవడం వెనుక మర్మం ఇకనైనా అందరూ గ్రహించాలి..

అదే ప్రతీ గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలంటే ప్రభుత్వాలు కప్పదాటు ధోరణి అవలంబించుట జరుగుతున్నది. నదులకు ఆనకట్టలు కట్టాలన్నా, ఇసుక మేటలు తొలగించాలన్నా, చెరువులు పూడికలు తీయించాలన్నా ఏదో సాకు చెప్పుతూ ప్రజలకు, పశువులకు, వ్యవసాయానికి నీళ్లు అందించకుండా కాలం గడుపుతున్నారు. అదే మద్యం సరఫరాకు ఆటంకం లేకుండా చేయుట గమనార్హం. ఇక ప్రస్తుతం ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వాలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందో ఇక ఈ ఎండాకాలం, ఎన్నికల సీజన్ ప్రభుత్వాలకు ఎంత ఆదాయమో, ఎంత ఆనందమో మాటల్లో చెప్పలేం.ఇది అంతా సామాన్య ప్రజల నుంచి దోపిడీ చేయడమే కదా...!? అనేక కుటుంబాలు ఛిద్రం కావడానికి ప్రభుత్వాలే కారణం కదా!

ముఖ్యంగా ఏ ప్రజలకైతే ఉచితాలు పేరుతో, సంక్షేమ పథకాలు పేరుతో వివిధ పథకాలు అందిస్తున్నారో, అదే ప్రజల కష్టార్జితాన్ని ఈ ప్రభుత్వాలు మద్యపానం ధూమపానం రూపంలో తిరిగి దోచుకోవడం ఏ రకమైన సంక్షేమ రాజ్యమో ఈ పాలకులే తెలపాలి. అదే సమ యంలో ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వాలు తమ బలహీనతను ఆసరాగా తీసుకుని కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు అని గ్రహించాలి. వాస్తవాలు తెలుసుకోవాలి... కనీసం ఈ ఎన్నికలు సమయంలోనైనా వాస్తవాలు గ్రహించి, తమ భవిష్యత్తును ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా సరిదిద్దుకోవడానికి ప్రయత్నాలు చేయాలి.. తాము ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు ప్రోత్సాహంతో అందరికీ అందుబాటులోకి తెస్తున్న మద్యపానమే అని గ్రహించాలి.

ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన కూడు, గూడు, గుడ్డ, మంచినీరు, విద్య వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి తప్పా, అందరికీ అందుబాటులో మద్యపానం, ధూమపానం మత్తు పదార్థాల కాదని ప్రస్తుత ప్రభుత్వాలకు తమ ఓటు ద్వారా ప్రజలు తెలియపరచాలి. ఏ రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజల కష్టసుఖాల్లో, మంచిచెడ్డల్లో తమ వెంట ఉంటున్నారో అటువంటి ప్రజాసంఘాల నాయకులకు అండగా నిలవాలి. ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటం చేస్తున్న ప్రజా పార్టీలకు అధికారం అందించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే వారికి, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాస్వామ్య సోషలిస్టు పార్టీలకు నాయకులకు వత్తాసు పలకాలి. కనీసం ప్రజలకు మంచినీరు అందించే వారికి, ఉపాధి అవకాశాలు కల్పించే వారికి అండదండలు అందించుట సమంజసమని అందరూ ఆలోచన చేయాలి. ముఖ్యంగా చదువుకున్నవారు ఆలోచన చేయాలి. పదిమందికి అవగాహన కల్పించాలి. ఎన్నికల వేళ మంచి ప్రజాతీర్పు ఓటు ద్వారా అందించాలి. అప్పుడు మాత్రమే పేద, మధ్య తరగతి ప్రజల భవిష్యత్తు కొంతైనా మెరుగుపడే అవకాశముంది.

ప్రతీ గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలంటే ప్రభుత్వాలు కప్పదాటు ధోరణి అవలంబించుట జరుగుతున్నది. నదులకు ఆనకట్టలు కట్టాలన్నా, ఇసుక మేటలు తొలగించాలన్నా, చెరువులు పూడికలు తీయించాలన్నా ఏదో సాకు చెప్పుతూ ప్రజలకు, పశువులకు, వ్యవసాయానికి నీళ్లు అందించకుండా కాలం గడుపుతున్నారు. అదే మద్యం సరఫరాకు ఆటంకం లేకుండా చేయుట గమనార్హం. ఇక ప్రస్తుతం ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వాలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందో ఇక ఈ ఎండాకాలం, ఎన్నికల సీజన్ ప్రభుత్వాలకు ఎంత ఆదాయమో, ఎంత ఆనందమో మాటల్లో చెప్పలేం.ఇది అంతా సామాన్య ప్రజల నుంచి దోపిడీ చేయడమే కదా...!? అనేక కుటుంబాలు ఛిద్రం కావడానికి ప్రభుత్వాలే కారణం కదా!

